


https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 25-04- 2024 సంపుటి: 15 , సంచిక: 23, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## హరీశ్.. రాజీనామా పత్రంతో

# సిద్ధంగా ఉండు

## పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా


**బీఆర్ఎస్‌కు ఎక్కడైనా డిపాజిట్ వస్తుందా?**

**బిడ్డ బెయిల్ కోసం బీజేపీకి సికింద్రాబాద్ తాకట్టు**

**మతచిచ్చు పెట్టి గెలవాలని చూస్తున్న బీజేపీ**

**హైదరాబాద్ అభివృద్ధిపై చర్చకు కిషన్‌రెడ్డి, కేటీఆర్ సిద్ధమా?: రేవంత్‌రెడ్డి**

**వరంగల్, సికింద్రాబాద్ సభల్లో సీఎం వ్యాఖ్యలు**



**వరంగల్/హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రజాకలం ప్రతినిధి):** 'కాళేశ్వరం పోదాం... అక్కడే నీవు కట్టిన అద్భుతమేందో.. ఆ అద్భుతం తెలంగాణకు ఏ రకంగా ఉపయోగపడుతుందో చర్చ పెడదాం రా..' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ చేశారు. నిపుణులు, మేధావులను కూడా వెంట తీసుకెళదామని, అందుకు అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలిందని, మేడిగడ్డ మేడిపండు అయిందని, సుందిళ్ల సున్నమైందని, అన్నారం ఆకాశంలో కలిసిందని, పదేళ్లు అవకాశమిస్తే ఆయన కట్టింది ఇదీ అని ఎద్దేవా చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో, మీరు కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో చూసొద్దాం రమ్మని' సవాల్ చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండలో జరిగిన కాంగ్రెస్ జనజాతర సభలో, సికింద్రాబాద్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా దానం నాగేందర్ నామినేషన్ దాఖలు సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మడికొండలో ఆయన మాట్లాడుతూ.. మామా అల్లుళ్లు కేసీఆర్, హరీశ్‌రావు తోకతెగిన బల్లుల్లా

తరువాయి 2వ పేజీలో...




## ఇంటర్‌లో

# 64.2% ఉత్తీర్ణత

## ములుగు జిల్లా ఫస్ట్.. కామారెడ్డి లాస్ట్

**ఎక్కువ మంది విద్యార్థులకు ఏ-గ్రేడ్.. ఉత్తీర్ణతలో బాలికలదే పైచేయి**

**గురుకులాల్లో 85% ఉత్తీర్ణత.. ఒకే రోజు ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు**

**మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ.. నేటి నుంచి ఫీజు చెల్లించవచ్చు**

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రజాకలం ప్రతినిధి):** ఇంటర్మీడియట్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎక్కువ మంది ఏ గ్రేడ్‌లో పాసయ్యారు. బాలుర కంటే బాలికలు మెరుగైన ఫలితాలు సాధించారు. 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫలితాలను బుధవారం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రుతి ఓజా తదితరులు విడుదల చేశారు. ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి ప్రకటించారు. ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

తరువాయి 2వ పేజీలో...



## కాంగ్రెస్‌కు ఓట్లడిగే

# అర్హత లేదు

**-ఆ రెండు పార్టీలది కుటుంబ పాలన: కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రజాకలం ప్రతినిధి):** అసెంబ్లీ ఎన్నికలలో బూటకపు వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ డివిజన్లో ఆయన ఎన్నికల ప్రచార యాత్ర నిర్వహించారు. ప్రేమ్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, ఖైరతాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ పాయింట్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది కుటుంబ పాలన అని విమర్శించారు.

తరువాయి 2వ పేజీలో...

## బీఆర్ఎస్‌కు 2 సీట్లు వచ్చినా మంత్రి పదవికి

# రాజీనామా చేస్తా

**సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా -మంత్రి కోమటిరెడ్డి**

**కోమటిరెడ్డికి సీఎం అయ్యే అర్హతలున్నాయి: మంత్రి ఉత్తమ్**

**రఘువీర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ**



**హైదరాబాద్/నల్లగొండ, ఏప్రిల్ 24 (ప్రజాకలం ప్రతినిధి):** ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు రెండు ఎంపీ సీట్లు కూడా రావని, ఒక వేళ వస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆగస్టు 15లోగా రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేస్తామని, మహిళలకు రూ.2500 పథకం అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ రెండు పథకాలు అమలు చేస్తే కేసీఆర్ రాజకీయాలు మానుకొని ఇంట్లో కూర్చుంటారా? అని ప్రశ్నించారు. నల్లగొండలో బుధవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి

2లో



## తెలంగాణకు మొదటి నుంచీ

# కాంగ్రెస్సే శత్రువు

**సాగర్ ఆయకట్టును ఎండబెట్టిన దద్దమ్మలు వీళ్లు**

**జైళ్లు, తోక మట్టలకు కేసీఆర్ భయపడతాడా?**

**అంబేడ్కర్ జయంతి రోజు కనీసం దండ వేయని ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు**

**మిర్యాలగూడలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**నల్లగొండ, ఏప్రిల్ 24 (ప్రజాకలం ప్రతినిధి):** 'అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజలకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య పంచాయితీ పడింది. దీన్ని తీర్చే పెద్ద ఎవరు..? బీఆర్ఎస్.. కేసీఆరే కదా..? మాయమాటలు చెప్పి నాపై నిందలు వేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్నదేమీ లేదు. ప్రజలకు న్యాయం జరగాలంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి పని చేయించాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు శక్తినివ్వాలి. ఈ ఎన్నికల్లో 12 సీట్లు గెలిపిస్తే భూమిని, ఆకాశాన్ని ఏకం చేసి జనం తరఫున పోరాడుతా" అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేపట్టిన ఆయన.. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి బయలుదేరి

తరువాయి 2వ పేజీలో...




## ఇంటర్ ఫలితాలలో

# శివాని ప్రభంజనం



**హనుమకొండ ఏప్రిల్ 24 ప్రజాకలం ప్రతినిధి** ఇంటర్ ఫలితాలలో హనుమకొండ భీమారం శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు.గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన ఐ .పి .ఈ మార్చ్ 2024 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాస్తూ ఫస్ట్ ఇయర్ ఎం పీ సీ విభాగంలో ఒకరు 468/470, ఐదుగురు విద్యార్థు లు 467/470 మార్కులు సాధించగా, బై పీ సీ విభాగంలో ఇద్దరు విద్యార్థులు 436/440,నలుగురు విద్యార్థులు 435/440 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో ముగ్గురు విద్యార్థులు 989/1000,ఇద్దరు విద్యార్థులు 988/1000 మార్కులు సాధించగా, బై పీ సీ విభాగం లో ఒకరికి 981/1000, మరొకరికి 980/1000 మార్కులు విజయం సాధించారు.విజయం సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి గౌడ్, ప్రిన్సిపల్స్ జి . సురేందర్ రెడ్డి,వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎన్.రమేష్,ఏ.మురళీధర్, వి.సురేష్, ఎస్ . సంతోష్ రెడ్డి, అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు,విద్యార్థుల తల్లితండ్రులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సినీ హీరో వెంకటేశ వియ్యంకుడు



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల తుది జాబితా విడుదలైంది. మిగిలిన మూడు స్థానాలకు అభ్యర్థులను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం రాత్రి ప్రకటించారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి మహమ్మద్ సమీర్, ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డి, కరీంనగర్ అభ్యర్థిగా రాజేందర్‌రావు పేర్లు ఖరారు చేశారు. రేపటితో నామినేషన్ల గడువు ముగియనుంది. కరీంనగర్ నుంచి రాజేందర్‌రావు ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం అభ్యర్థిగా ఖరారైన రామసహాయం రఘురాంరెడ్డి సినీ హీరో వెంకటేశ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వియ్యంకుడు. ఆయన తండ్రి సురేందర్‌రెడ్డి ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత. గతంలో పలుసార్లు ఎంపీగా, ఎమ్మెల్యేగా సేవలందించారు. ప్రస్తుతం వయసురీత్యా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో రఘురాంరెడ్డి రంగంలోకి దిగారు. ఆయనకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన కుటుంబాలతో బంధుత్వం ఉంది. హీరో వెంకటేశ్ కుమార్తె అశ్రితను ఆయన పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి వివాహం చేసుకోగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె స్వప్నిరెడ్డిని ఆయన చిన్నకుమారుడు అర్జున్ రెడ్డి వివాహమాడారు. అలా.. ఇటు వెంకటేశ్‌కి, అటు మంత్రి పొంగులేటికి రఘురాంరెడ్డి వియ్యంకుడు.

## హరీశ్.. రాజీనామా పత్రంతో

# సిద్ధంగా ఉండు

మొదటి పేజీ తరువాయి...

ఎగిరిపడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అసెంబ్లీకి రారు గానీ.. టీవీ చానల్‌లో మాత్రం నాలుగు గంటలు సొల్లు చెప్పారని విమర్శించారు. బీఆర్ఎస్ ఇప్పుడు చచ్చిన పాము లాంటిదని, ఆ పార్టీకి ఎక్కడా డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదని అన్నారు. కేసీఆర్, నరేంద్రమోదీ తోడు దొంగలు అని, ఇద్దరూ తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపించారు. కేసీఆర్‌కు చెప్పినట్లే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

**బీజేపీకి ఓటు అడిగే హక్కు ఉందా?**

మోదీ ఇచ్చిన హామీలేవైనా అమలయ్యాయేమో బీజేపీ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. పార్లమెంటులో తాను అడిగిన ప్రశ్నకు 7,21,680 ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారని, మిగతా ఉద్యోగాలు ఏవి? అని ప్రశ్నించారు. స్విస్ బ్యాంకులో నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.10 లక్షలు జమ చేస్తామని హామీ ఏమైందని నిలదీశారు. నల్లచట్టాలు తీసుకొచ్చి రైతుల ప్రయోజనాలను అంబానీ, అదానీలకు తాకట్టు పెడితే.. 16 నెలలు లక్షలాది మంది రైతులు సైనికుల్లా మోదీపై యుద్ధం ప్రకటించారని తెలిపారు. మోదీతో క్షమాపణలు చెప్పించిన చరిత్ర రైతులకు ఉందన్నారు. ఇలాంటి బీజేపీ నేతలు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. చేనేత పరిశ్రమపై జీఎస్టీ వేసి చేనేత కార్మికులకు అన్యాయం చేశారని, చివరకు అగరుబత్తులపై కూడా జీఎస్టీ వేశారని విమర్శించారు. ఇంతకంటే దుర్మార్గుడైన భక్తుడు దేశంలో ఎవరైనా ఉంటారా? అని మండిపడ్డారు. బీజేపికి మత పిచ్చి పట్టుకుందని, ప్రజల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో నెగ్గాలని ఆలోచిస్తోందని ఆరోపించారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలని, దేవుడి పేరుతో రాజకీయం చేయొద్దని హితవు పలికారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి హరీశ్‌రావు.. అందుకు సిద్ధంగా ఉండాలని రేవంత్‌రెడ్డి అన్నారు. రామప్ప శివుడు, వెయ్యి స్తంభాల గుడి, సమ్మక్క సారలమ్మల సాక్షిగా రైతులకు పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతానని ప్రకటించారు.

**బిడ్డకు బెయిల్ కోసం బీజేపీకి తాకట్టు..**

బీఆర్ఎసకు ఓటేస్తే మూసీలో వేసినట్లేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బిడ్డకు బెయిల్ కోసం సికింద్రాబాద్ సీటును బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. సికింద్రాబాద్ స్థానానికి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు సందర్భంగా మహంకాళి ఆలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పద్మారావు మంచోడేనని, కానీ.. కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్లేనని అన్నారు. పద్మారావుకు ఓటేస్తే అది చీలిపోయి కిషన్‌రెడ్డికి లాభం జరుగుతుందని, ఆయన పరువు తీయడానికే కేసీఆర్ ఎన్నికల్లో నిలబెట్టారని వ్యాఖ్యానించారు. పద్మారావు నామినేషన్‌కు కేసీఆర్, కేటీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. 2004లో అంజన్‌కుమార్ యాదవ్ సికింద్రాబాద్‌లో గెలిస్తే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. మళ్లీ 20 ఏళ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ గెలుస్తారని, కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహిస్తారని అన్నారు. ఆ బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. బీజేపీ నాయకులు గెలిచి కేంద్ర మంత్రులైనా.. హైదరాబాద్‌కు చేసిందేమిటని ప్రశ్నించారు. వరదలు వచ్చి హైదరాబాద్ అతలాకుతలమైతే కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి నగరానికి చిల్లి గవ్వ తేలేదని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని కిషన్‌రెడ్డికి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు.

**ప్రధానమంత్రి ఇలా మాట్లాడొచ్చా?**

హిందువుల ఆస్తులను గుంజుకొని ముస్లింలకు పంచుతారంటూ ప్రధాని మోదీ మాట్లాడటంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తండ్రి ఆస్తి కొడుక్కి ఇవ్వాలన్నా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పోయి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కానీ.. ఒకరి ఆస్తిని మరొకరు గుంజుకునే పరిస్థితి ఉంటుందా? అని ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రధాని ఇలా పచ్చి అబద్ధాలు మాట్లాడటం మంచిదేనా? అని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి నమ్మకం, విశ్వాసం వారివని, దేవుడిని బజారులోకి తీసుకొచ్చి, గోడల మీద రాసి.. డబ్బాలో ఓట్లు వేసుకోవడానికి మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మతచిచ్చు పెట్టి ఎన్నికల్లో నెగ్గాలని బీజేపీ చూస్తోందని, మత సామరస్యాన్ని తాము కాపాడుకుంటామని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు గద్వాల విజయలక్ష్మీ, రోహిన్‌రెడ్డి, కోట నీలిమ తదితరులతో కలిసి దానం నాగేందర్ ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.



## బీఆర్ఎస్‌కు 2 సీట్లు వచ్చినా మంత్రి పదవికి

# రాజీనామా చేస్తా

మొదటి పేజీ తరువాయి...

కుందూరు రఘువీర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న మోదీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తానని చెప్పి మోసం చేస్తే.., ఇక్కడ కట్టె పట్టుకొని వస్తోన్న కేడీ ఏపీ రాష్ట్ర సీఎం జగన్‌తో దోస్తానా చేసి సాగర్, శ్రీశైలంను ఎండబెట్టారని విమర్శించారు. తెలంగాణ కోసం నిజాయితీగా కొట్లాడింది తామేనని అన్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా, మంత్రులుగా తామంతా ఒక జట్టులా పని చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఉద్యోగాలివ్వలేదని, రేవంత్ సీఎం అయ్యాక మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. 'ప్రియ మిత్రుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బంగారు భవిష్యత్ ఉంది. ఆయనకు సీఎం పదవి నిర్వహించే అన్ని అర్హతలున్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలతో నేనూ పూర్తిగా ఏకీభవిస్తున్నా. కోమటిరెడ్డికి నా శుభాకాంక్షలు. అభినందనలు' అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. దేశంలోనే అత్యధిక మెజార్టీతో రఘువీర్‌ను ఎంపీగా గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి ఓట్లడిగే అర్హత లేదని, దేశంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చరిత్ర ప్రధాని మోదీది అని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటూ రాదని జోస్యం చెప్పారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే మంత్రులు, ఎమ్మెల్యేల సమన్వయంతో నల్లగొండ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**కేసీఆర్ వల్లే నీటిపారుదల శాఖ నాశనం**

కేసీఆర్ వల్లే రాష్ట్రంలో నీటిపారుదల శాఖ నాశనమైందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని సెంట్రల్‌లో కోర్టులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మంగళవారం ఒక చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. "రూ.2లక్షల కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయింది. ఇప్పుడు నేను రిపేర్ చేస్తానంటే ఇది జోక్‌గా ఉంది. మీ అవగాహనరాహిత్యం, మీ అవినీతి వల్ల, మీ కమీషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజీ నాశనమయ్యాయి. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను రక్షించలేని అసమర్థ ముఖ్యమంత్రి కేసీఆరే"అని ఉత్తమ్ మండిపడ్డారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోసం ఇప్పటికే 7111 కేంద్రాలను ప్రారంభించామని గుర్తు చేశారు. "కేసీఆర్‌కు నాలెడ్జ్ ఉందనుకున్నా. నిన్న ఒక చానెల్‌తో ఏం మాట్లాడిండో, ఎందుకు మాట్లాడిండో అర్థం కాలేదు. ఆయనకు మెంటల్ బ్యాలెన్స్ లేదనపిస్తోంది. అయినా బిడ్డ జైల్లో ఉంటే... ఏ తండ్రి పరిస్థితి అయినా ఇలాగే ఉంటుంది" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎసకు 8 సీట్లు కాదుగదా... 8 నుంచి 12 సీట్లలో డిపాజిట్లు కూడా రావని స్పష్టం చేశారు.

# కవితే ఉద్దేశపూర్వకంగానే 10 ఫోన్లను ఫార్మాట్ చేశారు

## కవితకు బెయిలిస్తే కేసుపై ప్రభావం! - రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ వాదనలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : కోర్టు అనుమతితోనే ఢిల్లీ మద్యం కేసు నిందితులు అప్రూవర్లుగా మారారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) న్యాయస్థానానికి స్పష్టం చేసింది. అప్రూవర్లను అనుమానిస్తే కోర్టు నిర్ణయాన్ని తప్పు పట్టినట్టేనని పేర్కొంది. ఢిల్లీ మద్యం కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈడీ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది జోహెబ్ హుస్సేన్.. ఈ కేసులో కవితే సూత్రధారి, పాత్రధారి అని, ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. ఈ కేసులో విచారణ కొనసాగుతోందని, ఈ సమయంలో కవితకు బెయిల్ ఇస్తే కేసును ప్రభావితం చేస్తారని పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో మనీశ్ సిసోడియా, కేజ్రీవాల్‌తోపాటు ఇతరకు బెయిల్ దక్కలేదని.. సుప్రీంకోర్టు సైతం ఈ కేసులో బెయిల్ ఇవ్వడం లేదని గుర్తు చేశారు. ్రీకవిత సూచనలు, సలహాల మేరకే మద్యం విధానం రూపుదిద్దుకుంది. ఇదెంతో పకడ్బందీ ప్రణాళికలతో చేసిన స్కాం. మొదటి నుంచీ కేసును పక్కదారి పట్టించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. కోర్టు అనుమతితోనే నిందితులు అప్రూవర్లుగా మారారు. అప్రూవర్లను ప్రలోభపెట్టారని అనడం సరికాదు. వారిని అనుమానించడం అంటే కోర్టు నిర్ణయాన్ని తప్పుబట్టినట్టే. రాజకీయ కోణంలోనే అప్రూవర్లపై ఆరోపణలు చేస్తున్నారు. అని జోహెబ్ హుస్సన్ తెలిపారు. అలాగే.. ఆమె ఉద్దేశపూర్వకంగానే ఫోన్లలో డేటాను డిలీట్ చేశారని..ఈడీకి ఇచ్చిన10 ఫోన్లనూ ఫార్మాట్ చేసే ఇచ్చారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

**సాక్షులను బెదిరించారు**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవిత సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలను ధ్వంసం చేశారని జోహెబ్ హుస్సేన్ వాదించారు. ్రీకవిత ప్రాక్సీనంటూ అరుణ్ రామచంద్రన్ పిళ్లై వాంగ్మూలం ఇచ్చారు. కానీ, కవితకు నోటీసులు ఇచ్చిన తర్వాత.. అరుణ్ పిళ్లై తన వాంగ్మూలాలను వెనక్కి తీసుకున్నారు. కవిత ఒత్తిడితోనే ఆయన యూ టర్న్ తీసుకున్నారు. కవిత, కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా మధ్య అవగాహన ఉందని బుచ్చిబాబు స్టేట్మెంట్ ఇచ్చారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి కేజ్రీవాల్‌ను ఢిల్లీలో కలిశారు. కవితను కలవాలని కేజ్రీ సూచించడంతో.. హైదరాబాద్‌లో ఆయన కవితను కలిశారు. కేజ్రీవాల్ రూ.100 కోట్లు అడుగుతున్నారని శ్రీనివాసులు రెడ్డికి తెలిపిన కవిత.. రూ.50 కోట్లు ముందుగా ఇవ్వాలని ఆయన్ను కోరారు. కవితకు 33 శాతం వాటా కోసం బుచ్చిబాబు పనిచేశారు. అని జోహెబ్ కోర్టుకు వివరించారు. బుచ్చిబాబు, మాగుంట రాఘవల వాట్సాప్ చాట్స్‌లో సాక్ష్యాధారాలు దొరినట్లు వెల్లడించారు. అనంతరం అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ సాక్ష్యాలను ధ్రువీకరించారని తెలిపారు. ముడుపుల ద్వారా ఇండో స్పిరిట్స్ కంపెనీలో కవిత లబ్ధి పొందారని వాంగ్మూలాలు ఇచ్చినట్టు గుర్తుచేశారు. అలాగే.. ఈ కేసులో కవిత మేనల్లుడు మేక శరణ్‌ను హైదరాబాద్‌లో ఈడీ విచారించిందని.. అతణ్ని ఇండో స్పిరిట్ ఉద్యోగిగా చూపి.. ఏ రోజూ ఉద్యోగానికి హాజరు కాకున్నా నెలకు రూ.లక్ష జీతం చెల్లించారని వెల్లడించారు. ఈ కేసులో చేతులు మారిన రూ.100 కోట్లకు సంబంధించి మాగుంట శ్రీనివాసులురెడ్డి కీలక వాంగ్మూలం అందించారని తెలిపారు. అరబిందో కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రా రెడ్డి అమాయకుడు కాదని, ఈ వ్యాపారంలో ఆయన ప్రధాన లబ్ధిదారుడని స్పష్టం చేశారు.

# హత్యా రాజకీయాల చరిత్ర బీఆర్ఎస్ దే

## ప్రజల ఆశలను వమ్ము చేయను - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



పెద్దపల్లి,ఏప్రిల్ 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) హత్యా రాజకీయాలు చేసే చరిత్ర బీఆర్ఎస్ నాయకులకే ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువ కప్పిన మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో చట్టాన్ని చుట్టంగా మార్చి నడి రోడ్డుపైనే హత్యలు చేసిన ఘనత బీఆర్ఎస్ నాయకులదే అని శ్రీధర్ బాబు ఆరోపించారు. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపంతో అవినీతిమయంగా మారి నేడు ఎడారిగా మారిందని విమర్శించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని అవినీతికి పాల్పడ్డ వారిని విడిచిపెట్టే ప్రసక్తేలేదన్నారు, ప్రభుత్వ సొమ్మును కమిషన్ లకు కక్కుర్తి పడి నాణ్యత లేకుండా డ్యాములు నిర్మించి, బ్రిడ్జిలు నిర్మించి వాటిపై కమిషన్లు తీసుకున్న అధికారులను, రాజకీయ నాయకులను విడిచి పెట్టేది లేదని అన్నారు. ఓడేడు బ్రిడ్జి గాలికి కూలిపోయిందంటే దాని నాణ్యత ఎంతుందో ప్రజలకు అర్థమైందని అన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ప్రతి బీదవారికి ఇల్లు కట్టే కార్యక్రమం ఎన్నికల తర్వాత నిర్వహించడం జరుగుతుందని ప్రతి బీదవానికి న్యాయం జరుగుతుంది అనే అన్నారు. నన్ను నమ్ముకొని ఓటేసిన ప్రజలను ఆశలను వమ్ము చేయనని అన్న మంత్రి మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తనదే అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, ఇనగంటి బాస్కర్ రావు, కోలేటి మారుతి, అన్వర్ భాయ్, సయ్యద్ ఇక్బాల్, గాండ్ల మోహన్, మల్యాల తిరుపతి, రంగు సత్యం, ఆకుల ఓదేలు, శిలారపు మల్లయ్య, ఆడపు రమేష్, ముస్తాక్, మాజీ కో ఆప్షన్ రాఫీక్, సాయిరామ్ గౌడ్, మహేష్ గౌడ్, గట్టయ్య, రఫీక్ శోహెల్, లల్లు కృష్ణమూర్తి, కిషన్ రెడ్డి, ఇంతియాజ్, అప్సర్, మల్యాల తిరుపతి, వెంకటేష్, అంబీర్ శ్రీనివాస్, బొంపెల్లి మల్లేష్, సుతారి రాజేందర్, భూంపెల్లి రాజయ్య, తొగరి అశోక్, పిడుగు నరసయ్య, పిడుగు శంకర్, పిడుగు స్వామి, దామెర సంపత్, బిల్లా కృష్ణ, అనవేన వేణు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మొదటి నుంచీ కాంగ్రెస్సే శత్రువు

మొదటి పేజీ తరువాయి...

చౌటుప్పల్ , నల్లగొండ, తిప్పర్తి, మాడ్గులపల్లి మీదుగా మిర్యాలగూడ చేరుకున్నారు. అక్కడ రోడ్‌షో తర్వాత సూర్యాపేట చేరుకుని, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. "తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని, చర్లపల్లి జైల్లో పెడతామని మాట్లాడుతున్నారు. ఇలాంటి జైళ్లు, తోకమట్టలకు కేసీఆర్ భయపడతాడా? అలా భయపడితే 15ఏళ్ల పాటు ఉద్యమం నడిపి తెలంగాణ సాధించే వాళ్లమా?" అని ప్రశ్నించారు. తనను ఉద్దేశించి గుడ్లు పీకుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటా.. చెడ్డీ గుంజుతానని రేవంత్ మాట్లాడుతున్నారని, ఒక ముఖ్యమంత్రి ఇలాంటి భాష మాట్లాడవచ్చా? అని నిలదీశారు. శ్వేతపత్రాలతో బోగస్ మాటలు చెబుతున్న రేవంత్‌రెడ్డి.. ఆరు హామీలకు పంగనామాలు పెట్టారని దుయ్యబట్టారు. 1956 నుంచీ తెలంగాణకు ముఖ్య శత్రువు కాంగ్రెస్సేనని, ఆనాడు ఏపీలో కలిపి 58ఏళ్ల పాటు ప్రజల అరిగోసకు కారణమైందని దుయ్యబట్టారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 420 హామీలిచ్చి, చక్కని తెలంగాణలో ఉరుములా వచ్చిపడిందని ధ్వజమెత్తారు. రైతు బంధు ఇవ్వడం లేదని, రైతు బీమా ఉంటుందో ఉండదో తెలియడం లేదని, నాడు బందోబస్తుగా ఉన్న రైతులు నేడు ఆగమైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బంధు ఇస్తే వీళ్ల అబ్బ సొమ్ము ఏం పోతుంది?అని నిలదీశారు. "బీఆర్ఎస్ హయాంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. మొన్న అంబేద్కర్ జయంతి రోజున ప్రస్తుత సీఎం, మంత్రులు కనీసం దండ వేయడానికి కూడా అక్కడికి వెళ్లలేదు. పైగా ఆ ప్రాంగణానికి తాళం వేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు" అని అన్నారు.

**కరెంటు ఎందుకు ఇవ్వడం లేదు?**

బీఆర్ఎస్ పాలనలో రెప్పపాటు సమయం కూడా కరెంటు పోలేదని, ఈ ప్రభుత్వం వచ్చాక కరెంటు కోతలు ఎందుకు వస్తున్నాయని కేసీఆర్ నిలదీశారు. మిగులు విద్యుత్ ఉన్నా ఎందుకు కరెంటు సరఫరా చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సాగర్ ఆయకట్టుకు ఎలాంటి కొరత లేకుండా నీరిచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ దద్దమ్మలు అధికారంలోకి వచ్చాక సాగర్ ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగించి, ఆయకట్టును ఎండబెట్టారని దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులకు కేసీఆర్‌ను తిట్టి పబ్బం గడుపుకోవడం తప్ప వేరే పని లేదని విమర్శించారు. తాను వస్తుంటే మార్గమధ్యంలో ఆర్జాలబావి వద్ద రైతులు ఆపి 25రోజులుగా ధాన్యం కొనడం లేదని చెప్పారని, ఈ సమస్యపై పోరాడతామని పేర్కొన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని చెప్పిన భట్టి.. ఇప్పుడు అలా చెప్పలేదని తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. డిసెంబరు 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్.. ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని నిలదీశారు.

**కంచర్ల కృష్ణారెడ్డి విజయం తథ్యం**

బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి సూర్యాపేటలో 50వేల ఓట్ల మెజార్టీ ఖాయమని కేసీఆర్ అన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఒకప్పుడు బీళ్లుగా ఉన్న భూములకు కాళేశ్వరం ద్వారా నీటిని అందించామని గుర్తు చేశారు. సూర్యాపేట పోరాటాల ఖిల్లా అని, జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిద్రావస్థలో ఉన్నారని ధ్వజమెత్తారు. టెయిల్‌పాండ్ నుంచి ఏపీ అక్రమంగా 5 టీఎంసీల నీటిని తరలించుకుపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలను బాధపెడితే ఊరుకునేది లేదని, ఎంత వరకైనా తెగిస్తానని స్పష్టం చేశారు.

**ఒకదానికొకటి ఢీకొన్న ఎనిమిది కార్లు**

బస్సు యాత్ర సందర్భంగా మిర్యాలగూడకు వెళుతున్న కేసీఆర్ కాన్వాయ్‌లోని ఎనిమిది కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. వేములపల్లి మండలం బుగ్గబాయిగూడెం వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. కేసీఆర్ బస్సు వెనుక వెళ్తున్న ఒక కారు ఆకస్మాత్తుగా ఆగడంతో దాని వెనక వేగంగా, తక్కువ దూరంలో వెళ్తున్న కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 కార్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఎవరికీ గాయాలు కాకపోవడంతో బీఆర్ఎస్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. 5 నిమిషాల తర్వాత కాన్వాయ్ ముందుకు సాగింది.

# కాంగ్రెస్‌కు ఓట్లడిగే అర్హత లేదు

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం పాలనలో తన కుటుంబ సభ్యులకే పెద్దపీట వేశారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను ఎక్కడ నెరవేర్చారని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజలు సురక్షితంగా, సుసంపన్నంగా జీవిస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, ఇప్పుడు కేసీఆర్ మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు నమ్మరని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. బీఆర్ఎస్ ఓఎల్ఎక్స్‌లో పెట్టినా కొనేవారు లేరని ఎద్దేవా చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను గందరగోళానికి గురిచేస్తోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డిని ఇప్పుడు ప్రజలు నమ్మడం లేదన్నారు. ఉమ్మడి ఏపీలో మజ్లిస్ పార్టీని పెంచి పోషించింది కాంగ్రెస్ పార్టీనేనని ఆరోపించారు. సీఏఏ చట్టం ముస్లింలకు వ్యతిరేకం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాటుదారులుగా వచ్చిన రొహింగ్యాలకు మజ్లిస్ నాయకులు ఆధార్ కార్డులు కూడా ఇప్పించారని ఆయన ఆరోపించారు.

## ఇంటర్‌లో

# 64.2% ఉత్తీర్ణత

## ములుగు జిల్లా ఫస్ట్.. కామారెడ్డి లాస్ట్

మొదటి పేజీ తరువాయి...

మొదటి సంవత్సరం పరీక్షలకు 4,78,723 మంది విద్యార్థులు హాజరు కాగా 2,87,261 మంది పాసయ్యారు. రెండో సంవత్సరం పరీక్షలకు 5,02,280 మంది విద్యార్థులు హాజరు కాగా 3,22,432 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు ఫస్టియర్‌లో 51.5 శాతం, సెకండియర్‌లో 56.1 శాతం మంది పాసయ్యారు. బాలికలు వరుసగా 68.35 శాతం, 72.53 శాతం ఉత్తీర్ణతతో పైచేయి సాధించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఏ గ్రేడ్‌లో (75 శాతానికి పైగా మార్కులతో) ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్‌లో 1.86 లక్షల మంది, సెకండియర్‌లో 1.94 లక్షల మంది ఏ గ్రేడ్ సాధించారు. సెకండియర్‌లో ఉత్తీర్ణత నిరుటితో పోలిస్తే పెరిగింది. ఫస్టియర్‌లో కొంత తగ్గింది. ఫస్టియర్ ఉత్తీర్ణత శాతం మూడేండ్లుగా తగ్గుతోంది. ఇంటర్ ఫలితాల్లో రంగారెడ్డి, ములుగు జిల్లాలు అగ్రస్థానంలో నిలిచాయి. ఫస్టియర్‌లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానం సాధించింది. మేడ్చల్ 71.58 శాతం, ములుగు 70.01 శాతంతో రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. సెకండియర్‌లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లా ప్రథమ స్థానం సాధించింది. మేడ్చల్ 79.31 శాతం, రంగారెడ్డి 77.63 శాతంతో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఫస్టియర్‌తో పాటు సెకండియర్‌లో కూడా కామారెడ్డి వరుసగా 34.81 శాతం, 44.29 శాతంతో చివరి స్థానానికి పరిమితమైంది.

**ఎవరూ అధైర్యపడొద్దు: బుర్రా వెంకటేశం**

పరీక్షల్లో ఫెయిలైన, మార్కులు తక్కువ వచ్చిన విద్యార్థులు అధైర్యపడొద్దని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం సూచించారు. ఫలితాలపై మానసిక ఆందోళనకు గురయ్యేవారి కోసం టెలీమానస్ ఏర్పాటు చేశామని, 14416 నంబర్‌కు కాల్‌చేసి కౌన్సెలింగ్ తీసుకోవచ్చని సూచించారు. ఇంటర్ కాలేజీల గుర్తింపు ప్రకియను మే నెలలో పూర్తి చేస్తామని చెప్పారు.

**మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

వచ్చే నెల 24 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. దీనికి ఈ నెల 25 నుంచి వచ్చే నెల 2లోపు ఫీజు చెల్లించాలి. మే 24న ఫస్టియర్ సెకండ్ లాంగ్వేజీ పరీక్షతో మొదలయ్యే ఈ పరీక్షలు జూన్ 1 వరకు కొనసాగుతాయి. ఫస్టియర్ సప్లిమెంటరీ పరీక్షలను ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, సెకండియర్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. ప్రాక్టికల్స్‌ను జూన్ 3 నుంచి 7 వరకు నిర్వహిస్తారు. ఇవి ఉదయం 9 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో ఉంటాయి. ఒక్కో పేపర్‌కు రీ కౌంటింగ్‌కు రూ.100, రీ వెరిఫికేషన్‌కు రూ.600 ఫీజు చెల్లించాలి. ఫలితాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే 040-24655027 నంబర్‌లో సంప్రదించవచ్చు.

**సత్తాచాటిన గురుకులాలు.. 85 శాతం ఉత్తీర్ణత**

ఫలితాల్లో ప్రభుత్వ గురుకులాలు సత్తా చాటాయి. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు 85శాతం ఉత్తీర్ణత సాధించాయి. అన్నిచోట్లా బాలికలే పైచేయిగా నిలిచారు. సెకండియర్ (ఎంపీసీ)లో ఏ దీక్షిత 1000 మార్కులకు 991 మార్కులు సాధించింది. ఇదే గ్రూపులో ఫస్టియర్‌లో ఎం.అంకిత 470 మార్కులకు 469 మార్కులు సాధించింది.

# బైపిసిలో ప్రతిభ కనబరిచిన రష్ధ ఆఫీఫా..




మెట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజాకలం ప్రతినిధి) :జగిత్యాల జిల్లా, మెట్ పల్లి పట్టణానికి చెందిన రష్ధ ఆఫీఫా పట్టణానికి చెందిన షైక్ సాజిద్ ఫాతిమా ల కూతురు రాష్ట్రంలో బై పి సి లో 5వ రాంక్ సాధించడంతో పాటు రవీంద్ర బాలికల కాలేజీలో టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కాలేజి యాజమాన్యం మరియు పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవానికి ప్రభుత్వ విప్ కు ఆహ్వానం



ఎండపల్లి : ఏప్రిల్ 24 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో తేదీ 24. 04. 2024 రోజు నుండి 26. 04. 2024 వరకు పెద్దమ్మ తల్లి బోనాలు మరియు పట్నాల కు రావలసిందిగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందన్నారు బుధవారం రోజున పచ్చని పందిరి జోక్ ఎత్తడం పోచమ్మ బోనాలు గురువారం రోజున పెద్దమ్మతల్లి బోనాలు శుక్రవారం రోజున కళ్యాణం పట్నాలు బోనాలు ఎత్తడం తదితర కార్యక్రమాలు ఉంటుందన్నారు ఈ సందర్భంగా వనం లచ్చయ్య వనం లక్ష్మణ్ చొప్పరి బుచ్చయ్య గొల్లపెల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ఈ దొంగ కనపడితే సమాచారం ఇవ్వగలరు



ఎండపల్లి : ఏప్రిల్ 24 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం లో ఈ ఫోటోలు కనిపిస్తున్న వ్యక్తి గత మూడు నెలలు గా వెల్గటూర్ మండల పరిసర ప్రాంతాల్లో దొంగతనాలు జరుగుతున్నాయి మండలంలో ని కొన్ని గ్రామాల్లో దొంగతనాలు చేశాడని ఈ ఫోటోలో కనబడుతున్న వ్యక్తి ఎవరికైనా కనబడితే ఈ క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరు ఎస్సై వెల్గటూర్ 8712656827 సీఐ ధర్మాపురి 8712656817 ఈ ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరని వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమా సాగర్ తెలిపారు

## వివాహానికి హాజరైన ప్రభుత్వ విప్



ఎండపల్లి : ఏప్రిల్ 24 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివాహానికి హాజరైనారు పానుగంటి భీమయ్య –లక్ష్మీ గార్ల కుమారుడు మధుకర్ –జాహ్నవి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మరియు అదే గ్రామానికి చెందిన పన్నాల చంద్రయ్య– భాగ్య గార్ల కూతురు స్రవంతి–నవీన్ గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వెల్గటూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి పూదరి రమేష్ ఎండపల్లి మండల సోషల్ మీడియా ఇన్చార్జి వ్యాల్ల అనిల్ రెడ్డి గడ్డం లింగారెడ్డి లక్కాకుల భూమయ్య బైరం రామయ్య గంట రాజిరెడ్డి వ్యాల రవీందర్ రెడ్డి అరుగుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ సమాచార స్లిప్ ల పంపిణీ అవగాహన

మెట్ పల్లి,(కోరుట్ల)ఏప్రిల్ 24 (ప్రజాకలం ప్రతినిధి) : పోలింగ్ స్టేషన్లు, లోకేషన్స్ ల మార్పు పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ పంపిణీ, అసెంబ్లీ ఎన్నికలు 2023 సమయంలో ఓటర్లకు అసౌకర్యం కలిగిన కొన్ని పోలింగ్ స్టేషన్ల లొకేషన్ లను వివరించారు. లోక్‌సభ – 2024 సాధారణ ఎన్నికల దృష్ట్యా ఓటర్ల సౌకర్యార్థం మార్చిన దాని గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ఓటరు సమాచార స్లిప్ పంపిణీ నామినేషన్ల చివరన 25 నుండి ఓటరు సమాచార స్లిప్ పంపిణీ ప్రారంభమవుతుందన్నారు. నమోదు చేసుకున్న ఓటర్లందరికీ పోల్ రోజుకు 5 స్పష్టమైన రోజుల ముందు 8 వరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ లను పంపిణీ చేయబడుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల ఉద్దేశించి, ఓటరు సమాచార స్లిప్‌లను పంపిణీ చేయడానికి బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తారని చెప్పారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల తరపున చెట్లపెల్లి సాగర్, శ్రీరాముల అమరేందర్, అనుగందుల శ్రీనివాస్, జి. తిరుపతి నాయక్, జిందం లక్ష్మీనారాయణ, అందె వంశీ కృష్ణ పాల్గొన్నారు.



## రైతు ఉత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కార్యాలయం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా




రాయికల్, ఏప్రిల్ 24(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో రైతు ఉత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆఫీస్ ను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరూ సేంద్రియ వ్యవసాయానికి అలవాటు పడాలని ప్రతి రైతు కూరగాయలు మార్కెట్ కి వెళ్లి కొనుక్కోకుండా రైతులు స్వయంగా పండించుకోవాలని సూచించారు సంఘంలోని డైరెక్టర్లు మంచి పంటలు పండించి ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు రైతు ఉత్పత్తి దారుల సంఘాన్ని అభివృద్ధి బాటలో నిలపాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాణి, నాబార్డ్ ఏ జి మ్ మనోహర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట్ రెడ్డి రాయికల్ మండల తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య, పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం దత్తత అల్లీపూర్ దత్తత గ్రామ ఇంచార్జ్ డాక్టర్ డి ఏ రజినీ దేవి, అల్లీపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జయంతి, రైతు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు అత్తినేని శంకర్, డైరెక్టర్లు, అత్తినేని రాజన్న, కొండపలుకుల రత్నాకర్, ఒరగంటి రాజలింగం, మెక్కొండ రాంరెడ్డి, రాజారెడ్డి, సాయి, వెంకటేష్ రాజశేఖర్, ఎంపీటీసీ విజయలక్ష్మి వెంకటేష్, అల్లీపూర్ చుట్టుపక్కల గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**- రాష్ట్ర జేఏసీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి శ్రీనివాస్**

**- తమ సమస్యలు పై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఆటో డ్రైవర్లు**



కాల్వ శ్రీరాంపూర్, ఏప్రిల్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కాల్వ శ్రీరాంపూర్ మండల ఆటో డ్రైవర్లు రాష్ట్ర జేఏసీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి శ్రీనివాస్ తో కలిసి తహసిల్దార్ జాహెద్ పాషా కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం వల్ల ఇప్పటివరకు రాష్ట్రంలో 50 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, అట్టి పథకానికి మేము వ్యతిరేకం కాదన్నారు. మహాలక్ష్మి పథకం మాకు గోడ్డలి పెట్టుగా మారిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మాకు జీవనవృద్ధిగా నెలసరి రూ. 12 వేల ఆర్థిక సాయం అందించా లని, రూ 8 వెలు ఉన్న ఇన్సూరెన్స్ను వెయ్యి కి తగ్గించాలన్నారు, ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి. ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎమ్ డి. చాంద్ పాషా, మేకల కుమార్, అల్లంకి అశోక్, పోషాలు, ఓదెలు, సురేష్, లింగమూర్తి, తదితర ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## చెప్పులు కుట్టిన చేతులే చరిత్ర తిరిగి రాస్తాయి

**మంథని సామ్యేల్ మాదిగ - మందకృష్ణ మాదిగ తోనే సామాజిక న్యాయం**

**- 30 ఏళ్లు గా వర్గీకరణ ను అడ్డు కున్నది, రాజకీయ, రిజర్వేషన్ల దోపిడీ కి పాల్పడ్డది కాకా వెంకటస్వామి కుటుంబమే**

**- మాదిగ ల అణచివేతకు రేవంత్ రెడ్డి కుట్రలు**



పెద్దపల్లి, ఏప్రిల్ 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) షెడ్యూల్ కులాల్లో ఎబీసీడీ వర్గీకరణ కు చట్టబద్ధత కాకుండా 30 సంవత్సరాలుగా అడ్డుకున్నది, అడ్డుకుంటున్నది కాకా గడ్డం వెంకటస్వామి కుటుంబమేనని ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ లో చేరిపోయి మాదిగలకు ఉపకులాలకు అవకాశాలు అందకుండా డబ్బు బలంతో రాజకీయాలను శాసిస్తున్నదని ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని సామ్యేల్ మాదిగ గుర్తు చేశారు. అందులో భాగమే పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని బెల్లంపల్లి శాసనసభ్యులుగా గడ్డం వినోద్, చెన్నూరు శాసనసభ్యులు గా గడ్డం వివేక్, ప్రస్తుత పార్లమెంట్ అభ్యర్థి గా గడ్డం వంశీ కృష్ణ ఒకే కులం ఒకే కుటుంబం మని ముఖ్య మంత్రికి కనబడడం లేదా అన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం అంటూ జపం చేస్తూ, ప్రగల్భాలు పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా దళితుల్లో సామాజిక న్యాయానికి విరుద్ధంగా వెంకటస్వామి కుటుంభానికి తోడై మాదిగ జాతికి ద్రోహం చేస్తున్న దని ఈద్రోహానికి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రతీకారం తప్పదని హెచ్చరించారు. చెప్పులు కుట్టిన చేతులే చరిత్ర తిరగ రాస్తాయని ఎస్సీ రిజర్వేషన్ల రాజకీయ దోపిడీ కి పాల్పడ్డ తాత వెంకటస్వామి ని ఓడించింది, రేపు మనవడు వంశీ కృష్ణ ను ఓడించబోయేది మాదిగ, మాదిగ ఉపకులాలేనని ఆయన ఇదే ఒక పలికారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు

**– ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**




పెద్దపల్లి, ఏప్రిల్ 24:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 48.95, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 43.36, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలలో 60.6, ప్రైవేటు కళాశాలలో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్. శ్రీనిధి జిల్లా టాపర్ గా నిలిచి 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించిందని, అదే విధంగా మొదటి సంవత్సరపు ఇంటర్ ఫలితాలలో గోదావరిఖని జూనియర్ కాలేజ్ కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని 500 మార్కుల గాను 493 మార్కులు, మరో విద్యార్థిని కే. స్ఫూర్తి 486 మార్కులు సాధించారని అన్నారు. అలాగే మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, ప్రథమ సంవత్సరంలో ఎంపిసి 470 మార్కులకు గాను సిహెచ్. సాహిత్య, ఆర్. వైష్ణవి లకు 441 మార్కులు, టి. సౌజన్య 430 మార్కులు, బైపిసి 440 మార్కులకు గాను బి. మనుష, ఎన్. హర్షిత, ఎం. లిపిక 432 మార్కులు, కే. గ్రెన్ 430 మార్కులు సాధించారని అన్నారు. ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపిసిలో 1000 మార్కులకు గాను ఎన్. అక్షిత 972 మార్కులు, కె. లతా దేవి 935 మార్కులు, బైపిసిలో 1000 మార్కులకు గాను ఎం. డి సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని ఆ ప్రకటనలో తెలిపారు.

## వేదవ్యాస హై స్కూల్లో ఘనంగా కాన్వకేషన్ సెర్మని




కాల్వ శ్రీరాంపూర్, ఏప్రిల్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్ లో బుధవారం నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులకు కాన్వకేషన్ సర్మని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పట్టభద్రులకు మాదిరిగా కాన్వకేషన్ గౌను, హాట్లు ధరించి సర్టిఫికెట్లు అందుకున్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ జూపాకు ఉమామహేశ్వర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమతో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మార్గదర్శకత్వంలో చక్కని విద్యాబుద్ధులు అభ్యసించి, సమాజంలో పేరెన్నిక గన్న వ్యక్తులుగా ఎదిగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం చిన్నారులచే నిర్వహించిన ఎడ్యుకేషనల్ యాక్టివిటీస్, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శ్రీరాంపూర్ మండలంలో మొట్టమొదటిసారిగా కాన్వకేషన్ సర్మని నిర్వహించినందుకు వేదవ్యాస హైస్కూల్ యాజమాన్యాన్ని పలువురు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపల్ కోట సదయ్య, పేరెంట్స్ కమిటీ సభ్యులు తిప్పని సురేందర్, మిట్టపల్లి సబితా, మారుపాక సౌజన్య, దాసరి శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**- పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య**



కాల్వ శ్రీరాంపూర్, ఏప్రిల్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి. గంగయ్య అధికారులకు సూచించారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు గంగారం, మల్యాల గ్రామాలలో ని ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, టాయిలెట్స్, టెంటు వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. వికలాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరికి ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ ఓటును సద్వినియోగపరచుకునేలా చూడాలని ఆర్డిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జాహెద్ పాషా, ఆర్ఐ. ఉదయశ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ప్రారంభం



ఎండపల్లి :ఏప్రిల్ 24 (ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున ముదిరాజుల సంఘం కులదైవమైన పెద్దమ్మతల్లి బోనాలు పట్నాల మహోత్సవాలు ప్రారంభం అయినాయి బుధవారం ఉదయం ముక్కోటి దేవతల కన్నా ముందు పోచమ్మ తల్లి దేవతను కుల సంఘం లో ని ప్రతి కుటుంబం నుండి ప్రతి మహిళ కుండల నిటితో తలపై ఎత్తుకొని జమడికే డప్పు చప్పుల మధ్య పోచమ్మ తల్లి కి ఆడపడుచులు మహిళలు బోనాలు ఎత్తుకొని పంబాలవారి ఆటపాటలతో జమడికే డప్పు చప్పులతో పోచమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలని బోనాలు సమర్పించి మేక పిల్లను పంబాల వారు గావు పట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సబ్బ సత్తయ్య తడవేణి శంకరయ్య పెసరి పోచయ్య సబ్బ రవి సబ్బ జగన్ పెసరి మల్లేశం సబ్బ స్వామి పోచయ్య తడవేని లక్ష్మణ్ తడవేని అరవింద్ కుల సంఘం సభ్యులు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి, ఏప్రిల్ 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ 18న సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అందించిన అల్పాహారం వికటించడంతో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం జరిగింది. దీనిపై జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి అందించిన నివేదిక ప్రకారం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అలసత్వం ఉందని ప్రాథమికంగా భావించిన కలెక్టర్ ప్రిన్సిపాల్ ఎస్. సత్య ప్రసాద్ రాజ్ ను సస్పెండ్ చేశారు. గురుకుల పాఠశాల కేర్ టేకర్, అసిస్టెంట్ కేర్ టేకర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్ జరిగిన సంఘటనపై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. సస్పెన్షన్ కాలంలో ప్రిన్సిపాల్ సత్య ప్రసాద్ అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళవద్దని, సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్. రామ స్వామి కి ప్రిన్సిపాల్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

## విజయలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాధం



మధిర ఏప్రిల్ 24( ప్రజా కలం ప్రతినిధి) బోనకల్ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు సతీమణి బంధం విజయలక్ష్మి ఇటీవల అకాల మరణం చెందగా బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముష్టికుంట్ల గ్రామంలో వారి స్వగృహం నందు బంధం విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. బంధం శ్రీనివాసరావును పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని అన్నారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, బంధం హుస్సేన్, బంధం రంగయ్య, బంధం అనిల్, దుగ్గి భద్రయ్య, జెడ్ల కృష్ణ ,సంగాపు బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన సైనిక్ స్కూల్ విద్యార్థులు..










ఏప్రిల్ 24, ఖానాపూర్ మండలం ప్రజాకలం

బుధవారం రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సైనిక పాఠశాల, ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఫైనల్ ఇయర్ ఎగ్జామ్ రాయగ ఈ బుధవారం వెలబడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 89.18% ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 75 మంది విద్యార్థులకు గాను 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 49 మంది విద్యార్థులు ఏ గ్రేడ్, 12 మంది విద్యార్థులు బి గ్రేడ్, ఆరుగురు సి గ్రేడ్ సాధించారు. MPC రెండవ సంవత్సరంలో.కావలి.ప్రశాంత్ ( HT No. 2439204794 )982 మార్కులు, గౌనికాడి.భీముడు (HT No.: 2439204793) 971 మార్కులు మరియు అంగిడి. శివ (HT No.: 2439203992) 979 మార్కులు సాదించారు. ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస స్వామి, డైరెక్టర్ కల్నల్ వై శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ బి వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు...

## డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గారికి వినతిపత్రం అందించిన కాంగ్రెస్ కార్యకర్తలు



మధిర ఏప్రిల్ 24 ( ప్రజాకలం ప్రతినిధి)

ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ సీటుపై ఇంకా స్పష్టత రాకపోవడంతో ఆపార్టీ నాయకులు కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ కు గడువు ఇంకా రెండు రోజులు మాత్రమే ఉండగా ఇంతవరకు అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.ఖమ్మం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థులు గా ఇతర జిల్లాలకు చెందిన వారి పేర్లు వినిపిస్తున్నాయి.దీంతో ఖమ్మం జిల్లాకు చెందిన వారికే టిక్కెట్ కేటాయించేలా చూడాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి వినతిపత్రం అందజేశారు. పార్టీని పటిష్టపరిచేందుకు ఏళ్ల తరబడి కృషి చేసిన వారికి పార్లమెంట్ టిక్కెట్ వచ్చేలా చూడాలని వారు కోరారు

## రైతు బిడ్డను ఆశీర్వదించండి

### - నామ నాగేశ్వరరావు గారు

మధిర ఏప్రిల్ 24 ( ప్రజాకలం ప్రతినిధి)

ఖమ్మం జిల్లా రైతు బిడ్డను మీ వాడిని.25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. రెండు సార్లు ఎంపీ గా ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించడంతో పార్లమెంట్ లో జిల్లా ప్రజా వాణి ని గొంతెత్తి వినిపించి, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి గా నామ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన తర్వాత మీడియా పాయింట్ లో మాట్లాడారు. మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు ప%శీ% పంపించాలని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్ర విభజన సమస్యలు , ప్రాజెక్టులు, నిధులు, హక్కుల సాధనకు నిరంతరం శ్రమించానని నామ చెప్పారు.విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధి రెడ్డి, జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్, మేయర్ నీరజ, పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి స్మగ్లర్లను చాకచక్యంగా పట్టుకున్న మధిర టౌన్ ఎస్సై సంధ్య

### మధిర టౌన్ ఎస్సై సంధ్య చేసిన కృషికి అభినందించిన సిఐ మధు

మధిర ఏప్రిల్ 24 (ప్రజా కలం ప్రతినిధి) : యువతను సమాజాన్ని నాశనం చేసే మహమ్మారి గంజాయిను రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు ఉంటాయి అని విలేకరుల సమావేశంలో సిఐ మధు తెలియజేశారు. మధిరలో కొంతమంది యువత రోజురోజుకు గంజాయి మత్తుకు బానిసలై మత్తులో ఏం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితులు.. మధిరకు ఎక్కడ నుండి గంజాయి రవాణా అవుతుంది దీని వెనక ఎవరు ఉన్నారు అనే విషయాలపై పోలీసులు ప్రత్యేకమైన నిఘాలో భాగంగా ఆంధ్రా నుండి తెలంగాణకు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను టౌన్ ఎస్సై అదుపులో తీసుకొని వారి వద్దనుండి సుమారుగా 1 .380 కేజీల గంజాయిని విలువ సుమారుగా 27,600, ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. అక్కడ గంజాయి ఇక్కడ గంజాయి అని చెప్పేవాళ్లే తప్ప ఇప్పటివరకు పూర్తి సమాచారం చెప్పిన వారే లేరు పోయారు.ఈ పరిస్థితుల్లో గంజాయి రవాణా అరికట్టేందుకు గంజాయి రహిత మధిరగా



తీర్చిదిద్దే విధంగా టౌన్ ఎస్ఐ సంధ్య సాహసించి అక్రమంగా రవాణా చేస్తున్న వారిని అదుపులో తీసుకొని చట్టపరమైన తీసుకుంటున్నారు. ఇలానే అనేక విషయాలు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేస్తూ ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు కృషి చేస్తున్న ఎస్ఐ ను సీఐ మధు అభినందించారు. వీరితో పాటుగా మధిర పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకమైన అభినందనలు టౌన్ ఎస్ఐ సంధ్యాకు తెలియజేస్తున్నారు.

## స్టేట్ టాప్ మార్కులతో రేజోనేన్స్ హవా..

హనుమకొండ 24 ప్రజా కలం ప్రతినిధి ఇంటర్మీడియట్ విద్యా మండలి తాజాగా విడుదల చేసిన ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సర ఫలితాల్లో హనుమకొండ లోనిహా రేజోనేన్స్ విద్యా సంస్థలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో MPC గ్రూప్ కు చెందినహా విద్యార్థులు బత్తుల వెంకట్ జశ్వంత్ ( 2438105805 ), తాటికొండ చందన (2438102955), ముంద్రు కారుణ్య (2438102871), వేములపల్లి అన్వేష్ ( 2438102905) 470 కి గాను 468 మార్కులు సాధించి ఏకంగా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ను సొంతం చేసుకున్నారు. BiPC గ్రూప్ కు చెందిన విద్యార్థులు దేవరకొండ త్రిలోచని ( 2438102173 ), నిదా ఫర్ హీన్ ( 2438102720 ) 440 గాను 437 మార్కులు సాధించారు. అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరంలో BiPC గ్రూప్ కి చెందిన కొండపాక చంద్రహాసిని ( 2438204426) 1000 కి గాను 992 మార్కులు, MPC గ్రూప్ కి చెందిన విద్యార్థులు గుంటి సంజయని (2438201942) 1000కి గాను 989, ఎస్ కృష్ణ చైతన్య (2438203198) 1000కి గాను 988 మార్కులు సాధించారు. రేజోనేన్స్ విద్యాసంస్థలుహా జెఈఈ మరియు నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యంత విలువైన ర్యాంకులతో పాటు రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యా ఫలితాల్లోనూ తమదే పైచేయి అని నిరూపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో రేజోనేన్స్ చైర్మన్ శ్రీ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు, స్థాపించిన మొదటి సంవత్సరం నుండిహా ఎంతో క్లిష్టమైన



జాతీయస్థాయిహా జేఈఈ మరియు నీట్ పోటీ పరీక్షల్లోహా చాలా గొప్ప ర్యాంకులు సాధిస్తూ, ఇంటర్ లోనూ రాష్ట్రస్థాయి టాప్ మార్కులను సాధిస్తున్నారని ఆనందం వ్యక్తపరిచారు. ఈసారి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తో పాటు 180 మంది 470 మార్కులకు గాను 460 పైన మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సర ఫలితాల్లోహా 1000 మార్కులకు గానుహా 992 మార్కులు మరియు 139 మంది 950హా పైన మార్కులు సాధించారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో అత్యంత విలువైన ఆల్ ఇండియా టాప్ ర్యాంక్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ శ్రీ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్లు శ్రీ లెక్కల మహేందర్ రెడ్డి మరియు శ్రీ మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సీఈవోహా లెక్కల రమ్య, అకాడమిక్ డీన్హా బి ఎన్ గోపాల్ రావు మరియు డీన్ కె.సాంబశివుడు గార్లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయ దుందుబి ఎగురవేసిన మోషన్ కాలేజీ విద్యార్థులు

హనుమకొండ ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో హన్మకొండలోని రాజస్థాన్ కోటా మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయ దుందుబి ఎగరవేయడం జరిగింది అని కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, డైరెక్టర్ చిర్ర గణేష్ గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.మోషన్ జూనియర్ కాలేజీ స్టేట్ ర్యాంక్ లు సాధించిన మా విద్యార్థులు:

MPC 1st Year Toppers

1.గుండవేణి అశ్విత (2438120361)-467
2.కొడుపాక ప్రహర్షిత (2438119962) - 467
3. జక్కుల ధమాన్ (2438120912)- 467
4.రాచర్ల హాసిక (2438119250)-466
5.గుడి వంశీప్రియా (2438119445)- 466.
6.కందకట్ల సుకన్య (2438120415)-465
7.బూర్ల వర్షని (2438119780)-464
8.డుంపేటి శ్రీనిహా (2438119851)-464



9.మర్రి హేమంత్ కుమార్ (2438119019)-464
10. కొత్తపల్లి వర్షిణి (2438119423)-463
11.లింగాల మనస్విని (2438118808)-463
12.శామంతుల శ్రీనిధి(2438118556)-462
13. అమరగొండ రిషిత (2438120685)-462
14. భైరి శ్రీహర్షిత్(2438120124)-462
15.ముత్తుజు నాయిని (2438119551)-460

BiPC TOPPERS:

1. సాగుప్త మహావీన్ (2438120184)-436
2. బండి రేణుక (2438120153)-436
3. గంద్ర షణ్ముఖశ్రీ (2438118247)-436
4. సోఫియా టాబస్సుమ్ (2438120646)-435
5. భూక్య హాశ్విక (2438118600)-433
6). బొమ్మ రిషిత (2438119766)-433
7.బొమ్మకంటి నిహారిక (2438118934)-432

## పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు

మధిర ఏప్రిల్ 24( ప్రజా కలం ప్రతినిధి )బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో సందెపోగు రాజు, గీతాంజలి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో ఎంపిటిసి చాట్ల భగవాన్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు చింతకాని మండలం వందనం గ్రామంలో చింతకాని మండల మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి



వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఫారెస్ట్ కార్యాలయంలో అగ్ని మంటలు

### మూడు బైకులు దగ్ధం - తప్పిన పెను ప్రమాదం






ఏప్రిల్ 24,కొత్తగూడ మండలం ప్రజాకలం మండల కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయం సమీపంలో మంటలు అంటుకొని ఫారెస్ట్ కార్యాలయంలోని మూడు బైకులు దగ్ధం పొగ తో కప్పబడిన కొత్తగూడ మండల భయంతో ప్రజలు.. గత 40 సంవత్సరాల క్రితం కూడా ఇలానే జరిగింది అంటున్న ప్రజలు అడవుల్లో పెట్టిన మంటలు సమీప అటవి కార్యాలయం చుట్టుపక్కల ఎగిసి పడిన మంటలు ఫారెస్ట్ అధికారులకు పట్టుబడిన మూడు బైకులు జంతువుల కోసం ఏర్పాటుచేసిన సాసర్ ప్లాంట్ వాటర్ డ్రమ్ములు పూర్తి అగ్నికి హవుతాయాయి అటువైపు ఉన్న ప్రజలు భయానికి లోనై ఇండ్ల పైన నీళ్లు చల్లుకుంటున్నారు అంత చల్లారిన తర్వాత వచ్చిన ఫైర్ ఇంజన్ కొత్తగూడ ఎస్ఐ దిలీప్ కొంతవరకు మంటల ను సిబ్బందితో చల్లారుపారు కిష్టాపురం బీట్ ఆఫీసర్ అశోక్ తన సిబ్బందితో మంటల ను అదుపు చేశారు. సుమారు రెండు లక్షల పైగా నష్టం వాటిలిందని అధికారులు అంచనా వేస్తున్నారు . ఫర్టిలైజర్ షాపులో లో పనిచేస్తున్న గుమస్తా షాప్ ముందు వేడిగా ఉందని ఇంటి వెనకాల పెట్టి ఇంటికి వెళ్లొచ్చేసరికి బండి దగ్ధమైంది.

## ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాల్లో పాగి శశాంక్ ప్రతిభ





మధిర ఏప్రిల్ 24 ( ప్రజా కలం ప్రతినిధి) రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించిన శశాంక్ ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాల్లో మధిర ఆంధ్రప్రభ స్టాప్ రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించారు

### ఇల్లంద గ్రామం రాజరాజేశ్వర ఆలయం వద్ద

## ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి
- ఎంజీఎం కి తరలిస్తుండగా మరొక వ్యక్తి మృతి
- మానవత్వాన్ని చాటుకున్న సీఐ సూర్యప్రకాష్
- స్థానిక పోలీస్ సిబ్బంది సేవలు మరువలేనివి
- వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్







ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నలుగురు యువకులు ఒకే బైక్ పై వస్తుండగా మల్లెపాక సిద్దు తండ్రి రాజు కరిముల్ల వరుణ్ తేజ్, పరడాల మహేష్ , అక్కడికక్కడే మృతి చెందగా నలుగురిలో ఒకరైన పొన్నాల రమన్ కుమార్, ఇల్లంద శివారు రాజరాజేశ్వర ఆలయం వద్దకు రాగానే ప్రైవేటు సంస్థకు చెందిన బస్సు నంబర్ టిఎస్ 25 టి4189 పగడాల ట్రావెల్స్ కి చెందిన బస్సు ఢీకొనడంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. నలుగురిలో ఒకరైన పొన్నాల రమన్ కుమార్ వరంగల్ ఎం జి ఎమ్ హాస్పిటల్ కి తరలిస్తుండగా మృతి చెందినట్లు సమాచారం. యాక్సిడెంట్ విషయాన్ని తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ సూర్య కుమార్ ఎస్సై ప్రవీణ్ కుమార్, హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను టాటా ఏసీ వాహనంలో కానిస్టేబుల్ సురేష్ ఎమ్ డి పాషా రైటర్ అశోక్ ఏఎస్ఐ శ్రీనివాస్ వారే స్వయంగా ఎక్కించి మార్చురీ స్థలానికి తరలించారు. యాక్సిడెంట్ కి సంబంధించిన వివరాలు సేకరించిన సీఐ సూర్యకుమార్ కేసు నమోదు చేసుకుని పూర్వపరాలు పరిశీలించి పోలీసు వారు చేసిన సేవలని అభినందించారు. పూర్తి వివరాలు త్వరలో తెలియపరచనట్లు తెలిపిన సిఐ.

# ఊపందుకున్న ఎంపీ ఎన్నికల ప్రచారం

## హెూరాహెూరీగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్, బిజెపి లు
## ప్రచారంలో ఎక్కడ కనిపించని బీఆర్ఎస్ - అయోమయంలో కారు పార్టీ క్యాడర్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో ఆయా రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ తరుణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి ఎంపీ అభ్యర్థుల తరపున ఆయా పార్టీల శ్రేణులు ప్రచారం కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ, ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాల్లోకి వెళ్లి ప్రజలను కలుస్తూ తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతున్నారు. మొన్నటి వరకు కాస్త చప్పగా సాగిన ప్రచారం ప్రస్తుతం సమయం దగ్గర పడుతుండడంతో ఊపందుకుంటుంది. దీంతో ఆయా పార్టీల శ్రేణులు తమ, తమ పార్టీ అధిష్టానాలు విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంతో పాటు మున్సిపల్ కేంద్రంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత 10 ఏళ్లలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ చేసిన అభివృద్ధిని వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తూ మరొకసారి తనని గెలిపించి ఆశీర్వదించాలని కోరుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ తరపున ఆ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో, మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అడుగుతున్నారు. తమ అభ్యర్థికి ఓటు వేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం ప్రచారంలో వెనుక పడ్డారని చెప్పవచ్చు. ఆ పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ కూడా ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు కనిపించడం లేదు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో చేరడమే కారణంగా తెలుస్తోంది. ఏదేమైనా కాంగ్రెస్, బిజెపిలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంటే, బీఆర్ఎస్ పార్టీ ఇంకా ప్రచారాన్ని ప్రారంభించక పోవడంతో ఆ పార్టీ శ్రేణులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నాయి.



## ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా బుజ్జి



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఏప్రిల్ 24 అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం నుండి వైఎస్ఆర్సిపి నుండి ఎస్సీ సెల్ విభాగంలో యటపాక మండలం నుండి జిల్లా కార్యదర్శి గా కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి ) నియమకం.... ఈ సందర్భంగా కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి ) మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ అనంత బాబు కు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కి ధన్యవాదాలు తెలిపారు... పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపుకై కృషి చేస్తానని తెలిపారు.

## ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం



ఎల్లారెడ్డి ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణపై బుధవారం 10మంది మున్సిపల్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారు. ఈ మేరకు అవిశ్వాస పత్రాన్నిజిల్లాకలెక్టర్ జితేష్ వి.పాటిల్ కు అందచేశారు. ఎల్లారెడ్డి మున్సిపల్ లో 12మంది కౌన్సిలర్లు ఉండగా, మెజార్టీ సభ్యులు అవిశ్వాస పత్రంలో సంతకం చేశారు. అవిశ్వాసం పెట్టిన సభ్యులు ప్రత్యేక శిబిరానికి తరలినట్లు సమాచారం.

## వెల్లుట్లపేట్ గ్రామ బీజేపీ బూత్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ఎల్లారెడ్డి ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట్ గ్రామ బీజేపీ బూత్ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ బూత్ అధ్యక్షునిగా హరీష్, గ్రామ కమిటీ సభ్యులుగా నందు, ప్రశాంత్, శ్రీకాంత్, ప్రశాంత్, సాయిలు, దినేష్, రవి, సావిన్ కుమార్, గ్రామ యూత్ అధ్యక్షుడిగా క్రిష్ణ, గ్రామకమిటీ సభ్యులుగా రాకేష్, సంతోష్, రాజు, సాయి, నిఖిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు పంతుల మహేందర్, యువ నాయకులు సాయికిరణ్ యాదవ్, లక్ష్మపూర్ గ్రామ బీజేపీ నాయకులు అమర్నాథ్, రఘు, మురళి,సాయిలు,బలరాం, అశోక్, తదితరులు పాల్గొన్నారు..

## కారు దిగి హస్తం గూటికి చేరిన ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



ఎల్లారెడ్డి ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నేత కుడుముల సత్యనారాయణ కారు దిగి హస్తం గూటికి చేరారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంత్రి మున్సిపల్ చైర్మన్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. కాగా ఇదే రోజు మెజారిటీ మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్ కుడుముల సత్యనారాయణ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకు సంబంధించిన నోటీసులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ జతేష్ వి పాటిల్ కు అందజేశారు.

## ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

గజ్వేల్:24 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) మానవసేవయే మాధవసేవ అని ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం గజ్వేల్ కార్యదర్శి అంతనూరి వినోద అన్నారు. గజ్వేల్ లో బుధవారం స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి హాజరైన అంతునూరి వినోద మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం చుట్టుపక్క ప్రాంతాలకు చెందిన ఎంతోమంది బుధవారం జరిగే సంతకు గజ్వేల్ పట్టణానికి రావడం జరుగుతుంది. వీరి దాహార్తిని దృష్టిలో ఉంచుకొని ఈ రోజు మజ్జిగ పంపిణీ ప్రారంభించడం జరిగిందని ఇక ముందు కూడా ప్రతి బుధవారం సంతకు వచ్చే ప్రజల కు ఉపయోగపడే ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు మేము మా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ అధ్యక్షురాలు తొడుపునూరి శారద, కోశాధికారి జగ్గయ్య గారి లత, ఉపాధ్యక్షురాలు గంగి శెట్టి లక్ష్మి, నేతి లక్ష్మి, మర్యాల రమ, బచ్చు స్వప్న, సంగీత, చింత స్వప్న, ఉప్పల ప్రమీల, గట్టు కృష్ణవేణి, యాంసాని సరిత మరియాల అనిత, తదితరులు పాల్గొన్నారు




## మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటల సమక్షంలో బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరికలు



మల్కాజిగిరి,ఏప్రిల్ 24(ప్రజా కలం ప్రతినిధి) బిఆర్ఎస్ సీనియర్ నేత పూలపల్లి జగదీష్ యాదవ్ అతని అనుచరులు మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలపల్లి జగదీష్ యాదవ్,ఒగ్గ మురళీకృష్ణ, యాదగిరి,రాజు,కిరణ్ యాదవ్,మహేందర్ తో పాటు సుమారు 50 మంది బిజెపిలో చేరారు.బుధవారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పట్ల,దేశ రక్షణ సంపద ఎంతో అభివృద్ధి చెందిందని ఆకర్షితులై ఇతర పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరుతున్నారని అన్నారు. పూలపల్లి జగదీష్ యాదవ్ తిరిగి బిజెపిలోకి రావడంతో మాకు మరింత బలం చేకూరిందని,భవిష్యత్తులో గట్టిగా ప్రచారం చేస్తూ, ప్రత్యర్థులైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్లు కూడా రాకుండా ప్రచారం చేసి, బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరిన పూలపల్లి జగదీష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో బిజెపి పార్టీలో ఉన్నానని,తర్వాత బిఆర్ఎస్ వెళ్లానని తిరిగి సొంత గూటికి రావడంతో తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీలో సిద్ధాంతాలు, నచ్చకపోవడంతో తిరిగి బిజెపిలోకి చేరనన్నారు.మోదీ భారత ప్రధాని అయిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు,ప్రవేశపెట్టి ప్రపంచ దేశాలలో భారతదేశానికి గుర్తింపు తెచ్చారన్నారు.అదేవిధంగా భారతదేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర యువజన మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్,మల్కాజిగిరి బిజెపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్,మౌలాలి డివిజన్ బిజెపి అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సింగం లింగారావు,బిజెపి సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్,డివిజన్ కార్యదర్శి శివగౌడ్,వెంకటేష్ నేత,యువ నాయకులు భరత్,భూషణ్ యాదవ్,రమణ, జాంగిర్,మహేష్, సత్యనారాయణ,నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువు కు పుస్తె మట్టెలు అందజేసిన రమేష్ ముదిరాజ్



గజ్వేల్ నియోజకవర్గం :24 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండల కేంద్రంలో వట్టిపల్లి సుజాత కీ.శే. సురేష్ కుమార్తె నవ్య( దివ్య) వివాహానికి బుదవారం పూస్తే మట్టెలు అందజేసిన మాజీ ఉప సర్పంచ్ రమేష్ ముదిరాజ్. ఈ సందర్భంగా రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## నీలం మధు అఖండ విజయం ఖాయం : దయ్యాల యాదగిరి

గజ్వేల్:24 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో నీలం మధు అఖండ విజయం ఖాయమని దయ్యాల యాదగిరి అన్నారు. గజ్వేల్ లో బుదవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఫస్ట్ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దయ్యాల యాదగిరి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలు వారిగా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ వారి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన నాయకులు



గజ్వేల్: 24 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో బుదవారం కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ శ్రేణులు బారీగా చేరారు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ నేతృత్వంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భద్రయ్య, షరీఫ్, అజీజ్, శ్రీనివాస్, నక్క ఎగొండ, మోచే ప్రభాకర్, కదుల్ల రామరాజు, వెంకటయ్య, ఫనిధర్, మహేందర్ రెడ్డి మరియు వివిధ హెూదాల్లో పనిచేసిన బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే ప్రభుత్వం అని రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నీలం మధు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, చారి, జగ్గయ్య గారి శేఖర్, సర్దార్ ఖాన్, మతీన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్న గారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నవ వధువులకు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్





గజ్వేల్ నియోజకవర్గం:24 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్ నియోజకవర్గం మార్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన తలరీ సత్తమ్మ మల్లేష్ కూతురు వర్ష వివాహానికి ఐదు వేల రూపాయలు, బొమ్మ నాగమణి కొమురయ్య దంపతుల కూతురు హారిక వివాహానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అంధిచి మానవత్వం చాటుకున్న సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మార్కుక్ మండల్ బిఆర్ఎస్ బి సి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలకు సహాయం చెయ్యడంలో చాలా సంతోషం ఉంటుందని అన్నారు. వారితో పాటు చెక్కల నర్సింలు చాకలి ఇంద్రయ్య నర్సింలు రమేష్ మహేష్ తదితరులు వున్నారు

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఏర్పాట్లు

మెదక్ ఏప్రిల్ 24(ప్రజాకలం ప్రతినిధి)అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ లకు,ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిందని కొల్చారం మండల విద్యా అధికారి నిలకంఠం, ఇరిగేషన్ ఏఈ మహేష్,ఎంపీడీఓ లక్ష్మీ నర్సింలు చారి,ఐకేపీ ఏపీఎం సుశిల్వాలు అన్నారు.బుధవారం కొల్చారం మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీ నర్సింలు చారి, ఎంఈఓ నీలకంఠం, ఇరిగేషన్ ఎఈ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొల్చారం మండలంలోని 27 పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ కొరత,ఇతర పనులు, పాఠశాల మరమ్మతులు చేపట్టాలని పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యే వరకు పూర్తిచేసేలా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రధాన ఉపాధ్యాయులు,వివోలు,ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో మారుతీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రిల్ 24 భద్రాచలంలోని మారుతీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో విజయదుంధిబి మోగించారు. ఎం పి హెచ్ డబ్లయూ మొదటి సంవత్సరంలో డి శ్రీజ 500 ల మార్కులకు గాను 477, బి మౌనిక 500 ల మార్కులకు గాను 446. ఎం ఎల్ టీ మొదటి సంవత్సరంలో ఎ సౌమ్య 500 ల మార్కులకు గాను 451, బి భవ్య రమ్య శ్రీ 500ల మార్కులకు గాను 426. ఎం పి హెచ్ డబ్లయూ రెండవహౌ సంవత్సరంలో ఎ హౌఅమృత 1000 ల మార్కులకు గాను 923, ఎం పావని 1000ల మార్కులకు గాను 869 ఎం ఎల్ టీ రెండవహౌ సంవత్సరంలో D వరలక్ష్మి 1000ల మార్కులకు గాను 898, బి శ్రీజన్య 1000ల మార్కులకు గాను 876, SK సాజహాన్ పాషా 1000ల మార్కులకు గాను 842 సాధించారు. వీరిని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ డా. ఎస్ ఎల్ కాంతారావు , డైరెక్టర్ ఎస్ ఎన్ వి రామారావు మేమెటోస్ అందజేసి అభినందించారు.

### బహుజన్ సమాజ్ పార్టీ మెదక్ పార్లమెంట్

## ఎంపీ అభ్యర్థిగా బి.ఈశ్వర్

### బీఫామ్ అందుకుంటున్న ఈశ్వర్



సిద్దిపేట: 24 బుధవారం 2024 (ప్రజాకలం ప్రతినిధి) బహుజన్ సమాజ్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పటాన్చెరువు మండలం రుద్రారం గ్రామానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపాట్ల ఈశ్వర్ ని ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్, రాజ్యసభ ఎంపీ మరియు కేంద్ర సమన్వయకర్త మంతాపురం బాలయ్య, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ బుధవారం మెదక్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి బీఫామ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని పని చేస్తూ పార్టీ ఏ ఆదేశం ఇచ్చిన దాన్ని ముందుకు తీసుకుపోతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఎస్పీ పార్టీని బలపరుస్తూ తనకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ సమన్వయకర్త రాంజీ గౌతమ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ. బీఎస్పీ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశం రావడం కోసం సహకరించిన రాష్ట్ర, వివిధ జిల్లాల అసెంబ్లీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఎస్పీ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. నేడు మెదక్ కలెక్టర్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కలసి నామినేషన్ వేస్తానని కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

### వడ దెబ్బ పై అవగాహన పలు చోట్ల

## ఓఆర్‌యస్ పాకిట్స్ పంపిణి



మధిర ఏప్రిల్ 24 (ప్రజాకలం ప్రతినిధి) : మధిర మండలం పరిధి లో పి హెచ్ సి దెందుకు రు వైద్య లు డా పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు మడుపల్లి హనుమాన్ కాలనీ టెంపుల్ వద్ద గ్రామ ల్లోమెడికల్ సిబ్బంది ప్రజలు కు వడ దెబ్బ గురించి అవగాహన పరిచి అవసరం ఐనా వారికీ ఓఆర్ఎస్ పాకిట్స్ సరఫరా చేస్తున్నారు అని ఆరోగ్యపరి వేక్ష కుడు డాక్టర్ పృథ్వీరాజ్ వివరించారు ఇందులో భాగంగా ఈ రోజు మడు పల్లి ఆయా ప్రాంత ల్లో హనుమాన్ దీక్ష చేస్తున్న స్వాములకు వీధి అరుగు లు వద్ద ప్రజలు కు మరియు ప్రత్యేక ము గా వడ దెబ్బ గురించి సంపూర్ణ గా అవగాహన పరచి ఓ ఆర్ ఎస్ పాకిట్స్ ఇస్తున్నారు అని ఆయన వివరించారు రైతు కూలీ లు ఉదయం పొలం వెళ్లి 11గంటలకు తిరిగి రావాలి అని ఖద్దర్ బట్టలు ధరించాలి అని వృద్ధులు గొడుగులు చెప్పులు ధరించాలి అని రంగు బట్టలు సిల్క్ బట్టలు ధరించ్చా వద్దు అని పలు విషయం లు ప్రజలు కు అవగాహన పరచి నారు ఈ కార్యక్రమం . ఏ ఎన్ ఎం 1 డి. లీలా ఎం ఎల్ హెచ్ పి వెంకట లక్ష్మి సపోర్టింగ్ స్టాఫ్. విజయ్ కుమార్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలో ఫ్రీ బస్సులకు మంగళం

కరీంనగర్ : ప్రజల సమస్యలే అజెండాగా, కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడదామ ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో సోమవారం సిరిసిల్ల పట్టణ క్లస్టర్ స్థాయి సమావేశంలో పాల్గొని పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు."గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చాలా స్థానాల్లో స్వల్ప మెజారిటీ తేడాలో కాంగ్రెస్ విజయం సాధించింది. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై 100 రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే విజయ అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. కాంగ్రెస్ కు ఓటు వేయకపోతే ఫ్రీ బస్సు తీసేస్తాం అంటున్నరు. ప్రజలు ఆలోచన చేస్తున్నారు.

# హైదరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు?

హైదరాబాద్ : త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయినప్పటికీ...... హైదరాబాద్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ అభ్యర్థిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈనెల 25 వరకు నామినేషన్ లు సమర్పించేందుకు గడువు ఉన్నప్పటికీ.....అభ్యర్థి ఎంపికపై చివరి నిమిషం వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడడం పాతబస్తీ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తుంది. ఒకవైపు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసి....ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్ నుంచి పోటీ చేసేది ఎవరో అని ఇప్పటి వరకు తెలియకపోవడంతో హైదరాబాద్ లో మజ్లిస్, కాంగ్రెస్ ఒకటయ్యారా? ఆ సీటును మజ్లిస్ కే వదిలేశారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత 40 ఏళ్లుగా మజ్లిస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానంపై ఈసారి ఎలాగైనా తాము విజయం సాధించి 40 ఏళ్ల రికార్డును బ్రేక్ చేయాలని బీజేపీ భావిస్తుంది. బీజేపీతో పాటు ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ సైతం ఈ స్థానం అభ్యర్థిని ముందే ప్రకటించింది. కమలం పార్టీ నుంచి ప్రముఖ సంఘ సేవకురాలు, విరించి హాస్పిటల్స్ అధినేత్రి కొంపల్లి మాధవి లత బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక గులాబీ పార్టీ నుంచి ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఇక మజ్లిస్ పార్టీ నుంచి హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నామినేషన్ బరిలో ఉండనున్నారు. అసదుద్దీన్ ఇప్పటికే తన నామినేషన్ సైతం దాఖలు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థి ఎవరు అనేది నేటి వరకు కూడా స్పష్టత రాకపోవడం, పూటకో కొత్త పేరు వినిపిస్తుండడం పార్టీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తుంది. పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్లు గడువు ఈ నెల 25వ తేదీతో ముగియనుంది. 26న స్క్రూటీని, 29న ఉపసంహారణకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇక మే 13న లోక్ సభ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నామినేషన్ దాఖలు అనంతరం ప్రచారానికి రెండు వారాలు గడువు కూడా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఆందోళనకు గురవుతుంది. ఇప్పటికే హైదరాబాద్ లోక్ సభ పరిధిలో కార్యకర్తలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారని ప్రచారం జరుగుతుంది. వీలైనంత త్వరగా పార్టీ అభ్యర్థిని ప్రకటించాలని ఏఐసీసీతో పాటు ఇటు సీఎం రేవంత్ రెడ్డిని సైతం కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. ఇది పక్కకు పెడితే....హైదరాబాద్ లోక్ సభ స్థానంలో ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య స్నేహపూర్వక పోటీనే ఉంటుందా? అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. గతంలో బీఆర్ఎస్ అధికారం ఉన్న సమయంలో మజ్లిస్ పార్టీ గులాబీ పార్టీ మధ్య స్నేహపూర్వక వాతావరణం కొనసాగింది. రాజకీయాలలో శాశ్వత శత్రువులు, మిత్రులు అంటూ ఎవరు ఉండరని కాంగ్రెస్ విషయంలోనూ అదే జరుగుతుందనే టాక్ బలంగా వినబడుతుంది. ఎంఐఎం తో దోస్తానా పలు రకాలుగా కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తుందని ఆ పార్టీ యోచిస్తున్నట్టు సమాచారం. పాతబస్తీలో మజ్లిస్ తో స్నేహపూర్వకంగా ఉంటే ఆ ప్రభావం మైనారిటీ ఓటర్లపై పడి రాష్ట్రంలో ఇతర నియోజకవర్గంలో ఉన్న మైనార్టీ ఓట్లు తమకు కలిసి వస్తాయని కాంగ్రెస్ ఆలోచిస్తుంది. చివరి నిమిషం వరకు అభ్యర్థి ఎంపికపై సస్పెన్స్ ఉంచిన కాంగ్రెస్.....బలమైన అభ్యర్థిని నిలబెట్టి మజ్లిస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తుందా? లేక నామమాత్రంగా అభ్యర్థిని పెట్టి మజ్లిస్‌కు సహకరిస్తుందా? అనేది వేచి చూడాలి. ఒకవైపు నామినేషన్ దాఖలు గడువు సమీపిస్తుం డగా..... హైదరాబాద్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో నెలకొన్న సస్పెన్స్ కు తెర ఎప్పుడు దించుతారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా బరిలో దిగేందుకు ఎంతో మంది పోటీ పడుతున్నారు. హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు వలీవుల్ల అలీ మస్కతి బరిలో ఉంటారని అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. అయితే పలు కారణాలవల్ల అలీ మస్కతి పోటీలో ఉండేందుకు నిరాకరిస్తున్నారని ప్రచారం సాగుతోంది. వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయవాది సహనాజ్, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, స్టార్ టెన్నిస్ ప్లేయర్ సానియా మిర్జా పేర్లు పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ ఎంఐఎంకు బలమైన అభ్యర్థిని బరిలోకి దించకపోతే డిపాజిట్ కూడా గల్లంతయ్యే ప్రమాదం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం, కనీస పోటీ ఇవ్వలేని అభ్యర్థిని బరిలో దింపితే దాని ప్రభావం పార్టీ పై పడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి హాట్ సీట్ గా మారిన హైదరాబాద్ లోక్ సభ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసేది ఎవరో తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# కేంద్రం ఇచ్చిన నిధులపై పుస్తకాన్ని విడుదల చేసిన రఘునందన్ రావు

హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక నియోజకవర్గానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులపై రూపొందిన పుస్తకాన్ని హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు విడుదల చేసారు. కేంద్రం ఇచ్చిన నిధులకు సంబంధించిన బుక్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పోస్టులో పంపించనున్నట్లు వెల్లడించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, రోడ్లు, ఉపాధి నిధులకు సంబంధించిన వివరాలను పుస్తకంలో పొందుపర్చినట్లు రఘునందన్ రావు. తెలిపారు. రైతు వేదికలకు రూ.10 లక్షల చొప్పున నిధులు, వైకుంఠదామాలకు రూ.11.13 లక్షల చొప్పున, దుబ్బాక స్థానంలోనే ఉపాధి కూలీలకు రూ.230 కోట్ల నిధులు, డంప్ యార్డులకు రూ.2.5 లక్షల చొప్పున అందించినట్లు తెలిపారు. రఘునందన్ రావు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి వచ్చి ఉత్తర కుమార ప్రగల్భాలు, ఉద్దెర మాటలు మాట్లాడారు. ఒక దొర గడీల నుంచి వచ్చిన వ్యక్తి భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. నా స్వగ్రామం బొప్పాపూర్ గ్రామం. మా అమ్మానాన్న పేరు మీద ఉన్న గడీని రేవంత్ రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఇంకో 48 గంటల సమయం తీసుకొని రేవంత్ రెడ్డి వస్తారా, మీ ప్రతినిధిగా ఎవరినైనా పంపిస్తారా..?? రఘునందన్ రావు గడీని మీ పేరు మీద రాసిస్తా. మెదక్ జిల్లాకు మోదీ ప్రభుత్వం ఏం చేయలేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. బీఎచ్‌ఈఎల్ ని ఇందిరమ్మ తీసుకొచ్చిందని చెప్పారు. 1964లో బీఎచ్ఈఎల్, 1970లో బీడీఎల్, 1972లో ఇక్రిసాట్ వస్తే ఇందిరమ్మ 1980లో మెదక్ నుండి గెలిచింది. దుబ్బాకకు ఎమ్మెల్యేగా ఏం చేసావ్, రెండు బస్సులు పట్టుకొని వస్తా అని రేవంత్ రెడ్డి అన్నారు.. ఏది... రెండు రోజులు గడిచింది. ఇంకా బస్సు రాలేదు...? ప్రధాని మోదీ గారు 2014 నుండి 2024 దాకా మెదక్ పార్లమెంటులో ఏం అభివృద్ధి చేశారని అంటున్న రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. మొన్న మెదక్ లో రేవంత్ రెడ్డి నిల్చొని మాట్లాడిన 765డీ రోడ్డును జాతీయ రహదారి చేసిందే మోదీ. మెదక్ పార్లమెంటు నియోజకవర్గానికి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి పనులను బుక్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి పంపిస్తున్నా. ప్రతీ పథకం కింద వచ్చిన లబ్ధిదారులను, ఇచ్చిన డబ్బులకు లెక్కలతో సహా పంపిస్తున్నా. మెదక్ పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలకు మోదీ ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను మొత్తం సీఎం రేవంత్ రెడ్డి కి ఇస్తున్నాం. అవసరమైతే కొడంగల్ నియోజకవర్గానికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా లెక్కలతో సహా ఇంకో పుస్తకం పంపిస్తాం. దుబ్బాకలో ఉన్న మా గడీ కోసం రేవంత్ రెడ్డి రావాలని కోరుతున్నా. బస్సు వేసుకొని వస్తా అని రాలేదు. అందుకే నేనే హైదరాబాద్ కి వచ్చిన. రేవంత్ రెడ్డి మిత్రుడు హరీష్ రావు కూడా గమనిస్తున్నారని అనుకుంటున్నానని అన్నారు. సెప్టెంబర్ 17న నిజాం షుగర్ ఫ్యాక్టర్ ని తెరుస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారు. మాజీ సీఎం కేసీఆర్ లాగానే రేవంత్ అధికారంలోకి వచ్చే దాక ఒక మాట, వచ్చిన తర్వాత ఒక మాట మాట్లాడుతున్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే షుగర్ ఫ్యాక్టరీ మీద ఎమ్మెల్యేలతో హౌజ్ కమిటీ వేశారు. ప్రభుత్వం ఏం చేయాలనేది నివేదక ఉంది. అగస్టు 15న రుణమాఫీ కాదు, సెప్టెంబర్ 17న షుగర్ ఫ్యాక్టరీ తెరవడు. కేవలం ఓట్ల కోసమే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. దేశంలో మోదీ మతఘర్షణలతో రెచ్చగొడుతున్నారని అంటున్న రేవంత్ రెడ్డి.. ఎన్ని మతఘర్షనలు జరిగాయో చెప్పాలి.గత పది సంవత్సరాల మోదీ పాలనలో దేశం ప్రశాంతంగా ఉంది. కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రిని మార్చాలని హైదరాబాద్ లో మతఘర్షణ లు చేశారు. ఇందిరాగాంధీ ఊరూరుకు బ్యాంకులు పెట్టారని జగ్గారెడ్డి అంటున్నారు.

# నల్గొండలో త్రిముఖ పోటీ


నల్గొండ : నల్గొండ లోక్ సభ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు కాంగ్రెస్ శ్రమిస్తుంటే మోదీ చరిష్మాతో గెలిచేందుకు బీజేపీ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తుంది. ఈసారి గెలుపు మాదేనంటూ బీఆర్ఎస్ అంటోంది.నల్గొండ లోక్ సభా నియోజకవర్గంలో విజయం కోసం మూడు ప్రధాన రాజకీయ పార్టీలు సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. నల్గొండ లోక్ సభ నియోజకవర్గానికి ఇప్పటి వరకు 17 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. మొత్తంగా వామపక్షాలు 8 సార్లు, కాంగ్రెస్ 6, టీడీపీ 2, టీఆర్ఎస్ 1 సారి చొప్పున ఇక్కడ గెలిచాయి. ప్రస్తుత శాసన మండలి ఛైర్మన్ గా ఉన్న గుత్తా సుఖేందర్ రెడ్డి ఒకసారి టీడీపీ నుంచి మరో రెండు సార్లు (2009, 2014)లో కాంగ్రెస్ నుంచి మొత్తంగా మూడు సార్లు ఎంపీగా విజయం సాధించిన నేతగా రికార్డు నెలకొల్పారు. కాగా, ఈ సారి ఎన్నికల్లో ఈ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి కంచర్ల క్రిష్ణారెడ్డి, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుంచి మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పోటీ పడుతున్నారు. నల్గొండ ఎంపీ స్థానం కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం కావడంతో తమ సీటును కాపాడుకునేందుకు కాంగ్రెస్ శ్రమిస్తోంది. మూడు పార్టీలు గెలుపు కోసం ప్రయత్నిస్తుండడంతో ఇక్కడ త్రిముఖ పోటీ ఏర్పడింది.నల్గొండ ఎంపీ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ తీవ్రంగానే శ్రమిస్తోంది. ఈ స్థానం నుంచి వరసగా గెలుస్తూ వస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014, 2019 ఎన్నికల్లోనూ ఆ పార్టీ గెలిచింది. 2024 ఎన్నికల్లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టింది. గత ఎన్నికల్లో ప్రస్తుత మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీగా విజయం సాధించారు. కాగా ఈ సారి పార్టీ సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి పెద్ద కుమారుడు రఘువీర్ రెడ్డికి(ఐ టికెట్ లభించింది. నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరింట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ నుంచి జగదీష్ రెడ్డి విజయం సాధించగా, కోదాడ, హుజూర్ నగర్, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, నల్గొండల్లో కాంగ్రెస్ గెలిచింది. దీంతో ఈ అంశం తమకు లాభిస్తుందని, కచ్చితంగా గెలిచి తీరుతామన్న ధీమాలో కాంగ్రెస్ ఉంది.

అదే సమయంలో బీఆర్ఎస్ నుంచి పలువురు స్థానిక నాయకులు ఆయా నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ లోకి వలస వెళుతున్నారు. దీంతో క్షేత్ర స్థాయి లో బలంగా తయారయ్యామన్న ధీమాలో ఆ పార్టీ ఉంది.బీజేపీ ఈ ఎన్నిక ల్లో నల్గొండ సీటును దక్కించుకుంటామన్న ఆశలో ఉంది. ఆ పార్టీ ముందు నుంచి తమ పార్టీలో ఉన్న నాయకులకు కాకుండా ఎన్నికల ముందే తమ పార్టీ తీర్థం పుచ్చు కున్న, బీఆర్ఎస్ నాయకుడు, హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి టికెట్ ఇచ్చింది. ఈ నియోజకవర్గంలో బీజేపీకి నామమాత్రంగా కూడా పట్టులేకున్నా, కేంద్రంలో ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీ అని, మోదీ మూడో సారి ప్రధాని అవుతారని ప్రచారం చేస్తూ.. మోదీ( చరిష్మాతో గట్టెక్కుతామన్న ధీమాలో ఉంది. 2014 ఎన్నికల్లో టీడీపీతో ఉన్న పొత్తులో భాగంగా ఈ సీటులో బీజేపీ పోటీ చేయలేదు. కాగా, 2019లో పోటీ చేసినా ఆ పార్టీకి వచ్చిన మొత్తం ఓట్లు కేవలం 52,709 మాత్రమే. కానీ, ఈ సారి పరిస్థితి మారిందని, మోదీ గాలి మరింతగా వీస్తోందని , కచ్చితంగా గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తోంది. ఈ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో బీజేపీ 1991 లో మూడో స్థానంలో, 1996 లో రెండు స్థానంలో, 1998 ఎన్నికల్లో మూడో స్థానంలో, 2004ల ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచింది. 2004 ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 4,23,360 ఓట్లు సాధించింది. తమ ఖాతాలో విజయాలు లేకున్నా బలమైన ఓటు బ్యాంకు ఉందని, ఈ సారి తమ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డితో విజమన్న గట్టి నమ్మకంలో బీజేపీ నాయకత్వం ఉంది.నల్గొండ లోక్ సభ స్థానంలో గెలిచి తీరాలన్న పట్టుదలతో బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈ సీటును ఆ పార్టీ కీలకంగా భావిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి స్థానాల్లో బీఆర్ఎస్ 2014లో భువనగిరిలో విజయం సాధించింది.

కానీ, ఆ పార్టీకి నల్గొండ దక్కకుండా పోయింది. ఈ సారి ఆ పార్టీ నుంచి నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల క్రిష్ణారెడ్డిని పోటీకి పెట్టింది. 2014 ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితం అయిన బీఆర్ఎస్ 2019 ఎన్నికల్లో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ ఎన్నికల్లో విజయంపై ఆశలు పెట్టుకున్నా.. నియోజకవర్గం పరిధిలో ఏడు సెగ్మెంట్లలో కేవలం ఒక్క సూర్యాపేటలో మాత్రమే ఎమ్మెల్యే ఉండడం, అంతే కాకుండా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నుంచి కాంగ్రెస్(కు వెళ్లిపోతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుండడం ప్రతికూల అంశాలుగా ఉన్నాయి.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై, వారి పాలనపై ప్రజలకు భ్రమలు తొలిగాయి కాబట్టి ఈ సారి తమ పార్టీ వైపే మొగ్గు చూపుతారని భావిస్తోంది. నియోజకవర్గ పరిధిలో మిర్యాలగూడ నుంచి మాజీ సీఎం కేసీఆర్ 24వ తేదీన ప్రచార యాత్ర మొదలు పెట్టనున్నారు.

## నాగరాజ్ కళాకారుడికి ముంబైకర్లచే పిడికిలెత్తి జోహార్లు



ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 24 ముంబై అదానీ కంపనీ కార్మికుడు, మన గాయకుడు నాగరాజు గత 29 మార్చి రోజున హఠాత్తుగా హృదయ వికారంతో మృతి చెందిన విషయం అందరికి విదితమే. "నాగరాజ్ అభిమానుల బృందం" ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం గాయకులు దివంగత చీమకండ్ల నాగరాజు గారి జ్ఞాపకార్థం సంతాప సభ ముంబై పశ్చిమ గోరేగావ్ లోని ఎ.పి.ఎస్ భవనంలో నిర్వహించారు. ఆరంభంలో నాగరాజు చిత్రపటానికి పూలాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయనకు డప్పుల మోతతో జోహార్లు తెల్పుతూ కళాకారులైన దుబ్బక నరేష్ మహారాజ్, రమేష్ గంగపుత్ర, దర్శనం కృష్ణలు పాటలు పాడారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ అటూ తెలంగాణ రాష్ట్రంలో ఇటు ముంబై మహానగరంలో నాగరాజ్ అనేక ఉద్యమాల్లో పాటలతో ప్రజల్ని చైతన్య పర్చారని కొనియాడారు. ప్రజావాగ్గేయుడు గద్దర్ వలే ఎర్ర జెండా పాటల నుంచి నీలి జెండా పాటల వైపు పరివర్తన చెందిన క్రియాశీల బహుజన కళాకారుడిగా నాగరాజ్ ప్రయాణం సాగిందని వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అదానీ కంపని కార్మిక నేత సిరిపంగి రవీందర్, మాంకల కృష్ణ, నాకా వర్కర్స్ నేత రమేష్ చౌవల్, బి.ఎస్.పి నేత నాగ్ సేన్ మాలజీ, ఎం.టీ.బి.ఎఫ్ ప్రముఖులు మూల్ నివాసి మాలజీ, సృష్టి మీడియా ఎడిటర్ చింతల లక్ష్మణ్ తదితర్లు అభిప్రాయాల్ని వెలిబుచ్చుతూ జోహార్లు తెల్పారు. సభాధ్యక్షులుగా గాయకులు దుబ్బక నరేష్ వ్యవహరించగా రజక ఫౌండేషన్ అధ్యక్షులు ఎల్లిజాల శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## కేంద్ర నిధులపై సీఎం నిరసన

బెంగళూరు : కేంద్రం ఇచ్చిన కరువు సహాయక నిధులపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సహా పలువురు కాంగ్రెస్ నేతలు బెంగళూరులో నిరసన తెలిపారు. కేంద్రం సవతి తల్లిలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నరేంద్ర మోదీ, అమిత్ షా కర్ణాటక రైతులను ద్వేషిస్తున్నారని ఆరోపించారు. కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటి వరకు రైతులకు 650 కోట్లు పంపిణీ చేశామన్నారు. నిర్మలా సీతారామన్, మోదీ కారణంగా కర్ణాటకకు ఊరట లభించలేదన్నారు.

## ట్రాక్టర్, వ్యాన్ ఢీ...పలువురికి గాయాలు

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం సుభద్రాపురం జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను విజయనగరం నుంచి శ్రీకాకుళం వైపు వస్తున్నా టాటా మ్యాజిక్ వ్యాను బలంగా ఢీ కొట్టింది. దింతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, 108 సిబ్బంది స్థానికుల సహాయంతో వ్యానులో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను బయటికి తీసి అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

# రాజానగరంలో హోరాహోరీ..




కాకినాడ : రాజానగరం నియోజకవర్గంలో అసెంబ్లీ ఫైట్ చాలా ఇంట్రస్టింగ్‌గా మారింది. ప్రత్యర్థులుగా తలపడుతున్న ఇద్దరికి ఒకరి శక్తి ఇంటో ఇంకొకరి బాగా తెలియడం... ఇద్దరి సామాజిక నేపథ్యాలు ఒక్కటే కావడంతో విజయంపై ఎవరికి వారే ధీమాగా కనిపిస్తున్నారు.సాధారణంగా గోదావరి ఎంత ప్రశాంతంగా ఉంటుందో.. అక్కడి రాజకీయం అంతే ఆసక్తికరంగా ఉంటుంది. కానీ, ఎన్నికల సమయంలోనే ఇక్కడి రాజకీయం ఉగ్ర గోదావరిలా మారిపోతుంటుంది. తీవ్రస్థాయి రాజకీయ యుద్ధంతో నేతలు ప్రత్యర్థులపై విరుచుకుపడటం గోదావరి జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఇందుకు రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం చక్కని ఉదాహరణ. ఈ ఎన్నికల్లో అధికార వైసీపీ, జనసేన మధ్య ఎన్నికల యుద్ధం పరాకాష్టకు చేరుకుందిముఖ్యంగా జనసేన ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాజానగరం ఒకటి. జనసేనాని పవన్ ప్రకటించిన తొలి రెండు సీట్లలో రాజానగరం ఒకటి అంటే ఆ పార్టీకి రాజానగరం ఎంతటి ప్రాధాన్యమో వేరేగా చెప్పాల్సిన పనిలేదు. దీనికి కారణం కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటమే కాకుండా, ఆ పార్టీ తరఫున పోటీ చేస్తున్న బత్తుల బలరామకృష్ణ కూడా మరో కారణం. గోదావరి జిల్లాల్లో గట్టి పట్టున్న జక్కంపూడి కుటుంబాన్ని సవాల్ చేస్తున్న బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని కంకణం కట్టుకున్నారు జనసేనాని పవన్‌కల్యాణ్.వాస్తవానికి జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ? మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు అనుచరుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. బత్తుల బలరామకృష్ణ గతంలో వైసీపీలో పనిచేశారు. ఆ పార్టీ తరఫున జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. కానీ, ఎమ్మెల్యే జక్కంపూడి రాజాతో విభేదించి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. జనసేనలో చేరి? ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలో నిలిచి జక్కంపూడి కుటుంబానికి సవాల్ విసురుతున్నారు. ఆర్థికంగా బలమైన నేత కావడం, క్షేత్రస్థాయిలో పనిచేసి ఉండటం వల్ల బలరామకృష్ణ నియోజకవర్గంలో గట్టి ప్రభావం చూపిస్తున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరినప్పటి నుంచి రాజానగరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు బలరామకృష్ణ.. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పార్టీ కార్యక్రమాలతోపాటు నియోజకవర్గ సమస్యలపై పోరాడుతూ అందరికీ దగ్గరయ్యారు. గత మూడేళ్లుగా జనసేన క్యాడర్‌కు అందుబాటులో ఉంటూ? పార్టీని బలోపేతం చేయడంతో జనసేనాని పవన్ దృష్టిని ఆకర్షించారు బలరామకృష్ణ. అందుకే రాష్ట్రంలో జనసేన పోటీ చేయబోయే నియోజకవర్గాల్లో తొలిసారి రాజానగరం పేరునే ప్రకటించారు పవన్.ఇక ఎమ్మెల్యే రాజాపై రాజీలేని పోరాటం చేయడం ద్వారా క్యాడర్‌లో ఆత్మస్థైర్యం నింపారు. తన సొంత ప్రయోజనాల కోసం మాత్రమే ఎమ్మెల్యే పని చేస్తున్నారని ఆరోపిస్తున్న బలరామకృష్ణ? గతంలో తాను ఆ పార్టీలో ఉండగా, కనీసం తన స్వగ్రామంలో మంచినీటి పథకం కూడా నిర్మించలేకపోయానని నిస్సహాయత వ్యక్తం చేశారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను వైసీపీని వీడి.. జనసేనలో చేరానని.. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ ప్రధాన సమస్యలు పరిష్కరిస్తానని హామీనిస్తున్నారు బత్తుల బలరామకృష్ణ.పొత్తుల్లో భాగంగా రాజానగరం? జనసేనకు దక్కుతుందా? అనే మీమాంస తొలుత ఉండేది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి సైతం రాజానగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి ఎంతగానో ప్రయత్నించారు. కానీ, జనసేనాని పవన్ చాయిస్‌గా తొలుత రాజానగరాన్ని కోరడంతో టీడీపీ కాదనలేకపోయింది. అంతేకాకుండా? టీడీపీ అధినేత చంద్రబాబు కష్టాల్లో ఉండగా, ఆపన్నహస్తం అందించిన జనసేనాని కోరికను మన్నించి రాజానగరంలో జనసేనను గెలిపించే బాధ్యతను తీసుకున్నారు టీడీపీ నేత బొడ్డు వెంకటరమణ చౌదరి. పొత్తు ధర్మం కింద టీడీపీ కూడా సహకరిస్తుండటంతో ప్రచారంతోపాటు ఎన్నికల వ్యూహంలో దూసుకుపోతున్నారు జనసేన అభ్యర్థి బలరామకృష్ణ.ఇక తల్లిదండ్రుల రాజకీయ వారసత్వంతో గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన జక్కంపూడి రాజా ఈ ఎన్నికల్లో తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారు. 2009లో రాజానగరం నియోజకవర్గం ఏర్పడగా, 2009, 2014 ఎన్నికల్లో టీడీపీ గెలిచింది. ఇక 2014లో జక్కంపూడి రాజా తల్లి విజయలక్ష్మి పోటీ చేసి ఓడిపోగా, 2019 ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసి ఘన విజయం సాధించారు రాజా. గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినా, సొంత మనుషులు దూరం కావడం, వారే ప్రత్యర్థులుగా ఇప్పుడు పోటీలో ఉండటంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది.సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే రాజా? కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఐతే పార్టీలో ఎంపీ మార్గాని భరత్‌తో విభేదాలు, స్థానిక క్యాడర్‌తో సమన్వయ లేమి, గంజాయి, బ్లేడ్ బ్యాచులకు నియోజకవర్గం అడ్డాగా మారిపోయిందనే విమర్శలతో ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారు ఎమ్మెల్యే. ఐతే గడపగడపకు కార్యక్రమం విజయవంతం చేయడంలో నూటికి నూరు మార్కులు పొందారు ఎమ్మెల్యే. దీంతో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని సీఎం జగన్ వద్ద మార్కులు కొట్టేశారు ఎమ్మెల్యే.మొత్తానికి రాజానగరం నియోజకవర్గంలో అసెంబ్లీ ఫైట్ చాలా ఇంట్రస్టింగ్‌గా మారింది. ప్రత్యర్థులుగా తలపడుతున్న ఇద్దరికి ఒకరి శక్తి ఏంటో ఇంకొకరికి బాగా తెలియడం.. ఇద్దరి సామాజిక నేపథ్యాలు ఒక్కటే కావడంతో విజయంపై ఎవరికి వారే ధీమాగా కనిపిస్తున్నారు. ఐతే నియోజకవర్గంలో కాపు ఓట్లకు సమానంగా కమ్మ సామాజికవర్గం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తుంటుంది. గత ఎన్నికల్లో మినహా, మిగిలిన రెండుసార్లు టీడీపీ విజయం సాధించడం, ఇప్పుడు టీడీపీ-జనసేన ఏకతాటిపై పనిచేయడం వల్ల కూటమి అభ్యర్థికి అడ్వాంటేజ్‌గా భావిస్తున్నారు. కానీ, ఐదేళ్లుగా తాను చేసిన సేవలే గెలిపిస్తాయన్న ధీమాతో ఎమ్మెల్యే కూడా విజయంపై గట్టినమ్మకంతో ఉన్నారు. మరి ఈ ఇద్దరిలో ఎవరిని పైచేయి అవుతుందో..? ఓటర్లు ఎవరిని ఆదరిస్తారో వేచిచూడాలి.

# కోటు వద్దు .. ఖద్దరు ముద్దు

విజయవాడ : ఇటీవలి వరకు సెక్రటేరియట్‌లో ఫైళ్లతో కుస్తీ పడుతుండేవారు. కోటు, సూటు, బూటు.. వ్యవహారం అంతా అఫీషియల్ గా కనిపించేది. కానీ ఇప్పుడు వీధుల్లో తిరుగుతూ.. ప్రజలతో కలిసిపోయి తమకు ఓటు వేసి గెలిపించాలంటూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఇలా ఒకరో, ఇద్దరో అనుకుంటే తప్పులో కాలేసినట్లే.. కొందరు ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉంది. మరి కొందరికీ పదవులు చేపట్టిన అనుభవం ఉంది. చాలా మంది ఫస్ట్ టైం బరిలో నిలుస్తున్నారు. వారందరిపై ఓ లుక్ వేద్దామా..ప్రస్తుత ఏపీ ఎన్నికల సమరంలో ఎక్కువగా ఆకర్షిస్తున్న ఐఎఎస్ లు ఇద్దరు. వారు ఏఎండీ ఇంతియాజ్, జీఎస్ఆర్‌కేఆర్ విజయ్ కుమార్. ఇద్దరూ సీనియర్ ఐఏఎస్ అధికారులే. ఇద్దరూ ప్రస్తుత ఎన్నికలలో పోటీకి సిద్ధమయ్యారు. వీరిలో ఇంతియాజ్ ఇటీవలే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని పాలక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కర్నూలు అసెంబ్లీ స్థానానికి ఆయన్ను అభ్యర్థిగా ప్రకటించారు. మరో ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ రిటైర్మెంట్ తరువాత కూడా కీలక పదవిలో కొనసాగినప్పటికీ గత ఏడాది జులైలో ఆ పదవికి రాజీనామా చేసి ఎన్నికల రాజకీయాలలోకి అడుగుపెట్టారు. వీరే కాకుండా ఏపీ ఎన్నికల్లో అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు పలువురు మాజీ ఉన్నతాధికారులు పోటీపడుతున్నారు. ప్రధానంగా మాజీ అధికారులు శాసన వ్యవస్థపై గురి పెడుతున్నారు. కర్నూలు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంతియాజ్ ఏపీ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అదనపు కమిషనర్ గా పనిచేస్తూ వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారు. వెంటనే రాజకీయ రంగంలోకి అడుగిడారు. మైనారిటీ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీగా, సెర్ప్ సీఈఓగా, కృష్ణా జిల్లా కలెక్టరుగా... ఇలా ఏపీ ప్రభుత్వంలో అనేక ఇతర హోదాలలోనూ పనిచేశారు. ఇంతియాజ్ గ్రూప్ -1 ద్వారా కమర్షియల్ టాక్స్ అధికారిగా పనిచేస్తూ 2009లో ఐఏఎస్ హోదా పొందారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడానికి ముందు తమ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. కర్నూలు జిల్లాలో రెండు రూపాయల డాక్టరుగా పాపులర్ అయిన కేఎం ఇస్మాయిల్‌కు ఇంతియాజ్ అల్లుడు. కర్నూలు సిటింగ్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌కు ఈసారి టికెట్ ఇవ్వకుండా కొత్తగా వైసీపీలో చేరిన ఇంతియాజ్‌కు జగన్మోహన్ రెడ్డి టికెట్ కేటాయించారు. ఐఏఎస్ అధికారి జీఎస్ఆర్‌కేఆర్ విజయ్ కుమార్ 2023 జులై 22న ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ సీఈఓ పదవికి రాజీనామా చేశారు. అంతకు ముందే రిటైరైన ఆయన్ను జగన్ ప్రభుత్వం ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ సీఈవోగా నియమించింది. దళిత వర్గానికి చెందిన విజయ్ కుమార్‌కు ప్రకాశం సహా వివిధ జిల్లాలలో కలెక్టర్‌గా, అనంతపురం జిల్లాలో సబ్ కలెక్టరుగా పనిచేసిన అనుభవం ఉంది. అనంతపురం జిల్లాలో ఆయన సబ్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఓ ఎన్నికలలో పరిటాల రవి ఎన్నికల అక్రమాలకు పాల్పడితే సమర్థంగా అడ్డుకున్నానని విజయ్ కుమార్ గతంలో చెప్పారు. దీంతో పరిటాల రవిని ఎదిరించిన అధికారిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. విజయ్ కుమార్ గత ఏడాది తన పదవికి రాజీనామా చేసిన తరువాత తిరుపతి జిల్లా తడ నుంచి కాకినాడ జిల్లా తుని వరకు 142 రోజుల పాటు పాదయాత్ర చేశారు. యాత్ర సమయంలో ప్రజల సమస్యలు తెలుసుకున్నానని, ప్రజలకు సేవ చేయడానికి సిద్ధమయ్యానంటూ ఆయన లిబరేషన్ కాంగ్రెస్ పేరుతో రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ పార్టీ తరఫున తిరుపతి(ఎస్సీ) లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఏప్రిల్ 18న ఈయన నామినేషన్ కూడా వేశారు. జగన్ ప్రభుత్వంలో కీలక శాఖలలో పనిచేసిన విజయ్ కుమార్‌ను వలంటీర్ వ్యవస్థ రూపకల్పనలోనూ కీలక వ్యక్తిగా చెప్తారు.జేడీ లక్ష్మీనారాయణగా పాపులర్ అయిన సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ కూడా ప్రస్తుత ఎన్నికల బరిలో ఉన్నారు. 2019 ఎన్నికలలో జనసేన నుంచి విశాఖపట్నం లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం జనసేనకు రాజీనామా చేసి 2023 చివర్లో జై భారత్ నేషనల్ పార్టీ పేరిట కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ నినాదంతో ఆయన ఈ ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. జేడీ లక్ష్మీనారాయణ ఈసారి విశాఖ నార్త్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక అభివృద్ధి కేంద్రంగా మారుస్తామంటూ ఇప్పటికే ఒక మేనిఫెస్టోను కూడా ఆయన ప్రకటించారు. 1990 బ్యాచ్ మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి అయిన లక్ష్మీనారాయణ సీబీఐలో పనిచేస్తున్న సమయంలో అనేక కీలక కేసుల విచారణలో పాలుపంచుకున్నారు. జగన్ అక్రమాస్తుల కేసు, ఓబుళాపురం మైనింగ్ కేసు, సత్యం కంప్యూటర్స్ కుంభకోణం, ఎమ్మార్ ప్రాపర్టీస్ వంటి కీలక కేసుల విచారణతో ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విభాగాల నేషనల్ కోఆర్డినేటర్ కొప్పుల రాజు కాంగ్రెస్ పార్టీ నుంచి నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. 1981 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన కొప్పుల రాజు 2013లో నేషనల్ అడ్వయిజరీ కౌన్సిల్ చైర్మన్‌గా ఉంటూ తన స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకున్నారు. అప్పటి నుంచి రాహుల్ గాంధీ టీంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో శాశ్వత ఆహ్వానితుడిగానూ ఉన్న కొప్పుల రాజు ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేయడం ఇదే తొలిసారి. ఏప్రిల్ 18న ఆయన తన నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు లోక్‌సభ సీటుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, తెలుగుదేశం నుంచి వైసీపీ మాజీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే హైప్రొఫైల్ నియోజకవర్గంగా మారిన నెల్లూరులో కొప్పుల రాజు ఎంతవరకు ప్రభావం చూపుతారనేది చూడాలి.ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానం తిరుపతిలో బీజేపీ నుంచి పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద రావు కూడా మాజీ ఐఏఎస్ అధికారే. వరప్రసాదరావు 1983 బ్యాచ్ తమిళనాడు క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆ రాష్ట్రంలో ఆయన కీలక పదవులు నిర్వహించారు. 2009లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుని ప్రజారాజ్యం పార్టీలో చేరి తిరుపతి నుంచి పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికలలో ఆయన ఓటమి పాలయ్యారు. అనంతరం 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి తిరుపతి ఎంపీగా గెలిచిన ఆయన 2019లో ఎస్సీ రిజర్వుడు గూడూరు అసెంబ్లీ స్థానంలో వైసీపీ నుంచి గెలుపొందారు. ఈ ఎన్నికలలో ఆయనకు వైసీపీ టికెట్ రాకపోవడంతో కొద్ది రోజుల కిందటే బీజేపీలో చేరి తిరుపతి టికెట్ సాధించుకున్నారు. కృష్ణా జిల్లాకు చెందిన వరప్రసాదరావు రాజకీయంగా సొంత జిల్లాలో కాకుండా రాయలసీమ లో కెరీర్ వెతుక్కున్నారు.బాపట్ల లోక్ సభ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టి.కృష్ణప్రసాద్ 1983 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తెలంగాణలో డీజీ హోదాలో ఆయన రిటైరయ్యారు. అనంతరం బీజేపీ నుంచి వరంగల్ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థిగా ఏపీలోని బాపట్ల నుంచి అవకాశం దక్కించుకున్నారు. కృష్ణ ప్రసాద్ గతంలో విజయవాడ పోలీస్ కమిషనర్‌గా, వరంగల్, విశాఖ రేంజ్‌లలో డీఐజీగా పనిచేశారు. నెల్లూరు, విశాఖపట్నం, మెదక్, గుంటూరు జిల్లాలలో ఎస్పీగానూ పనిచేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఎస్పీగా పనిచేసిన అనుభవం ఉండడం ఇప్పుడు టికెట్ తెచ్చుకోవడంలో కలిసొచ్చింది. శింగనమల నియోజకవర్గంలో గతంలో గెలిచిన తల్లీకూతుళ్లు శమంతకమణి, యామినీబాలలు కృష్ణప్రసాద్‌కు సమీప బంధువులు. బాపట్లలో వైసీపీ నుంచి సిటింగ్ ఎంపీ నందిగం సురేశ్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం ఇక్కడ పోటీ చేస్తున్నారు. జేడీ శీలం కూడా ఒకప్పుడు ఐఏఎస్ అధికారే. ఆయన కర్ణాటక క్యాడర్‌లో ఐఏఎస్ అధికారిగా పనిచేస్తూ రాజకీయాలలోకి వచ్చారు. ఎస్ఎం కృష్ణ కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయనకు రాజకీయ కార్యదర్శిగా పనిచేసిన జేడీ శీలం తన ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను 2004లో రాజ్యసభకు పంపించింది. అప్పటి యూపీయే ప్రభుత్వంలో ఆయన ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికలలో జనసేన పార్టీ గెలిచిన ఏకైక స్థానం రాజోలు. ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన రాజోలు నుంచి గెలిచిన రాపాక వరప్రసాద్ అనంతరం వైసీపీలో చేరిపోయారు. ప్రస్తుత ఎన్నికలలో జనసేన పార్టీ ఈ సీట్లో దేవ వరప్రసాద్‌కు టికెట్ కేటాయించింది. వరప్రసాద్‌ది రాజోలు నియోజకవర్గంలోని దిండి గ్రామం. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఆయన సివిల్ సప్లయ్స్ సెక్రటరీగా, కమిషనర్‌గా, లేబర్ కమిషనర్‌గా పనిచేశారు. మాజీ ఐఆర్ఎస్ అధికారులూ ఏపీ ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఐఆర్ఎఎస్ అధికారి ఆదిమూలపు సురేష్ కొండెపి నుంచి వైసీపీ తరపున మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానం చిత్తూరులో టీడీపీ ఐఆర్ఎస్ మాజీ అధికారి దగ్గుమళ్ల ప్రసాదరావును పోటీ చేయిస్తోంది. మరో విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి మెట్ట రామారావు విశాఖ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన తాను స్థాపించిన ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ నుంచి పోటీలో ఉన్నారు. 2019లో శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గంలో జనసేన తరఫున పోటీ చేసిన రామారావు అనంతరం ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ పేరిట రాజకీయ పార్టీ ఏర్పాటు చేశారు. ఆల్ తెలుగు ప్రజా పార్టీ పేరిట కొత్త పార్టీ పెట్టిన మరో ఐఆర్ఎస్ అధికారి కటికల శివభాగ్యరావు కూడా ఈ ఎన్నికలలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ వేశారు.

# కంచుకోటలో మళ్లీ పాగా వేసేనా?

తిరుపతి : ముక్కంటి సాక్షిగా శ్రీకాళహస్తి రాజకీయం కాక రేపుతోంది. నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు అధికార, విపక్ష పార్టీల అభ్యర్థుల సవాళ్లు, ప్రతిసవాళ్లతో పొలిటికల్ వార్ దుమ్మురేపుతోంది. ఎమ్మెల్యేగా ఐదేళ్ల అనుభవంతో ఒకరు.. ఐదు పర్యాయాలు నియోజకవర్గాన్ని ఏలిన కుటుంబం నుంచి మరొకరు ఈ ఎన్నికల్లో తలపడుతున్నారు. పవిత్ర స్వర్ణముఖి నది తీరాన వెలసిన ముక్కంటి క్షేత్రం శ్రీకాళహస్తి. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తిపై పట్టు కోసం పార్టీలు కుస్తీలు పడుతుంటాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట, తొట్టంబేడు మండలాలు ఉన్నాయి. ఇక్కడ రెడ్లదే రాజ్యం. బీసీ కేటగిరీలకు వచ్చే పల్లి రెడ్లు అధికంగా ఉంటారు. సముద్ర తీర ప్రాంతానికి దగ్గరగా ఉండే శ్రీకాళహస్తి ప్రాంతంలో పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడుతుంటాయి. వ్యవసాయం ఈ ప్రాంత ప్రజల ప్రధాన వృత్తి. అందుకే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న మిగిలిన నియోజకవర్గాలకన్నా శ్రీకాళహస్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కంచుకోట. గత పది ఎన్నికల్లో ఆరుసార్లు టీడీపీయే విజయం సాధించింది. రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ, ఓ సారి స్వతంత్ర అభ్యర్థి ఇక్కడి నుంచి గెలిచారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీ నేత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తొలిసారి విజయం దక్కించుకున్నారు. ఇక టీడీపీ తరపున బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. పలుమార్లు మంత్రిగానూ పనిచేసి జిల్లాలో తిరుగులేని నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. 2014 ఎన్నికల్లో ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచిన గోపాలకృష్ణారెడ్డి కొంతకాలం మంత్రిగానూ పనిచేశారు. ఆ తర్వాత అనారోగ్యం కారణంగా ఆయన మరణించడంతో గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి టీడీపీ ఇన్‌చార్జి బాధ్యతలు దక్కించుకున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి చేతిలో ఓడిన సుధీర్ రెడ్డి ఈ ఎన్నికల్లో మరోసారి తలపడుతున్నారు. గత ఎన్నికల్లో తొలిసారి గెలిచినా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలో బాగా పట్టు పెంచుకున్నారు. కోవిడ్ సమయంలో ఆయన చేసిన సేవలతో ప్రజల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. కరోనా సమయం నుంచి శ్రీకాళహస్తి వాసులను కంటికి రెప్పలా కాపాడానని, ఆ అభిమానంతోనే మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని మధుసూదన్ రెడ్డిలో ధీమా కనిపిస్తోంది. టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. కరోనా సమయంలో ఇతని చేష్టల వల్లే చాలామంది మరణించారని ఆరోపిస్తున్నారు సుధీర్‌రెడ్డి. ఈ ఐదేళ్లు నియోజకవర్గాన్ని దోపిడీ చేశారని, ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములు విక్రయించారని, అనేక పరిశ్రమలను బెదిరించి సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు సుధీర్ రెడ్డి.మొత్తానికి శ్రీకాళహస్తిలో ఇద్దరు అభ్యర్థుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇద్దరు నేతల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలతో శ్రీకాళహస్తి రాజకీయం హీట్‌పుట్టిస్తోంది. మొత్తం మీద ముక్కంటి ఇలాకాలో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. ఇక్కడ విజేత ఎవరన్నది ఆ శివునికే ఎరుక.

# గంట శ్రీనివాసరావు మార్క్ షాక్..

విశాఖపట్టణం : ఈ ఎన్నికల్లో ప్రత్యేకమైన నేతల్లో గంటా శ్రీనివాసరావు ఒకరు. ఆయన ఏ స్థాయిలో లాబీయింగ్ చేసి భీమిలి సీటును పొందారో అందరికీ తెలిసిన విషయమే. ఎప్పటికప్పుడు సీట్లు మార్చే గంటా శ్రీనివాసరావుకు ఈసారి టిక్కెట్ దొరకేనని అందరూ భావించారు. చేస్తే చీపురుపల్లి నుంచి చెయ్.. లేకుంటే టిక్కెట్ లేదని చంద్రబాబు తేల్చినట్లు వార్తలు వచ్చాయి. ఒకానొక దశలో గంటా వైసీపీలో చేరతారని కూడా ప్రచారం సాగింది. కానీ చివరి నిమిషంలో తాను ఆశించి, ఇష్టపడిన భీమిలి సీటును గంటా శ్రీనివాసరావు దక్కించుకున్నారు.అంతలా ఉంటుంది ఆయన మేనేజ్మెంట్. ఇప్పుడు భీమిలిలో గెలిచేందుకు అదే శక్తి యుక్తులను వినియోగిస్తున్నారు గంటా శ్రీనివాసరావు.ప్రస్తుతం భీమిలి నుంచి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు. అదే సమయంలో భీమిలి సీటును జనసేన ఆశించింది. ఈ నియోజకవర్గంలో జనసేన బలంగా కూడా ఉంది. గత ఎన్నికల్లో 20 వేలకు పైగా ఓట్లను సాధించింది. కూటమి కుదిరిన తర్వాత ఈ సీటు జనసేనకు కేటాయిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ వ్యూహాత్మకంగా గంటా శ్రీనివాసరావు ఈ సీటును దక్కించుకున్నారు. దీంతో టీడీపీ తోపాటు జనసేన శ్రేణులను కొంతవరకు గంటా తనవైపు తిప్పుకున్నారు. అయితే చాలామంది మాత్రం ఆ రెండు పార్టీల్లో అసంతృప్తికి గురయ్యారు. అటువంటివారు వైసిపి వైపు మొగ్గు చూపారు. అదే సమయంలో వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ పై సొంత పార్టీలోనే అసంతృప్తి ఉంది. అటువంటివారు గంటా వైపు వచ్చారు. కానీ తెలుగుదేశం పార్టీలో చేరిన వారి విషయంలో దక్కుతున్న ప్రచార ప్రాధాన్యత.. వైసీపీలో చేరిన వారి విషయంలో మాత్రం దక్కడం లేదు. ఇది వైసీపీకి తీరని లోటే.ప్రస్తుతం జగన్ బస్సు యాత్ర చేపడుతున్నారు. దీంతో ఎక్కడికక్కడే జనసేన, టిడిపి ల నుంచి పెద్ద ఎత్తున నాయకులు చేరుతున్నారు. అందులో భాగంగా భీమిలి నియోజకవర్గం నుంచి జనసేన నియోజకవర్గ స్థాయి నేతలు జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. కానీ ఈ వార్తకు అంత ప్రాధాన్యం దక్కలేదు. కానీ అదే సమయంలో గంటా శ్రీనివాసరావు తన మాస్టర్ బ్రెయిన్ ను ఉపయోగించారు. నియోజకవర్గంలోని ఓ సర్పంచ్ వైసీపీ నుంచి టిడిపిలో చేరగా.. ఒక కథను క్రియేట్ చేశారు. భీమిలి పర్యటనలో ఉండగా జగన్ కు వలస పోటు అంటూ.. స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, ఆయన సోదరుడు వైసీపీని వీడొద్దు అంటూ బతిమలాడుకున్నా.. స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరుతున్నారని పతాక శీర్షికన ఒక కథనం వచ్చింది. అదే సమయంలో నియోజకవర్గస్థాయి జనసేన నేతలు వైసీపీలో చేరినా ఆ వార్తకు ప్రాధాన్యం దక్కలేదు. ఒక విధంగా చెప్పాలంటే గంటా శ్రీనివాసరావు జగన్ కు షాక్ ఇచ్చినట్టే.

# బొండా... వయా దుర్గారావు...

విజయవాడ : జగన్ పై గులకరాయి కేసులో దుర్గారావును ఇరికించాలని చూశారా? తద్వారా బోండా ఉమా పై పట్టు బిగించాలని ప్రయత్నం చేశారా? అంటే ఈ కేసులో అరెస్ట్ అయిన దుర్గారావు అవుననే సమాధానం చెబుతున్నాడు. గత నాలుగు రోజులుగా పోలీస్ కస్టడీలో ఉన్న దుర్గారావు బయటపడ్డాడు. ఈ సందర్భంగా తనకు పోలీసుల నుంచి ఎదురైన పరిణామాలను వివరించాడు. సతీష్ ను భయపెట్టిన పోలీసులు రాయి వేసినట్లు చెప్పించారని.. అలాగే తనను కూడా భయపెట్టాలని చూశారని.. తాను తప్పు చేయకపోవడంతో గట్టిగా నిలబడ్డానని.. దీంతో ఏం చేయలేక పోలీసులు ఖాళీ పేపర్లపై సంతకాలు చేయించి విడిచి పెట్టారని దుర్గారావు చెబుతున్నాడు. దీంతో ఇది ఒక వైరల్ అంశంగా మారిపోయింది.కొద్దిరోజుల కిందట విజయవాడ బస్సు యాత్రలో ఉన్న జగన్ పై గులకరాయి దాడి జరిగిన సంగతి తెలిసిందే. సింగ్ నగర్ పాఠశాల సమీపంలో దూసుకొచ్చిన ఒక రాయి జగన్ ను గీసుకుంటూ వెళ్లి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రావుకు తగిలింది. అప్పటినుంచి రచ్చ నడుస్తూనే ఉంది. ముందుగా ఈ ఘటనను బాధ్యుడును చేస్తూసతీష్ అనే మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. అటు తరువాత ఆ కుర్రాడితో బోండా ఉమా అనుచరుడు, టిడిపి నేత వేముల దుర్గారావు చేయించాడని అనుమానిస్తూ అరెస్టు చేశారు.దీంతో బొండా ఉమా అరెస్ట్ తప్పదని ప్రచారం జరిగింది. అయితే అరెస్టు చేసిన నాలుగు రోజుల అనంతరం.. దుర్గారావును పోలీసులు వదిలేశారు. అయితే ఇదంతా ఒక పద్ధతి ప్రకారం జరిగిందని దుర్గారావు ఇప్పుడు చెబుతున్నాడు.నాలుగు రోజుల కిందట పోలీసులు దుర్గారావు అరెస్టు చేశారు. వన్ టౌన్ లోని సిసిఎస్ కు తరలించారు. రోడ్ షో లో ఉన్న జగన్ పై రాయి ఎందుకు వేసావ్ అని తొలుతా ప్రశ్నించారు. తరువాత ఎందుకు రాయి వేయించావంటూ గట్టిగానే అడిగారు. అయితే ఈ ఘటనతో తనకు సంబంధం లేదని.. తనకు సంబంధం ఉన్నట్లు రుజువులు చూపాలని గట్టిగానే తాను అడిగినట్లు దుర్గారావు చెబుతున్నాడు. దీనిపై పోలీస్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరింపు ధోరణితో మాట్లాడార ని.. పదేపదే బోండా ఉమా పేరును ప్రస్తావించారని దుర్గారావు చెబుతున్నాడు. బోండా ఉమా నీ వెనుక ఉండడంతో నువ్వే చేయించావట కదా అని పోలీసు ఉన్నతాధికారులు ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశాడు. నేను చేయనప్పుడు ఆయన నా వెనుక ఎందుకు ఉంటారని గట్టిగా సమాధానం ఇచ్చినట్లు కూడా చెప్పుకొస్తున్నాడు. అయితే చివరిగా దుర్గారావు తో ఖాళీ పేపర్లపై సంతకాలు తీసుకోవడంతో ఆందోళన చెందుతున్నాడు. అయితే దుర్గారావు అరెస్టు తర్వాత బోండా ఉమాను అదుపులోకి తీసుకుంటారని ప్రచారం జరిగింది. కానీ అటువంటిదేమీ జరగకుండానే దుర్గారావును విడిచిపెట్టడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇక్కడితో ఈ కేసు క్లోజ్ చేస్తారా? లేకుంటే అరెస్టులు ఉంటాయా? అన్నది తెలియాల్సి ఉంది.

# కూటమిలో గాజు గ్లాసు టెన్షన్

నెల్లూరు : ఏపీలో కూటమి పక్షాలకు షాక్. ఆ మూడు పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు సక్రమంగా జరిగే ఛాన్స్ కనిపించడం లేదు. గాజు గ్లాస్ గుర్తు విషయంలో జరుగుతున్న పరిణామాలే ఇందుకు కారణం. అసలు ఆ మూడు పార్టీల మధ్య పొత్తు కుదురుతుందని ఊహించలేదు. ఒకవేళ కుదిరినా సీట్ల సర్దుబాటు సక్రమంగా జరుగుతుందని ఆశించలేదు. కానీ వాటన్నింటిని అధిగమించి ఆ మూడు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి. సీట్లు సర్దుబాటు చేసుకున్నాయి. అయితే ఓట్ల బదలాయింపు విషయానికి వచ్చేసరికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. జనసేన గాజు గ్లాస్ గుర్తు.. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సైతం బరిలో ఉంటుంది. జనసేన పొత్తులో భాగంగా 21 సీట్లలో పోటీ చేస్తున్న చోట్ల ఆ పార్టీకే గాజు గ్లాసు గుర్తు ఉంటుంది. జనసేన పోటీచేయని చోట సైతం ఇండిపెండెంట్లకు ఆ గుర్తు వెళ్తుంది.గత ఎన్నికల్లో జనసేన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసింది. కానీ ఒక్కచోట మాత్రమే విజయం సాధించింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్లు దక్కకపోవడంతో.. జనసేన గుర్తును ఫ్రీ సింబల్ జాబితాలో చేర్చింది ఈసీ. ఈ లెక్క ప్రకారం జనసేన పోటీ చేయబోయే నియోజకవర్గాల్లో ఆ పార్టీకి ఆ గుర్తు కొనసాగుతుంది. పోటీ చేయని చోట్ల మాత్రం ఇండిపెండెంట్లుకు ఆ గుర్తు వెళ్తుంది. అయితే ప్రస్తుతం మూడు పార్టీల మధ్య పొత్తు ఉన్న నేపథ్యంలో ఇది ఇబ్బందికర పరిణామం. జనసేన 21 చోట్ల మాత్రమే పోటీ చేస్తోంది. మిగతా నియోజకవర్గాల్లో కచ్చితంగా వైసీపీ ఇండిపెండెంట్ లను పెట్టే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని ఆ పార్టీ అస్సలు వదులుకోదు. తిరుపతి ఉప ఎన్నికల సమయంలో సైతం జనసేన పోటీ చేయలేదు. అక్కడ ఇండిపెండెంట్ గాపోటీ చేసే వ్యక్తికి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. కనీసం ప్రచారం చేయకుండానే ఆ గుర్తుకు 2500 ఓట్లు దక్కాయి. అందుకే ఇప్పుడు జనసైనికులు ఆందోళన చెందుతున్నారు.కొద్దిరోజుల కిందట గాజు గ్లాస్ గుర్తు విషయంలో రగడ జరిగింది. ఫ్రీ సింబల్ జాబితాలో ఉన్న గాజు గ్లాస్ గుర్తును తమకే కేటాయించాలని జనసేన ఎలక్షన్ కమిషన్ ను కోరింది. ఎలక్షన్ కమిషన్ ఫ్రీ సింబల్ జాబితాలో ఉన్న గాజు గ్లాస్ గుర్తును జనసేన కేటాయించింది. అయితే ఆ గాజు గ్లాస్ గుర్తును తమకు కేటాయించాలని తామే ముందుగా కోరామని మరో పార్టీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే అంతకంటే ముందే జనసేన దరఖాస్తు చేసిందని చెబుతూ కీలక ధ్రువపత్రాలను ఈసి కోర్టుకు నివేదించడంతో.. గాజు గ్లాస్ గుర్తును తిరిగి జనసేనకు కేటాయిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. అయితే ఫ్రీ సింబల్ జాబితాలో ఉన్న గాజు గ్లాస్ గుర్తును.. శాశ్వతంగా తమకే కేటాయించాలని జనసేన కోరుతోంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్కు విన్నవించింది.

# టెట్ పరీక్షకు 2.34 లక్షల మంది



హైదరాబాద్ : తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2024కు దరఖాస్తు గడువు ఏప్రిల్ 20తో ముగిసిన సంగతి తెలిసిందే. దరఖాస్తు గడువు ముగిసే సమయానికి టెట్ పరీక్షల కోసం 2,83,441 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో పేపర్-1కి 99,210 మంది దరఖాస్తు చేసుకోగా.. పేపర్-2కి 1,84,231 మంది దరఖాస్తులు సమర్పించారు. సబ్జెక్టులవారీగా పరిశీలిస్తే.. పేపర్-2లో మ్యాథమెటిక్స్, సైన్స్‌కు 99,974 మంది దరఖాస్తు చేసుకోగా.. సోషల్ స్టడీస్‌కు 86,454 దరఖాస్తులు వచ్చాయి. పేపర్- 1కు ఆదిలాబాద్ జిల్లా నుంచి అత్యధికంగా 7,504 దరఖాస్తులు రాగా.. పేపర్-2కు సంబంధించి నల్గొండ జిల్లా నుంచి అత్యధికంగా 9,162మంది దరఖాస్తులు వచ్చాయి. వాస్తవానికి ఏప్రిల్ 10తో గడువు ముగియాల్సి ఉండగా.. ఏప్రిల్ 20 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. ఏప్రిల్ 9 సాయంత్రం నాటికి కేవలం టెట్‌కు 1,93,135 లక్షల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతంతో పోల్చితే దరఖాస్తులు భారీగా తగ్గడంతో ప్రభుత్వం గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గడువు పొడిగించడంతో 10 రోజుల్లో 90 వేల మంది అభ్యర్థులు అదనంగా దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తు గడువుతోపాటు దరఖాస్తుల సవరణ గడువు కూడా ఏప్రిల్ 20తో ముగిసింది. ఏప్రిల్ 11 నుంచి 20 వరకు దరఖాస్తులోని వివరాలను సవరించుకునేందుకు అవకాశం కల్పించగా.. పేపర్-1లో 6,626 మంది, పేపర్-2లో 11,428 మంది అభ్యర్థులు వివరాలను సరిచేసుకున్నారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను మే 15 నుంచి అందుబాటులో ఉంచనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష ఫలితాలను జూన్ 12న విడుదలచేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

పరీక్ష విధానం:

టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించనున్నారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు.

పరీక్షల్లో అర్హత మార్కులను 60 శాతం, బీసీలకు 50 శాతం, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 40 శాతంగా నిర్ణయించారు.

ూ ుఖ 2024: 'టెట్' అభ్యర్థులకు షాకిచ్చిన రేవంత్ సర్కార్, ఫీజులు భారీగా పెంపు- సమగ్ర నోటిఫికేషన్ విడుదల చేసిన విద్యాశాఖ

ముఖ్యమైన తేదీలు..

హాల్‌టికెట్ల డౌన్‌లోడ్: 15.05.2024 నుంచి.

టెట్-2024 పరీక్ష తేదీలు: 20.05.2024 - 03.06.2024.

పరీక్ష సమయం: ఉదయం 9 గం. - 11.30 గం. వరకు, మధ్యాహ్నం 2 గం.- సాయంత్రం 4.30 వరకు.

టెట్-2024 ఫలితాల వెల్లడి: 12.06.2024.

జూన్ 20 వరకు డీఎస్సీ దరఖాస్తుకు అవకాశం..

తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ-2024 నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4న ప్రారంభమైంది. డీఎస్సీకి ముందు టెట్ నిర్వహణ తప్పనిసరి అని కోర్టు ఆదేశించడంతో ఏప్రిల్ 2తో ముగియాల్సిన గడువును జూన్ 20 వరకు పొడిగించింది. ఇఖ జులై 17 నుంచి 31 వరకు టీఎస్ డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అయితే డీఎస్సీకి కూడా ఇప్పటి వరకూ పెద్దగా దరఖాస్తులు రాలేదు. పోస్టులు పెరిగినా కొత్తగా వచ్చిన దరఖాస్తులు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీని ప్రకటించింది. దీనికి కొత్తగా 37,700 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ కోసం 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరు మళ్ళీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. దీంతో మొత్తం దరఖాస్తుల సంఖ్య 2.14 లక్షల మంది వరకు దరఖాస్తులు సమర్పించారు.

# ఇప్పటివరకు అవినీతి మరక పడలేదు

అనకాపల్లి : పరవాడ స్తానిక ఏకోనో హోటలో ఉమ్మడి బీజేపీ టీడీపీ జనసేన అభ్యర్థి పంచికర్ల రమేష్ విలేకరులతో మీడియా సమావేశం నిర్వహించారు. పెందుర్తి నుంచి 2009 లో నన్ను ప్రజారాజ్యం తరపున మొదటి సారి ఎమ్మెల్యే గా నిలిపిన పెందుర్తినీ నేను ఇప్పటకీ మర్చి పోలేదని ఇప్పుడు మళ్లీ ఇదే పెందుర్తి నుంచి బిజెపి టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం మళ్ళీ పెందుర్తి నుంచి అవకాశం వచ్చిందని పెందుర్తి నియోజకవర్గంలో ప్రజలు చాలా గొప్ప వాళ్ళ. తెలివైన వాళ్ళు .విద్యావంతులు ఉన్న ప్రాంతమని. నాకు పెందుర్తి నుంచి మరొకసారి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే 2009 నుంచి 2014 వరకు పెందుర్తి నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశానో దానికి మించి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తో కలిసి. పెందుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. రాజకీయంలోకి వచ్చినప్పటి నుంచి నా ఆస్తులు అమ్ముకొని నా వ్యాపారాలు నష్ట పోయ్ రాజకీయాలు చేశాను తప్ప. రాజకీయాల్లోకి వచ్చి రూపాయి పోగుచేసుకుని ఉద్దేశం తనది కాదని. ప్రజలకు మంచి చేద్దామని ఉద్దేశంతోనే రాజకీయాలకు వచ్చినట్లుగా విలేకరుల సమావేశంలో తెలిపారు. నా మీద నమ్మకం ఉంచి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పెందుర్తి నుంచి నాకు మళ్ళీ ఎమ్మెల్యే పోటీ చేసే అవకాశం కల్పించినందుకు పవన్ కళ్యాణ్ కు రుణపడి ఉంటాను అని పెందుర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి పవన్ కళ్యాణ్ కి గిఫ్ట్ గా ఇస్తానని అన్నారు. తాడి గ్రామం తరలింపుతో పాటు ఎన్టిపిసి హిందూజా పవర్ ప్లాంట్లో స్థానికులకు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా అడుగులు వేస్తానని ఎన్టిపిసి హిందూజా పవర్ ప్లాంట్ కి నడిచే బొగ్గు లారీల, ఫ్లేయాస్ లారీల రాకపోకలను అరికడతానని. దీనివలన స్థానికంగా ఉన్నటువంటి ప్రజలు వాహనదారులు రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వాటిని కట్టడి చేస్తానని చెప్పారు. తాను తన రాజకీయ జీవితంలో ఎవరు పైన ఎటువంటి రాజకీయ విమర్శలు చేసే మనసు నాది కాదని. ప్రజలకు మంచి చేద్దామని ఉద్దేశంతోనే రాజకీయాలకు వచ్చానే తప్ప. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తను జేబులు నింపుకునే పని ఏనాడు చేయలేదని. తన పైన ఇప్పటివరకు ఎటువంటి రాజకీయ మరక పడలేదని. నేను ఎక్కడ పని చేసిన ఆ నియోజకవర్గ ప్రజలు బాగుపడాలని ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చాను తప్ప మరో ఉద్దేశం కాదని. అదే నా రాజకీయ జీవితంలో ఇప్పటివరకు రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలిచినా ఎటువంటి అవినీతి మరక తన తనపై పడకపోవడానికి కారణం అన్నారు. నియోజకవర్గంలో కొంతమంది వ్యక్తులు. రాజకీయ నాయకులు తన మీద బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని. పంచకర్ల రమేష్ బాబు అనే వ్యక్తి లోకల్ కాదు నాన్ లోకల్ అని. అతనికి ఓటు ఎలా వేస్తారు అని కొంతమంది తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండపడ్డారు. నా వ్యాపారాలు ఆస్తులు ఇల్లు అన్ని విశాఖపట్నంలోనే ఉన్నాయని. వాళ్లకి తెలుసా అని అన్నారు.

రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమేనని. కానీ అధికార పక్షానికి చెందిన కొంతమంది నాయకులు మరీ ఇంతలా దిగజారి తనమీద తప్పుడు ఆరోపణలు చేసే విధంగా దిగజారుతారా అని నేను అనుకోలేదని అన్నారు. ఈసారి పెందుర్తి నియోజకవర్గంలో జనసేన తరఫున గెలుపు నాదేనని మెజార్టీ ఎంత అన్నది. అధికార పక్ష నాయకులు ఆలోచించుకోవాలని ఎద్దేవ చేశారు.


# తోటకు దక్కని ఊరట

విజయవాడ : వైఎస్ఆర్‌సీపీ మండపేట అభ్యర్థి తోట త్రిమూర్తులుకు హైకోర్టులో ఊరట లభించలేదు. విశాఖలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు విధించిన శిక్షపై స్టే విధించాలంటూ ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్ పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. శిక్షపైస్టే ఇవ్వడానికి నిరాకరించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మే ఒకటో తేదీకి వాయిదా వేశారు. 28 ఏళ్ల కిందట దళిత యువకులకు శిరోముండనం చేయించిన కేసులో ఆయన్ను దోషిగా తేలుస్తూ విశాఖలోని ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక ప్రత్యేక కోర్టు మంగళవారం ఏప్రిల్ 16న తీర్పు ఇచ్చింది. తర్వాత శిక్షను నెల రోజులువాయిదా వేస్తూ.. బెయిల్ మంజూరు చేసింది. నామినేషన్ల గడువు మరో మూడు రోజుల్లో ముగియనుంది. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో శిక్ష పడిన వారి నామినేషన్ చెల్లుబాటు అవుతుందా లేదా అన్నదానిపై అనేక రకాల చర్చలు జరుగుతున్నాయి. మామూలుగా అయితే రెండేళ్లు జైలు శిక్ష పడితే పోటీ చేయడానికి అర్హత ఉండదు. కానీ ఇక్కడ పద్దెనిమిది నెలలు మాత్రమే జైలుశిక్ష పడింది. కానీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు కావడంతో ఆయనకు పోటీ చేయడానికి అర్హత ఉండదని చెబుతున్నారు. పైగా శిక్షపై స్టే లభించకపోతే ఆయన జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ అంశంపై సీఎం జగన్ పార్టీ నేతలతో ఇప్పటికే చర్చించారు. తోట త్రిమూర్తులు అభ్యర్థిత్వాన్ని మార్చి అక్కడ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ను నిలబెడితే ఎలా ఉంటుందని పరిశీలిస్తున్నారు. గత ఎన్నికల్లో సుభాష్ చంద్రబోస్ పోటీ చేశారు. ఒక వేళ తోట త్రిమూర్తుల్ని కంటిన్యూ చేయిస్తే దళిత ఓట్లపై ఎఫెక్ట్ పడుతుందని భావిస్తున్నారుట. ఈ వ్యవహారంపై టీడీపీ నుంచి విమర్శలు తీవ్రమయ్యాయి. తోటను పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు కొన్ని దళిత సంఘాలు కూడా ఆగ్రహంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల దళితుల ఓట్లనే టార్గెట్ చేశారు. వైసీపీకి చెందిన పలువురు దళిత నేతల్ని పార్టీలో చేర్చుకుని టిక్కెట్లు ఇచ్చారు. వైఎస్ఆర్‌సీపికి దళితులు ప్రధాన మద్దతుదారులుగా ఉన్నారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన అనేక పరిణామాలు దళితుల్ని దూరం చేశాయన్న అభిప్రాయం ఉంది. ఈ క్రమంలో శిరోముండనం కేసులో దోషి తేలిన వ్యక్తినీ సమర్థిస్తూ టిక్కెట్ ఇస్తే మొదటికే మోసం వస్తుందని ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పటికే దళితుడైన తన మాజీ డ్రైవర్ ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు వైసీపీలో ప్రాధాన్యం లభిస్తోంది. సస్పెండ్ చేసినట్లుగా ప్రకటన చేశారు కానీ.. ఆయన పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రంపచోడవరం, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో గెలుపు బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ప్రాధాన్యంపై ఇప్పటికే దళితుల్లో అసంతృపత్తి ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో తోట త్రిమూర్తుల్ని కూడా ప్రోత్సహిస్తే ఇంకా ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంని చెబుతున్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఒక సారి టిక్కెట్ ప్రకటించిన తర్వాత వెనక్కి తగ్గరని.. అభ్యర్థి మార్చరని.. తోట త్రిమూర్తులు వర్గం నమ్మకంతో ఉంది. శిక్షపై స్టే లభించలేదు కాబట్టి.. ఏం చేస్తారన్నది కీలకంగా మారింది.

# ఛత్తీస్ ఘడ్ టూ వేములవాడ

కరీంనగర్ : ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలో గంజాయి కలకలం సృష్టిస్తుంది. గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు. చత్తీస్ గడ్ నుంచి వేములవాడకు అక్రమంగా గంజాయి తరలించే ముఠాకు చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో అరెస్టు అయిన ముఠా వివరాలు వెల్లడించారు. వేములవాడ కు చెందిన వికాస్ కుమార్, అనుపమ్ దాస్, నరేందర్ ఛత్తీస్గఢ్ నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సమూలంగా గంజాయిని నిర్మూలించేం దుకు యుద్ధం ప్రకటించాలని కోరారుగంజాయి విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేశామని చెప్పారు. గత ఏడాది 79 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఇప్పటికే సస్పెక్టెడ్ షీట్ కూడా ఓపెన్ చేశామని ఎస్పీ చెప్పారు. గంజాయి విక్రరయించి ఇదివరకు పట్టుబడ్డ వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు రహస్యంగా గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయించే వారు ఎక్కడున్నా తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్పి కోరారు.

# రేవంత్ ముందు బిగ్ టాస్క్



హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాలు మరోసారి హాట్ హాట్ గా సాగుతున్నాయి. గతేడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విక్టరీని అందుకుంది కాంగ్రెస్. దీంతో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. తెలంగాణలో తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? బలమైన శక్తిగా తయారయ్యే పనిలో పడింది. అయితే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలిచి తిరుగులేని శక్తిగా నిలవాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానేఈ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డి. కీలకంగా మారారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థా?నాల్లో విజయం సాధించింది. మేజిక్ ఫిగర్ దాటి దగ్గరగా ఉండటంతో రేవంత్ సర్కార్ కొనసాగింపుపై అనేక అభిప్రాయాలు, విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రాబోయే పరిస్థితులను ముందుగానే అంచనా వేసిన కాంగ్రెస్.. ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపింది. గతంలో పార్టీని వీడిన కీలక నేతలను తిరిగి రప్పించటంలో సక్సెస్ కావటంతో పాటు?. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కూడా గురి పెట్టింది. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలకు కండువా కప్పేసింది. మరికొందరూ కూడా లైన్ లో ఉన్నారంటూ?. సీఎంతో సహా ముఖ్య నేతలు చెబుతున్నారు. మరో వైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనతో టచ్ లో ఉన్నారంటూ ఇటీవలే కేసీఆర్ చేసిన వ్యాఖ్యలతో మరింత అప్రమత మైంది కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అతిపెద్ద సవాల్ గా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆయన అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారు. ఫలితంగా ఆయనకు సీఎం పీఠాన్ని ఇచ్చింది కాంగ్రెస్. అయితే ఎంపీ ఎన్నికల్లోనూ మెజార్టీ సీట్లలో గెలిచి సత్తా చాటాలని భావిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన కీలకంగా పని చేశారు. మెజార్టీ స్థానాల్లో ఆయన సూచించిన వారికే స్థానాలు దక్కాయి. దీంతో ఆయా అభ్యర్థుల గెలుపు బాధ్యతలు కూడా ఓ రకంగా రేవంత్ రెడ్డే తీసుకున్నట్లు అయింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన పలువురు నేతలను తీసుకోవటమే కాకుండా? ఎంపీ టికెట్లు కూడా ఇచ్చారు. దీంతో ఆయా స్థానాల్లో విజయం రేవంత్ రెడ్డికి అతిపెద్ద సవాల్ గా మారిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా..ప్రస్తుతం అధికారంలో ఉండటంతో ఈ ఎన్నికల్లో 12కిపైగా స్థానాలను ఆశిస్తోంది కాంగ్రెస్. అయితే చాలాచోట్ల త్రిముఖ పోరు కనిపిస్తోంది. విజయం అంతా సులభంగా వచ్చేలా కనిపించటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వైపు బీజేపీ బలమైన పోటీదారుడిగా ఉండటంతో పాటు కేసీఆర్‌కూడా జనాల్లోకి వెళ్తున్నారు. మోదీ మ్యానియాతో మెజార్టీ సీట్లను కొట్టాలని కమలదళం చూస్తుం డగా... మెరుగైన స్థానాలను గెలిచి ప్రధాన పార్టీలకు సవాల్ విసరాలని బీఆర్ఎస్ చూస్తోంది. రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ స్థానాల్లో హైదరాబాద్ మినహా మిగతా స్థానాల్లో పోటీ ఆసక్తికరంగా మారింది. ఇందులో రెండు మూడు చోట్ల కాంగ్రెస్ కు వన్ సైడ్ గా ఉన్నప్పటికీ? మిగతా స్థానాల్లో విజయం కోసం గట్టిగా కష్టపడాల్సిన అవసరం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓ రకంగా రేవంత్ రెడ్డికి సవాల్ గా మారాయనే చెప్పొచ్చు. మెజార్టీ సీట్లలో పార్టీని గెలిచి? అధినాయకత్వం వద్ద రేవంత్ రెడ్డి మరోసారి సక్సెస్ను కొడతారా లేదా అనేది టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారింది?!


# రాష్ట్రంలో నీతిమాలిన చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

మంగళగిరి : నాడైనా, నేడైనా బొటనవేలు తెగనరుక్కుంది దళిత గిరిజనులే అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడారు. జగన్ అధికార పాఠాన్ని అధిష్టించినప్పటి నుంచి అంతా అరాచకమే. రాష్ట్రంలో అనేక నీతిమాలిన చర్యలు జరుగుతున్నాయి. అనేక అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి. అనేకమంది అమాయక బిడ్డలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైస్కూల్ విద్యార్థులు అనేక మంది గంజాయి బారిన పడుతున్నారు. 15 సంవత్సరాల పిల్లలు గంజాయి, సారాయి తాగడానికి అలవాటుపడుతున్నారు. వారిలో ముఖ్యంగా దళిత బిడ్డలే అధికం. జగన్ దళతుల చేతనే గంజాయి అమ్మిస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయి. పోలీసులు ఈ అరాచకాలను అదుపు చేయాలనుకుంటే చేయొచ్చు. జగన్మోహన్ రెడ్డి వారిని చేయనివ్వడంలేదు. ఒక దళిత వర్గానికి చెందిన మహిళ ఎందుకు వేలు కోసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది?. నా దళత బిడ్డలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తున్నాను. న్యాయం జరగలేదని ఢిల్లీ వెళ్లి శ్రీలక్ష్మి గగ్గోలు పెట్టాల్సి వచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రంలో దళిత బిడ్డలు అన్యాయమైపోతున్నారు. గంజాయి, సారాయి తాగి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. క్రిమినల్స్ గా మారుతున్నారు. న్యాయం జరగకపోవడంతో దళితురాలు శ్రీలక్ష్మి ఢిల్లీ వెళ్లి బొటన వేలు నరుక్కున్నదంటే ఈ ప్రభుత్వం సిగ్గుపడాలి. ఏ మొహం పెట్టుకొని ఓట్లడుగుతారు? మళ్లీ వేధింపులకు గురి కావడానికి మిమ్మల్ని ముఖ్యమంత్రిని చేయాలా? ఏకలవ్యుడి బొటన వేలు తెగ్గొట్టారు, నేడు బొటన వేలు నరుక్కున్న శ్రీలక్ష్మి కూడా దళితురాలే. ఇటువంటి పరిస్థితులు దళితులకే ఎందుకు వస్తాయి? దళిత సామాజిక వర్గాన్ని, పేదరికాన్ని ఒక అలుసుగా తీసుకుంటున్నారు. గుంటూరు స్వర్ణభారతి నగర్ బాగుంది, ప్రశాంతంగా ఉందని గుండెలపై చేయి వేసుకొని చెప్పగలరా? స్వర్ణభారతి నగర్ తో పాటు రాష్ట్రంలో గంజాయి, లిక్కర్ యదేచ్ఛగా దొరుకుతోంది. ఆడపిల్లల్ని ఇష్టమొచ్చినట్లు అల్లరి పట్టిస్తున్నారు. దళిత అమ్మాయిలు రోడ్లపై తిరగాలంటే భయపడుతున్నారు. దళితులు తమ ఆడబిడ్డలను బయటికి పంపాలంటే భయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితులున్నాయని పోలీసులకు ఫిర్యాదు చేసినా, గగ్గోలు పెట్టినా ఫలితంలేదు. స్థానిక వైసీపీ నాయకురాలు పిల్లి మేరీ ఎంతటి ఘనాపాటో ఈ సంఘటనలను బట్టి అర్థమౌతోంది. పిల్లి మేరీ గుంటూరు స్వర్ణభారతి నగర్ ని శాసిస్తోంది. ఈమె అసాంఘిక శక్తులకు నీడనిస్తున్నట్లు తెలిసింది. ఆమె కనుసన్నల్లో వ్యవస్థలు నడుస్తున్నాయంటే ఎంత సిగ్గుచేటు, ఎంత దుర్మార్గం? శాంతిభద్రతలను కాపాడటానికి, సమాజాన్ని ఉద్ధరించటానికి ఉన్నారా? లేక అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఉన్నారా? సారా మత్తులో ముంచటానికి, గంజాయి తాగించడానికి కాదు జగన్ రెడ్డికి అధికారమిచ్చింది. దళిత బిడ్డలకు స్వచ్ఛగా తిరిగే హక్కు లేదా? మనం ఆధునిక సమాజంలో ఉన్నామా? ఆటవిక సమాజంలో ఉన్నామా? ఆటవిక సమాజానికి మారుపేరు జగన్ రెడ్డి ఈ ఐదేళ్ల పాలన. కాదంటారా? ఈ విషయంపై చర్చకు రాగలరా? కోపూరి శ్రీలక్ష్మి ఢిల్లీ పుర వీధుల్లో బొటన వేలు నరుక్కుంది జగన్ పరిపాలన ఎలా సాగుతోందో కళ్లు తెరిపించడానికే వేలు నరుక్కున్నానంటోంది. జగన్ మళ్లీ శ్రీలక్ష్మి బొటన వేలు అతికించగలరా? రాష్ట్రంలో ఐదేళ్లు ప్రజాస్వామ్య పాలన నడవలేదు, ఆటవిక పాలన నడుస్తోంది. రాక్షస పాలన నడుస్తోంది. రాజ్యాంగబద్ధమైన పాలన అందించాల్సిన జగన్మోహన్ రెడ్డి రాజారెడ్డి పాలన అందిస్తున్నారు. నిబద్ధత కలిగిన పోలీసులు రాష్ట్రంలో అనేకమంది వున్నారు. వీరు బాధపడుతున్నారు. కూడా ఏమి ఈ పరిపాలన అని ఈసడించుకుంటున్నారు. కొద్ది మంది మాత్రం జగన్ మోచేతి నీరు తాగుతున్నారు. ఆటవిక సామ్రాజ్యం.. నేను రాజకీయం కోసం ఆమెను సంప్రదించలేదు, సాటి కులస్థురాలిగా సంప్రదించాను. తెలుగుదేశం పార్టీకి లబ్ధి చేకూర్చాలని సంప్రదించలేదు. సజాజం కళ్లు తెరవాలి. ప్రశ్నించడం నా జన్మ హక్కు. అధైర్యపడొద్దని అన్నారు. కోపూరి లక్ష్మి మాట్లాడుతూ మా నాన్న నామాల కృష్ణమూర్తి మంచి పేరు గలవారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వ్యక్తి. పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రభుత్వంతో ఎంతో పోరాడారు. అంటరానితనాన్ని నిర్మూలించడంలో ఎంతో కృషి చేశారు. ప్రశ్నించడం నా హక్కు క కొడతారా కొట్టండి, దొంగ కేసులు పెడతారా పెట్టండి, ప్రశ్నించడం ఆపను. మానవ హక్కుల సంఘానికి చెప్పినా చర్యలు లేవు. ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇలా చేశాను. దుర్మార్గపు పాలన. నేను వేలు తెగ్గోసుకుని శరీరానికి కలిగిన బాధ కన్నా రాష్ట్రంలో మహిళలు పడుతున్న అవస్థల బాధ ఎక్కువ. ఎంతమంది అభాసుపాలౌతున్నారు. దెబ్బలు తింటున్నారు. అన్యాయమౌతున్నారు, దెబ్బలు తింటున్నారు. మానభంగానికి గురౌతున్నారు. నా ప్రాంతంలో పత్తిపాడు, స్వర్ణభారతి నగర్ లో ఆడపిల్లలకు చాలా అన్యాయం జరుగుతోంది. మైనర్ బాలికలకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంత కాదు. గంజాయి ఏరులై పారుతోంది. గంజాయి అమ్మే వారిని పట్టుకోకుండా, తాగేవాళ్లని పట్టుకుంటున్నారు. రౌడీలతో బెదిరిస్తున్నారు. దొంగ డి ఫారాలు బయటికి వస్తున్నాయి.

# వరంగల్ ఎయిర్ పోర్టు... సర్వే కు అంతా రెడీ

వరంగల్ : వరంగల్ ప్రాంతీయ విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఎట్టకేలకు ముందడుగు పడింది. ప్రాథమిక భూ సర్వే కోసం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) కసరత్తు ప్రారంభించింది. కొన్నాళ్లుగా విమానాశ్రయ ఏర్పాటుపై కదలిక లేకపోవడంతో.. నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో ఏఏఐ కసరత్తు ప్రారంభిస్తుండడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం అదనపు భూమి కేటాయించడంతో ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించిన హెలికాప్టర్లు కూడా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించాయి. రాష్ట్రంలో ఆరు చోట్ల ప్రాంతీయ విమానాశ్రయాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రాన్ని కూడా కోరింది. మామునూరు(వరంగల్), ఆదిలాబాద్, బసంత్ నగర్(పెద్దపల్లి), జక్రాన్‌పల్లి (నిజామాబాద్), కొత్తగూడెం, గుడిబండ(మహబూబ్‌నగర్) లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మేరకు 2019లో ఏఏఐ ప్రాథమిక అధ్యయనం నిర్వహించి 6 చోట్ల నిర్మాణాలకు సుముఖత వ్యక్తం చేసింది. అనంతరం ఇది కాగితాలకే పరిమితమైంది. వరంగల్ విమానాశ్రయాన్ని తొలుత చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి.. ఈ మేరకు కేంద్రానికి తెలియజేసింది. ప్రస్తుతం వరంగల్ ఎయిర్ స్ట్రిప్ పరిధిలో 706 ఎకరాలు ఉన్నాయి. ప్రాంతీయ విమానాశ్రయంగా తొలిదశ అభివృద్ధికి కనీసం 400 ఎకరాలు కావాలని ఏఏఐ పేర్కొంది. అందులో భాగంగానే 253 ఎకరాలు కేటాయిస్తూ గతేడాది ఆగస్టు 10న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్‌లోని జీఎంఆర్ విమానాశ్రయంతో పాటు రక్షణ శాఖ నుంచి కూడా అనుమతి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దశాబ్దాల కిందటే వరంగల్‌లో ఎయిర్ ఫీల్డ్ ను నిర్మించారు. అత్యవసర పరిస్థితుల్లో, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అథారిటీ పైలెట్ల శిక్షణకు దీన్ని వినియోగిస్తున్నారు. తాజాగా ప్రధాని పర్యటన సందర్భంగా ఆ ఎయిర్ ఫీల్డునే అధికారులు ఉపయోగించారు. దీన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తే మరింత ఉపయక్తంగా ఉంటుదని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు చర్యలు చేపడుతోంది. ఇది శంషాబాద్‌లోని జీఎంఆర్ విమానాశ్రయానికి 145 కిలో మీటర్ల దూరంలో ఉంది. విజయవాడ సమీపంలోని గన్నవరానికి 200, నాగ్‌పూర్‌కు 357, విశాఖపట్నానికి 385 కిలో మీటర్ల దూరంలో ఉంది. జీఎంఆర్ ఎయిర్‌పోర్టు నిర్మాణం సందర్భంగా 150 కిలో మీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం అభివృద్ధి చేయకూడదన్న నిబంధన ఉంది. దీంతో వరంగల్ విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి జీఎంఆర్ అనుమతి తప్పనిసరి అయింది. వరంగల్‌లో విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన నిర్ణయం కేసీఆర్ సర్కార్‌ది. దీనిపై రేవంత్ సర్కారు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. భూ కేటాయింపునకు సంబంధించిన ఉత్తర్వులు నేపథ్యంలో ఏఏఐ ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేపట్టింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు సమాచారం కూడా లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దీనిపై ఎలా వ్యవహరిస్తుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. విమానాశ్రయం అభివృద్ధి చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.750 కోట్ల వరకు చెల్లించాల్సి ఉన్నట్టు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల తరువాత దీనిపై స్పష్టత వస్తుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.



## లుక్కే కాదు రేటు కూడా టాప్ లేపేస్తుంది..!

సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ వరుస సినిమాలతో దూసుకెళ్తుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాల కన్నా అమ్మడికి ఛాలెంజింగ్ రోల్స్ లో చేయడమే చాలా ఇష్టంగా అనిపిస్తుంది. కెరీర్ లో తనని నిలబెట్టిన ప్రతి సినిమాలో కీర్తి తన బెస్ట్ పర్ఫార్మెన్స్ తో మెప్పించింది. మహానటి సినిమాతో నేషనల్ అవార్డు సైతం అందుకున్న కీర్తి సురేష్ ప్రతి సినిమాకు తన మొదటి సినిమాలానే కష్టపడుతుంది. తెలుగు, తమిళంలో స్టార్ హీరోల సరసన నటిస్తున్న కీర్తి సురేష్ ప్రయోగాలకు కూడా పెద్ద పీట వేస్తుంది.ఇక ఈ మధ్యనే బాలీవుడ్ ఆడియన్స్ కు కూడా తన టాలెంట్ చూపించాలని అక్కడ అడుగు పెట్టిన కీర్తి సురేష్ అక్కడ కూడా రాణించాలని చూస్తుంది. సినిమాలే కాదు సినిమాల గ్యాప్ లో కీర్తి సురేష్ ఫోటో షూట్స్ తో కూడా ఆడియన్స్ ను అలరిస్తుంది. లేటెస్ట్ గా కీర్తి సురేష్ శారీ లుక్ లో సర్ ప్రైజ్ చేసింది. స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు వెడ్డింగ్ రిసెప్షన్ లో కీర్తి సురేష్ శారీలో కనిపించింది. ఆ తర్వాత అదే శారీ లుక్ తో కొన్ని ఫోటో షూట్స్ చేసింది. డిజైనర్ శారీగా కనిపిస్తుండగా అందులో కీర్తి సురేష్ ఎంతో ముద్దొస్తుంది. అంతేకాదు ఈ శారీ ధర కూడా ఇదే అంటూ సోషల్ మీడియాలో ఒక న్యూస్ హడావిడి చేస్తుంది. శంకర్ కూతురు వెడ్డింగ్ రిసెప్షన్ లో కీర్తి సురేష్ కట్టుకున్న శారీ అక్షరాల 2,99,000 రూపాయలని టాక్. అంటే 3 లక్షల రూపాయల ఖరీదైన శారీలో కీర్తి సురేష్ దర్శనమిచ్చింది. తాను ఎంత పెద్ద హీరోయిన్ అయినా కూడా అమ్మాయే కాబట్టి శారీలు, బ్యూటీ కేర్ ల మీద ఎక్కువ ఖర్చు పెట్టేస్తున్నారు. ఇక అమ్మడి సినిమాల విషయానికి వస్తే తమిళంలో 3 సినిమాలు చేస్తున్న కీర్తి సురేష్ తెలుగులో రెండు సినిమాలకు నటించేందుకు గాను చర్చలు జరుగుతున్నాయి.



## ప్రేమలు హీరోయిన్ బిజీ అనేస్తుందట..!

మలయాళంలో ప్రేమలు సినిమాతో సౌత్ సెన్సేషన్ గా మారిన బ్యూటీ మమితా బైజు. మలయాళ పరిశ్రమకు ఏడేళ్ల క్రితం పరిచయమైన మమితా అక్కడ 14 సినిమాల దాకా నటించినా రాని క్రేజ్ ఇమేజ్ ప్రేమలు సినిమాతో వచ్చింది. మలయాళంలో సూపర్ హిట్ అయిన ప్రేమలు సినిమాను తెలుగు, తమిళ భాషల్లో కూడా రిలీజ్ చేశారు. మలయాళంలో వచ్చిన ఈ లవ్ స్టోరీ మూవీని తెలుగు ఆడియన్స్ కూడా విపరీతంగా అభిమానించారు. ప్రేమలు సినిమా రిలీజ్ తర్వాత ఎక్కడ చూసినా మమితా బైజు కనిపిస్తుంది. అంతగా ఆడియన్స్ మనసులు గెలిచిన మమితా కు తెలుగు నుంచి కూడా క్రేజీ ఆఫర్లు వస్తున్నాయి. మలయాళ భామలకు తెలుగు ఆఫర్లు అంటే లక్కీగా ఫీల్ అవుతారు. అక్కడ హీరోయిన్స్ కు తెలుగులో నటించాలనే ఆసక్తి ఉంటుంది. ప్రేమలు రిలీజ్ తర్వాత తెలుగు యూత్ లో మమితాకు ఏర్పడిన ఈ క్రేజ్ చూసి ఒక బడా నిర్మాత ఆమెను తన నెక్స్ట్ సినిమాలో హీరోయిన్ గా తీసుకోవాలని అనుకున్నారట. మమితా బైజుని కలిసి కథా చర్చలు జరిపారట. అయితే ప్రేమలు బ్యూటీ మాత్రం తాను మలయాళంలో చాలా బిజీ అని అనేస్తుందట. ప్రేమలు ఊహించిన దాని కన్నా ఎక్కువ హిట్ అవ్వడం వల్ల ప్రేమలు బజ్ ని కొనసాగించేందుకు ప్రేమలు 2 సినిమా రెడీ చేస్తున్నారు. ప్రేమలు 2 కోసం మమితా డేట్స్ ఇచ్చేసింది. మరోపక్క తన నెక్స్ట్ సినిమా కూడా మలయాళంలోనే కమిట్ అయ్యిందట మమితా బైజు. ఈ గ్యాప్ లో తెలుగు నిర్మాత ఆఫర్ ఇచ్చినా అమ్మడు కాదనాల్సి వచ్చిందట. ప్రేమలు కోసం తెలుగు ప్రమోషన్స్ లో పాల్గొన్న మమితా ఇక్కడ ఛాన్స్ వస్తే వదిలి పెట్టే ప్రసక్తే లేదని చెప్పింది. అయితే ఇప్పుడు కూడా డేట్స్ అడ్జెస్ట్ చేయలేకనే టాలీవుడ్ ఆఫర్ ను హోల్డ్ లో పెట్టిందట. ఒకవేళ డేట్స్ అడ్జెస్ట్ అయితే మాత్రం తెలుగు ఎంట్రీకి రెడీ అనేస్తుంది అమ్మడు. తెలుగులో ఇప్పటికే విజయ్ దేవరకొండ గౌతం తిన్ననూరి సినిమా కోసం మమితాను సంప్రదించారన్న టాక్ ఉంది. మమితా తెలుగు స్ట్రైట్ సినిమాలు చేస్తే మాత్రం అమ్మడికి ఇప్పుడున్న క్రేజ్ కన్నా ఎక్కువ వస్తుంది. టాలీవుడ్ ఎంట్రీ గ్రాండ్ గా ఇవ్వాలని ఫిక్స్ అయిన మమితా ప్రస్తుతం మలయాళంలో కమిటైన సినిమాలు పూర్తి చేశాక తెలుగు ఆఫర్ల గురించి ఆలోచిస్తుందని తెలుస్తుంది.

## సర్ కి టాలీవుడ్ పై ఎంత అభిమానమో..!

కోలీవుడ్ స్టార్స్ చాలా మంది తమ సినిమాలను తెలుగు లో డబ్ చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. అరవ హీరోల్లో చాలా మందికి తెలుగు సినిమా లు చేయాలని రిక్వెస్ట్ వచ్చినా కూడా పట్టించుకోరు. కానీ స్టార్ హీరో ధనుష్ మాత్రం బ్యాక్ టు బ్యాక్ తెలుగు సినిమాలు చేస్తున్నాడు. తమిళ సినిమాలతో పాటు ఇప్పటికే హిందీ మరియు ఇంగ్లీష్ సినిమాలు చేసిన ధనుష్ ఇప్పుడు తెలుగు సినిమాలు చేస్తున్నాడు. ఇప్పటికే సర్ సినిమా తో



వచ్చిన ధనుష్ ప్రస్తుతం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. కుబేరా సినిమా తర్వాత ధనుష్ మరో తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. శర్వానంద్ హీరోగా శ్రీకారం అనే సినిమాను రూపొందించిన దర్శకుడు కిషోర్ బి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో ధనుష్ ఒక సినిమాను చేసేందుకు సైన్ చేశాడు. ప్రస్తుతం ఆ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. దర్శకుడు కిషోర్ చెప్పిన లైన్ కు ఇంప్రెస్ అయిన హీరో ధనుష్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందట. దిల్ రాజు ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించబోతున్నాడు. తెలుగు తో పాటు అదే సమయంలో తమిళంలో కూడా ఈ సినిమాను రూపొందించబోతున్నారు. ద్వి భాష సినిమాలను ధనుష్ చేసుకుంటూ ఇతర హీరోలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఒక వైపు తెలుగు రాష్ట్రాల్లో తన బిజినెస్ ను పెంచుకోవడం తో పాటు మరో వైపు తమిళంలో కూడా ప్రతి సినిమా తో మినిమం వసూళ్లు దక్కించుకుంటున్నాడు. దిల్ రాజు బ్యానర్ లో ధనుష్ సినిమా అవ్వడంతో తెలుగు ప్రేక్షకుల్లో విపరీతమైన బజ్ క్రియేట్ అవ్వడం ఖాయం. మరి ఆ స్థాయిలో దర్శకుడు కిషోర్ సినిమాను రూపొందిస్తాడా అనేది చూడాలి.

## సలార్ లో ఆమె 'గేమ్ చేంజర్'...!

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుని పాన్ ఇండియా రేంజ్ లో వసూళ్ల వర్షం కురిపించింది. సలార్ సూపర్ హిట్ నేపథ్యంలో సలార్ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే సలార్ 2 వర్క్ షురూ అయ్యిందని యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. సలార్ 1 తో పోల్చితే సలార్ 2 రెట్టింపు యాక్షన్ తో పాటు, ఎమోషన్స్ తో కూడుకున్నదిగా ఉండబోతుందట. సలార్ 2 పై ఉన్న అంచనాల నేపథ్యంలో రెగ్యులర్ గా సినిమా గురించి ప్రచారం జరుగుతూనే ఉంది. సలార్ 2 గురించి ఎన్నో పుకార్లు సోషల్ మీడియాలో షికార్లు చేస్తున్నాయి. తాజాగా మరోసారి సలార్ 2 హీరోయిన్ గురించిన



పుకారు ఒకటి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సలార్ లో శృతి హాసన్ కనిపించిన విషయం తెల్సిందే. సలార్ 2 లో కూడా ఆమె పాత్ర ఉండబోతుంది. శృతి తో పాటు మరో హీరోయిన్ కూడా సలార్ 2 లో కనిపించబోతుందట. సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ అనుసారం సలార్ 2 లో మరో హీరోయిన్ రోల్ కి గాను గేమ్ చేంజర్ హీరోయిన్ కియారా అద్వానీని దర్శకుడు పరిశీలిస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే సినిమాకు సంబంధించి కియారా ఓకే చెప్పడం జరిగిందని కూడా వార్తలు వస్తున్నాయి. రామ్ చరణ్ కి జోడీగా గేమ్ చేంజర్ సినిమాలో నటిస్తున్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ మరో వైపు హిందీలో కూడా వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఇలాంటి సమయంలో కియారా అద్వానీకి సలార్ 2 లో ఛాన్స్ రావడం, అందుకు ఓకే చెప్పడం అనే వార్తలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

## గాళ్స్ గ్యాంగ్‌తో కపూర్ లేడీ రచ్చ


నటవారసులంతా సౌత్ పై కన్నేశారని, అక్కడ వారంతా బాగా రాణిస్తున్నారని, అందుకే తాను కూడా సౌత్ సినిమాల్లో నటించాలని ముందుకు వచ్చానని తెలిపింది ఆకాంక్ష రాంజన్ కపూర్. అనన్య పాండే, జాన్వీ కపూర్, ఆలియాభట్



లాంటి భామలు బాలీవుడ్ లో నటించి, అటుపై తెలుగు చిత్రసీమలోను అడుగుపెట్టారు. తన క్లోజ్ ఫ్రెండ్ ఆలియా భట్ ఆర్.ఆర్.ఆర్ లో నటించింది. తెలుగు సినీపరిశ్రమలో మంచి పేరు తెచ్చుకుంది. తన సలహా మేరకు ఇంతకుముందు ఆకాంక్ష ఓ తెలుగు సినిమాకి సంతకం చేసానని తెలిపింది. సందీప్ కిషన్ సరసన మాయా వన్ అనే చిత్రంలో నటించింది. ఆకాంక్ష 2020 నెట్‌ఫ్లిక్స్ ఇండియా చిత్రం గిల్టీతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత 2021 వెబ్ సిరీస్ రే .. 2022 నెట్‌ఫ్లిక్స్ ఇండియా చిత్రం మోనికా ఓ మై డార్లింగ్‌లో నటించింది. 2017 చిత్రం మాయవన్ సీక్వెల్ లోను నటించింది. గత మూడు సంవత్సరాలలో ఆకాంక్ష రాంజన్ కపూర్ జీవితం ఏమైనా మారిందా? అని ప్రశ్నించగా.. ఒక విధంగా, ఏమీ లేదు అని తెలిపింది. నా స్నేహితులు, కలలు, ఆశలు, ఆకాంక్షలు, కృషి అలాగే ఉంటాయి. కాబట్టి, ఆ కోణంలో ఏమీ మారలేదు. కానీ నా కెరీర్‌లో ఇంత పెద్ద మైలురాళ్ళు ఉన్నాయి. అయితే నా లైఫ్ లో ప్రతిదీ మారిపోయింది. నేను చివరకు ఎప్పుడూ కలలుగన్న జీవితాన్ని గడుపుతున్నాను. నేను కూడా పెద్ద తెరపై అరంగేట్రం చేయడం ఆశ్చర్యపరిచింది అని తెలిపింది. మరోవైపు ఆకాంక్ష రాంజన్ కి సోషల్ మీడియాల్లోను ఫాలోయింగ్ పెరుగుతోంది. నటించింది తక్కువ సినిమాల్లో అయినా తనకు ఆన్ లైన్ మాధ్యమాల్లో అనుచరులు అమాంతం పెరిగారు. వారి కోసం నిరంతరం ఆకాంక్ష ఏదో ఒక స్పెషల్ ట్రీట్ ని ప్లాన్ చేస్తూనే ఉంది. తాజాగా తన గాళ్స్ గ్యాంగ్ తో చిలౌట్ చేసిన ఫోటోలను షేర్ చేసింది. ప్రస్తుతం ఇవన్నీ వైరల్ గా మారుతున్నాయి. మళ్లీ వీధుల్లోకి తిరిగి వచ్చాను...అంటూ గాళ్స్ గ్యాంగ్ తో రచ్చ చేస్తున్న ఫోటోలను ఆకాంక్ష షేర్ చేసింది.

## జెర్సీ 2.. నాని ఏమన్నాడంటే..

నాని కెరీర్ లో ఎన్ని బాక్సాఫీస్ హిట్ సినిమాలు ఉన్నా కూడా అందులో ఓ వర్గం ప్రేక్షకులకు ఎక్కువగా నచ్చే ఎమోషనల్ మూవీ జెర్సీ అని చెప్పవచ్చు. ఈ సినిమాకు ఒక సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ అయితే ఉంది. నానిలోని సరికొత్త నటుడిని ఈ సినిమా తెరపై ఆవిష్కరించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వచ్చిన ఈ స్పోర్ట్స్ డ్రామా హిందీలో కూడా రీమేక్ అయిన విషయం తెలిసిందే. అయితే బాక్సాఫీస్ వద్ద మాత్రం అనుకున్నంత స్థాయిలో ఈ సినిమా సక్సెస్ కాలేకపోయింది. ముఖ్యంగా బాలీవుడ్ లో అయితే దారుణంగా డిజాస్టర్ అయింది. ఇక ఫలితం ఎలా ఉన్నా కూడా నాని కెరియర్ లో అది ఒక బెస్ట్ సినిమా అని




చెప్పవచ్చు. ఇక అలాంటి సినిమాకు సీక్వెల్ చేస్తే కూడా బాగుంటుంది అనే కామెంట్లు చాలాసార్లు వచ్చాయి. ఆ విషయంపై ఇటీవల ఫ్యాన్స్ డైరెక్ట్ గా నానినే అడిగారు. కానీ.. అల్లరి నరేష్ నటించిన ఆ ఒక్కటి అడక్కు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నాని పాల్గొన్న విషయం తెలిసిందే. ఇక అందులో నాని మాట్లాడుతూ ఉండగా ఫ్యాన్స్ అందరూ కూడా జెర్సీ 2 ఎప్పుడు అంటూ గట్టిగా అరిచేశారు. ఇక నాని మాత్రం ఎవరు ఊహించని విధంగా సమాధానం ఇచ్చాడు. అందులో నేను లేనుగా.. అయిపోయింది! ఇప్పుడు ఎవరితో చేసుకుంటారో చేసుకోండి.. అని సరదాగా నవ్వుతూ సమాధానం ఇచ్చాడు. నిజంగా నాని చెప్పిన పాయింట్ కూడా కరెక్టే. అందులో అర్జున్ పాత్రలో నాని కనిపించాడు. ఆ క్యారెక్టర్ క్లైమాక్స్ లో చనిపోతుంది. క్రికెట్ ఆడితే చనిపోతావు అని తెలిసిన కూడా కొడుకు దృష్టిలో హీరో అవ్వడం కోసం మళ్ళీ క్రికెట్ బాట పడతాడు. ఇక అతను ఆ క్యారెక్టర్ లో కనిపించిన విధానం ఆడియన్స్ కు ఎంతగానో కనెక్ట్ అయింది. అయితే ఆ తర్వాత కొడుకు తండ్రి జీవితం గురించి చెబుతుండగా సినిమా ఎండ్ అవుతుంది. కాబట్టి మళ్ళీ సీక్వెల్ అంటే కథలో నాని ఏ విధంగా కనిపిస్తాడు అనేది అసలు ప్రశ్న. దర్శకుడు కూడా జెర్సీ సీక్వెల్ అనే అంశంపై పెద్దగా క్లారిటీ ఇచ్చింది లేదు. మరి ఫ్యాన్స్ కోరుకుంటున్నట్లు కొత్త తరహా కథతో ఏమైనా సర్ ప్రైజ్ చేస్తారో లేదో చూడాలి. ప్రస్తుతం అయితే దర్శకుడు గౌతమ్ విజయ్ దేవరకొండ తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.



## గంగోత్రి పాప కిల్లర్ లుక్.. నెవ్వర్ బిఫోర్!

గంగోత్రి సినిమాలో చైల్డ్ యాక్టర్ గా నటించిన పిల్లికళ్ల చిన్నారిని అంత ఈజీగా ఎవరూ మరిచిపోరు. ప్రస్తుతం ఆ చిన్నారి హీరోయిన్ గా టాలీవుడ్ లో బిజీ అయ్యేలా అడుగులు వేస్తోంది. ఈమె అసలు పేరు కావ్య కళ్యాణ్ రామ్. మాసూద అనే హర్రర్ మూవీతో హీరోయిన్ గా సక్సెస్ కొట్టి లక్కీ గర్ల్ అనిపించుకుంది. తరువాత బలగం మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ని ఖాతాలో వేసుకుంది. ఆమె చేస్తున్న సినిమాలు వరసగా సూపర్ హిట్ కావడంతో టాలీవుడ్ దర్శక, నిర్మాతల ఫోకస్ కావ్య కళ్యాణ్ రామ్ మీద పడింది. బలగం తర్వాత ఉస్తాద్ అనే సినిమాలో శ్రీసింహకి జోడీగా నటించింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. ప్రస్తుతం ఈమె హీరోయిన్ గా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయంట. ఓ చెలియా అంటూ ఒక ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ తో కూడా ఆకట్టుకుంది. కావ్య కళ్యాణ్ రామ్ సినిమాలకు ఈ మధ్య గ్యాప్ ఇచ్చినా కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. ఈ బ్యూటీకి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఎక్కువగానే ఉంది. క్యూట్ లుక్స్ తో బొబ్లీగా ఉండే కావ్యని ఇన్ స్టాగ్రామ్ లో 3.61 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. తాజాగా కావ్య కళ్యాణ్ రామ్ ఇన్ స్టాగ్రామ్ లో ఓ గ్లామరస్ ఫోటోషూట్ షేర్ చేసింది. స్లీవ్ లెస్ లాంగ్ ఫ్రాక్ ధరించింది. ఇందలో నడుము అందాలు కనిపించేలా అదిరిపోయే భంగిమలతో పోజులు ఇచ్చింది. ఈ స్టిల్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ లో చాలా ఘాటుగా గా ఉన్నారంటూ నెటిజన్లు ఇన్ స్టాగ్రామ్ లో కామెంట్స్ చేస్తున్నారు. ఎక్స్ ప్రెషన్ అద్భుతంగా ఉందంటూ కిల్లర్ లుక్స్ అని పలువురు పాజిటివ్ గా ప్రశంసిస్తున్నారు. అలాగే ఆమె నుంచి హీరోయిన్ గా నెక్స్ట్ రాబోయే సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ అమ్మడు గతంలో అల్లు అర్జున్ పక్కన హీరోయిన్ గా చేయాలనుందనే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. అలాంటి స్టార్ తో జతకట్టే అవకాశం కావ్యకి వస్తే కచ్చితం స్టార్ హీరోయిన్ గా మారిపోవడం పక్కా. ఇక మొన్నటి వరకు కాస్త బబ్లీ గా కనిపించిన కావ్య తాజాగా షేర్ చేసిన పిక్స్ లో కాస్త స్లిమ్ అయినట్లు కనిపిస్తోంది.



## తెలుగమ్మాయి.. మైండ్ బ్లాకే!

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతో మంది తెలుగు భామలు అలరిస్తున్న విషయం తెలిసిందే. అందులో వైజాగ్ బ్యూటీ జ్ఞానేశ్వరి కాండ్రేగుల ఒకరు. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఈ బ్యూటీ.. షార్ట్ ఫిల్మ్ లతో సూపర్ క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ఎన్నో చిత్రాల్లో మంచి పాత్రలు పోషించింది. యాంకర్ ప్రదీప్ పెళ్లి చూపులు షోతో ఫుల్ ఫేమస్ అయింది. ఆ షో టైటిల్ ను గెలుచుకుంది. పెళ్లి చూపులు షో.. జ్ఞానేశ్వరికి మంచి ఫేమ్ తెచ్చిపెట్టింది. ఆ తర్వాత వరుసగా ఆఫర్లు అందుకుంది. హీరోయిన్ గా మిస్టర్ అండ్ మిస్ మూవీ చేసింది. నీ జతగా, మాయలో, చక్రవ్యూహం వంటి పలు చిత్రాల్లో కనిపించింది. మంత్ ఆఫ్ మధు మూవీలో కీలక పాత్రలో అలరించింది. నాగచైతన్య దూత వెబ్ సిరీస్ లో యాక్టింగ్ తో ఆకట్టుకుంది. ప్రస్తుతం జ్ఞానేశ్వరి కాండ్రేగుల కొన్ని సినిమాలతో పాటు వెబ్ సిరీసుల్లో నటిస్తోంది. సినిమాలు, వెబ్ సిరీసులతో ఎంత బిజీగా ఉన్నా.. జ్ఞానేశ్వరి సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలను షేర్ చేసుకుంటోంది. ఫాలోయింగ్ ను ఓ రేంజ్ లో పెంచుకుంటోంది. గ్లామరస్ ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేస్తుంటోంది. బికినీతో పాటు పొట్టి డ్రెస్సుల్లో ఫోటోలు దిగి కుర్రకారు మతులు పోగుడుతుంటోంది. గ్లామర్ డోస్ పెంచేసి మరీ అందాలను ఆరబోస్తుంటోంది. తాజాగా కొత్త ఫోటోలతో నెట్టింట హీట్ పెంచింది జ్ఞానేశ్వరి. ప్రస్తుతం వెకేషన్ లో ఉన్న ఈ బ్యూటీ.. ఆరెంజ్ కలర్ టూ పీస్ బికినీ ధరించి మైండ్ బ్లాక్ చేస్తోంది. బ్లాక్ గ్లాసెస్ పెట్టుకుని నవ్వుతోనే మాయ చేస్తోందీ అమ్మడు. "నేను సూర్యాస్తమయాలను ఇష్టపడుతున్నాను కానీ నేను సూర్య రశ్మి గురించి మాట్లాడాలనుకుంటున్నాను!" అంటూ ఇంట్రెస్టింగ్ గా క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. జ్ఞానేశ్వరి పిక్స్ కు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. బికినీలో బ్యూటీ అదుర్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అమ్మడి గ్లామర్ షోకు ఫిదా అయిపోతున్నామని చెబుతున్నారు. థైస్ షోకు అల్లాడిపోతున్నామని అంటున్నారు. ఎవరైనా జ్ఞానేశ్వరి గ్లామరస్ పోజులకు ఫ్లాట్ అవ్వకుండా ఉంటారా అని ప్రశ్నిస్తున్నారు. మరి జ్ఞానేశ్వరి ఫ్యూచర్ లో టాలీవుడ్ లో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.

## కెసిఆర్ రాష్ట్రాన్ని పదేళ్లపాటు అభివృద్ధి చేస్తే రేవంత్ రెడ్డి

# వందరోజుల అబద్ధాల పాలన చేస్తోండు

**-దేశంలో బడాబాయ్ మోడీ రాష్ట్రంలో చోటాభై రేవంత్ రెడ్డి**

**-దొంగల మైసమ్మ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించిన కేటీఆర్**



శామీర్ పేట, ఏప్రిల్ 24 (ప్రజా కలం) : కెసిఆర్ రాష్ట్రాన్ని పదేళ్లపాటు అభివృద్ధి చేస్తే రేవంత్ రెడ్డి 100 రోజుల అబద్ధాలు పాలన చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బుధవారం శామీర్ పేట మండలం దొంగల మైసమ్మ చౌరస్తాలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వలస పక్షులకు ఓట్లు వేస్తే గెలిచిన తర్వాత కనిపించకుండా పోతారన్నారు. దేశంలో బడాబాయ్ మోడీ అని, రాష్ట్రంలో చోటాబాయ్ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. దేవుళ్ళ పేరుతో అబద్ధాలు చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న బిజెపిని ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో తొక్కుతామని చెప్పారు. మోడీ, రేవంత్ లు ఇద్దరు పెద్ద మోనగాళ్ళని, ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. గడిచిన పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఏమి చేసిందని, ఓట్లు వేసి ఎలా గెలిపిస్తారని ఆయన ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హైదరాబాద్లో 36 ఫ్లైఓవర్లను నిర్మించి పూర్తి చేయగా, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉప్పల్ అంబర్ పేట లో రెండే రెండు ఫ్లైఓవర్లను మంజూరు చేసి వాటిని పూర్తి చేయలేక నత్తనడకన నడిపిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి గద్దెనెక్కి చేసిన పచ్చి మోసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడకు వెళితే అక్కడ రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని మోసాలకు పాల్పడుతున్నట్లు ఆయన మండిపడ్డారు. ఒక్కసారి మోసపోతే మోసం చేసిన వాడిదే తప్పు, రెండోసారి మోసపోతే మోసపోయిన వాడిది తప్పు అవుతుందని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజలంతా కేసీఆర్ ని గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాదులో ప్రజలంతా బీఆర్ఎస్ కే పట్టం కట్టారని, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. శ్రీరాముని తో మనకు ఎలాంటి పంచాయతీ లేదని, శ్రీరాముడు లంగాలు, దొంగలను గెలిపించమని చెప్పరని ఆయన అన్నారు. దేశంలో మోడీ అక్షింతలు పంపిస్తే, కేసీఆర్ తినడానికి బియ్యం పంపించారని తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రజలు కష్టాలు తెలిసిన నాయకుడని, మీరందరూ ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యుడిగా నన్ను మీరందరూ ఆశీర్వదించి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, వివేక్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, సురభి వానిదేవి, దయానంద్ గుప్తా, బి ఆర్ ఎస్ నాయకులు జహంగిర్, భాస్కర్ యాదవ్, నంది కంటి శ్రీధర్, మేయర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్కట్ పల్లిలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

వలిగొండ ఏప్రిల్ 25 ప్రజా కలం: మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలోని



ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హానీస్ అహ్మద్, ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాస్, స్వప్న, కిష్టయ్య, గీతారెడ్డి, సంతోష, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పైళ్ల మల్లారెడ్డి వర్ధంతి

వలిగొండ ఏప్రిల్ 25 ప్రజాకలం: మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు స్వర్గీయ పైళ్ల మల్లారెడ్డి 18 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం



నాయకులు ఆయన చిత్ర పటానికి పులమాల వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లారెడ్డి పేద ప్రజలకు, గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాల రాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, పైళ్ల సంధ్యారాణి, ఉపేందర్ రెడ్డి, తుర్కపల్లి సురేందర్, కొండే కిష్టయ్య, కవిడే సురేష్, వెంకట్ నారసింహ రెడ్డి, ముత్యాలు, గర్దాసు నర్సింహా, వేముల నాగరాజు, రాదారపు మల్లేశం, పాండు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే


వలిగొండ ఏప్రిల్ 25 ప్రజాకలం: మండల పరిధిలోని రెడ్లరేపాక, నాగారం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో



విద్యార్థులకు అసైన్మెంట్ యాక్టివిటీస్ ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులను అందించి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, తల్లులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడీ సూపర్వైజర్, దనమ్మ, అంగన్వాడి టీచర్లు దుబ్బ ప్రేమలత, వసంత, స్వప్న , అనురాధా, ఆయాలు బుచ్చమ్మ, రేణుక, తల్లులు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

వలిగొండ ఏప్రిల్ 25 ప్రజాకలం: మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన బండారు చంద్రయ్య ఇటీవల అనారోగ్యానికి గురై బుధవారం మృతి



చెందడంతో వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ ఆదినేత ఎలిమినేటి జాంగా రెడ్డి సౌజన్యంతో 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసారు. అలాగే మండల పరిధిలోని అరుర్ గ్రామానికి చెందిన ఎర్ర మచ్చగిరి విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో వారి అంత్యక్రియల ఖర్చుల నిమ్మిత్తం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిట రేవంత్ రెడ్డి 5000 ఆర్థిక సాయం అందజేశారు.

## బ్యాంక్ ఉద్యోగి అనిల్ అరెస్ట్




**- పలు సెక్షన్ల కింద కేసు నమోదు**

**- కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించిన పోలీసులు.**

వలిగొండ ఏప్రిల్ 25 ప్రజాకలం: మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్ లో క్యాషియర్ గా పనిచేస్తూ బ్యాంక్ నుండి 15 లక్షల 50 వేల రూపాయలతో ఉ ఒడాయించిన కేసులో క్యాషియర్ కాలేరు అనిల్ కుమార్ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మహేందర్ లాల్ బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనానికి అలవాటు పడి బ్యాంక్ నుంచి కాజేసిన రూపాయాలతో పాటు మొత్తం 37 లక్షల 63 వేల రూపాయలను ఆన్లైన్ బెట్టింగ్లో పెట్టినట్లు పోలీస్ విచారణలో తెలిందని, నిందితుని పై ఐసీసీ 420,406,409 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా



శామీర్ పేట, ఏప్రిల్ 24 (ప్రజా కలం) : గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మాజీ సర్పంచ్ రామరాజు యాదవ్ సేవలందించారని పలువురు నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రం శామీర్ పేట లో ఆయన కుమారుడు, మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్ నివాసంలో రామరాజు యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా 16వ వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు విచ్చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామానికి మాజీ సర్పంచ్ ఎనలేని సేవలు అందించారని తెలిపారు. రామరాజు యాదవ్ రెండు పర్యాయాలు సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. శామీర్ పేట పెద్దమ్మ కాలనీ ఇళ్ల స్థలాలు అందజేయడానికి ఎంతగానో పాటుపడి ఆనాటి మంత్రి దేవేందర్ గౌడ్ చేతిలో మీదుగా పేదలకు పట్టాలను అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. గ్రామానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సాయిబాబు, వివిధ పార్టీల నాయకులు ముజీబుద్దిన్, వైఎస్ గౌడ్, అశోక్, ఆనంద్ గౌడ్, మైసయ్య, నరేష్ గౌడ్, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్, నరసింహారెడ్డి, అఫ్జల్ ఖాన్, రవీందర్, భాస్కర్ గౌడ్, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్ యాదవ్, కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన -కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి.



సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 24. ప్రజా కలం. సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు చెలివేరు నరసింహ– పద్మ దంపతుల ఏకైక పుత్రిక మానస్వి ( శిరీష)– ప్రవీణ్ కుమార్ దంపతుల వివాహ మహోత్స వానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, రాత్తి పెళ్లి యాదయ్య, ప్రజా జ్యోతి రిపోర్టర్ చిలువేరు వీరేశం, నవ తెలంగాణ రిపోర్టర్ చిలువేరు అంజయ్య, రాచకొండ రమేష్ బాబు, ఉప్పల వెంకటేష్, చిలువేరు కృష్ణ, చిలువేరు శీను, శెట్టి కోటప్ప, బద్దుల యాదగిరి, చిలువేరు అంజయ్య , సోమయ్య, వెంకటేష్, నరసింహ, చిలు వేరు సైదులు, రవేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్కెమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 24, (ప్రజా కలం)** రెండు రోజుల క్రితం మృత్యువుతో పోరాడి అమరుడైన స్వర్గీయ ఉస్కెమూరి బాలకృష్ణ నివాసమునకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు.

స్వర్గీయం బాలకృష్ణ తండ్రిగారైన నిరంజన్ గారి రోధన వర్ణాతీతం, సంవత్సర క్రితం భార్యని కోల్పోయి పుట్టెడ దుఃఖంతో ఉన్న నిరంజన్ కు ఉన్న ఒక్క కొడుకును కూడా మృత్యువాత పట్టటం, బోరున కన్నీరు కారుస్తున్న ఆయనను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఓదార్చి గుండెను రాయి చేసుకుని గట్టిగా, ధైర్యంగా ఉండాలని మరింత బాధ్యత పెరిగినది అని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

## తృతీయ సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

శామీర్ పేట, ఏప్రిల్ 24 (ప్రజా కలం) : మండల కేంద్రం శామీర్ పేట పరిధిలోని మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో తృతీయ సంవత్సరం పూర్తి చేసుకున్న



విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. బుధవారం శామీర్ పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మూడవ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. తృతీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రిన్సిపాల్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రాత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

శామీర్ పేట, ఏప్రిల్ 24 (ప్రజా కలం) : శ్రీ పెద్దమ్మ తల్లి ఆలం వద్ద ఘనంగా అన్నదానం చేశారు. బుధవారం శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా కు చెందిన కీ. శే. నల్లి రాజమ్మ జ్ఞాపకార్థం భర్త జానకిరామ్, కుమారుడు రమేష్ , కోడలు శ్రీవిద్య, మనవడు యోగేంద్ర, మనమరాలు యోగితలు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.





## ఆర్కేపురంలో బీజేపీ శ్రేణులు ప్రచారం

### ఇంటి ఇంటి ప్రచారంలో కేవీఆర్ సతీమణి సంగీతారెడ్డి కొండాను ఆశీర్వదించాలన్న అందెల

**మహేశ్వరం, ఏప్రిల్ 24, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ లో బీజేపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మేజార్టీ ఇవ్వాలని



ఆయన సతీమణి సంగీతారెడ్డి ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ లో కేవీఆర్ గెలుపు ఖాయమైందన్నారు. బీజేపీకి కంచుకోటగా ఉన్న ఆర్కేపురం డివిజన్ మరోసారి ఆశీర్వాదించాలని గడప గడపకు ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్ట ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముంతా రాములు, సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొట్టం వెంకటేష్ మహిళా మోర్చా నాయకురాళ్లు కరుణ, శిల్పారెడ్డి, సుమ, షకీరా సహా పలువురు బీజేపీ, బీజేవైఎం సహా మహిళా మోర్చా నాయకురాళ్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ప్రచార కమిటీ మెంబెర్ ఏనుగు జంగారెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 24, (ప్రజా కలం)**


చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యం పని చేయాలని కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ప్రచార కమిటీ మెంబెర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. కందుకూరు మండల కేంద్రం లో పార్టీ ఆఫీస్ మాజీ అధ్యక్షుడు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ప్రచార కమిటీ మెంబెర్ ఏనుగు జంగారెడ్డి,



హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఆందరి లక్ష్యం రంజిత్ రెడ్డి గెలుపు చెవెళ్ల నియేజక వర్గం లో వారిని ఆఖండ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ గారిని ప్రదాన మంత్రి గా చుద్దాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రచార కమిటీ మెంబర్ సరికొండ మల్లేష్ వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబెర్ సులేమాన్, జనరల్ సెక్రటరీ బొక్క భూపాల్ రెడ్డి, మండల్ కో –ఆర్డినేటర్ మొహ్మద్ అఫ్జల్ బేగ్, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్, ముదిరాజ్, విస్లావత్ ఆంజనేయులు, అందుగుల సత్యనారాయణ, కత్తుల వెంకటేష్, తల్లోజు వినోద్ చారి సయ్యద్ అజీజ్,వెంకట్రామ్ రెడ్డి, సరికొండ పాండు, మొయినొద్దీన్ గంగవరం మల్లయ్య, వరికుప్పల బాబు, విగ్నేశ్వర్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, పాండు గౌడ్, దేవేందర్ రెడ్డి, నేచ్య నాయక్, బలరాం, సంజీవరెడ్డి, శ్రీను నాయక్, రాకేష్ గౌడ్,సరికొండ జగన్, రాంరెడ్డి,అరిగేశెట్టి నర్సింహా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ద్వితీయ బ్రహ్మోత్సవాలు

### వింజమూరు రామాంజనేయులు ఆదిత్య శర్మ






**మహేశ్వరం, ఏప్రిల్ 24, (ప్రజా కలం)**


కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ద్వితీయ బ్రహ్మోత్సవాలు జరుపుటకు దైవజ్ఞులు పండితులు శ్రీ వింజమూరు రామాంజనేయులు ఆదిత్య శర్మ మేడిపల్లి రాఘవేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా శ్రీ పోలు దిరేందర్ రెడ్డి దంపతులు వెలుగూరి శ్రీనివాస్ గారి దంపతులు సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. స్వామివారి ఊరేగింపు కార్యక్రమం గ్రామం సుఖశాంతులతో ఉండాలని ఆటపాటలతో భజన కీర్తనలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది .

# మరి ఇంత నిర్లక్ష్యమా?

- అధికారులు వచ్చి సీజ్ చేసిన పనులు ఎలా జరుగుతున్నాయి
- నోటీసులు ఇచ్చాం అని చేతులు దులుపుకుంటున్న అధికారులు
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- ఇంత జరుగుతున్న రెవెన్యూ సిబ్బంది మౌనం
- చర్యలు తీసుకునేందుకు వెనుకడుగు పంచాయతీ అధికారులు
- గ్రామస్తులు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారే లేరా...
- అనుమతులు లేకున్నా పనులు ఎలా జరుగుతున్నాయి







**శంషాబాద్ ఏప్రిల్ 24, (ప్రజా కలం)**

రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల కేంద్రం చౌదరిగూడ,నర్కుడలో గ్రామంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ఇదేచ్ఛగా షెడ్డు నిర్మాణం జరుగుతున్న రెవిన్యూ సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నర్కుడ గ్రామస్తులు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అరోపిస్తున్నారు. ఇటీవల అధికారులు వచ్చి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్నారు కానీ మళ్లీ పనులు ఎలా జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక ఎమ్మార్వో, ఆర్.ఐ ,నర్కుడ గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు. గ్రామ కార్యదర్శిని సంప్రదించగా చర్యలు తీసుకుంటున్నామని సమాధానం ఇచ్చారు. కానీ అక్కడ మాత్రం పని జరుగుతుంది. అది ఎలా సాధ్యమవుతుంది అధికారులకే తెలియాలి ఎలాంటి పర్మిషన్ లేకున్నా భారీగా పెద్ద ఎత్తున మూడు షెడ్ల నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి షెడ్ల నిర్మాణాలు పూర్తి కావస్తున్న అధికారులు కనీసం అక్కడ తుంగి చూసే పరిస్థితి లేకపోవడం సూచనీయం తక్షణవే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అక్కడ జరుగుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. అధికారులు అంటే అంత నిర్లక్ష్యమా అధికారుల ఆదేశాలు ఎందుకు పాటించడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అక్రమంగా నిర్మించిన షేడ్ లను పూర్తిగా తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## డ్రైనేజ్ సమస్యకు మోక్షం ఎప్పుడు...?

### డ్రైనేజ్ సమస్యకు ట్రంప్ లైన్ ద్వారా శాశ్వత పరిష్కారం చేయాలి

### -బాలాపూర్ గ్రామ ప్రజలు



**మహేశ్వరం, ఏప్రిల్ 24, (ప్రజా కలం)**
మహేశ్వరం నియోజకవర్గం

బాలాపూర్ మండల కేంద్రం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామం 16వ వార్డు కొత్తపేట్ వెళ్లే రహదారిలో వారం రోజులుగా డ్రైనేజ్ పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాధుడే లేదని వాపోతున్న బస్తీ వాసులు డ్రైనేజ్ సమస్య కారణంగా దుర్వాసన దోమల బెడద విపరీతంగా ఉందని ఆరోపిస్తున్నారు. అలాగే గుంతలు ఏర్పడడంతో ప్రమాదాలకు గురి అవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ఈ డ్రైనేజ్ సమస్యకు ట్రంప్ లైన్ ద్వారా శాశ్వత పరిష్కారం



చూపించాలని అలాగే రోడ్లకు మరమ్మతులు చేసి స్పీడ్ బ్రేకర్లు వేయించాలని స్థానికులు కోరుతున్నారు.

## చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి


### -వందలాది మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరిక

### -మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి -పీసీసీ ప్రతినిది దేపా భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం ఏప్రిల్ 24, (ప్రజా కలం)**

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని గెలిపించాలని మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పీసీసీ ప్రతినిది దేపా భాస్కర్ రెడ్డి అన్నారు. సరూర్నగర్ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి, పిసిసి ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాలుగు నెలలో కాలంలోనే పేద ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో నాలుగు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ లేదని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎన్నికల కోడ్ అయిపోగానే పేద ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రేషన్ కార్డులు వితంతు వృద్ధాప్య విడో పెన్షన్లు అందజేస్తామని ప్రజా పాలనలో పేద ప్రజలు ఇచ్చిన అన్ని దరఖాస్తులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి ని మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు అహెూరాత్రులు కష్టపడాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మతతత్వ పార్టీలను దరిచేరనీయొద్దని గతంలో మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి సరూర్నగర్ డివిజన్ రామకృష్ణాపురం డివిజన్ ప్రజలకు అభివృద్ధి చేయడంలోపూర్తిగా అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో 60 వేల మెజార్టీ రంజిత్ రెడ్డి కి ఇవ్వనున్నామని తీగల కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో డివిజన్ అధ్యక్షులు శంకర యాదవ్ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేరాబాలన్న (బాలకిషన్ )నల్లంకి ధనరాజ్ గౌడ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు మధుసూదన్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగా రెడ్డి మహ్మద్ షఫీ ఎస్కే మహమ్మద్ సుదర్శన్ ముదిరాజ్ రాఘవేంద్ర గుప్తా లోడి నరసింహ గౌడ్ నాగేష్ గౌడ్ నాగమణి గంగం కిషోర్ సునీత బోయ శివకుమార్,సత్తి యాదవ్ మీడియా ఇంచార్జి మొగిల్లా మల్లేష్, శ్రీకాంత్ , కందుల రాము, కురమితి లక్ష్మణ్ మాదాసు వెంకటేశం, గోపాల్, సునీత,తో పాటు సరూర్నగర్ డివిజన్ చెందిన అంబేద్కర్ నగర్ భగత్ సింగ్ నగర్, శంకర్ నగర్ చెరుకు తోట కాలనీ కుమ్మరి బస్తీ, శివాలయం వీధి, ఓల్డ్ సరూర్నగర్, బాపునగర్ సరూర్నగర్ గడ్డమీద బస్తి నుంచి టిఆర్ఎస్ పార్టీ నుండి వందలా ది మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## అశ్విని వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన ఎంపీటీసీ యాటకారి సంగీత సిద్దేశ్వర్ ముదిరాజ్




**శంషాబాద్, ఏప్రిల్ 24, (ప్రజా కలం)**

శంషాబాద్ మండల కేంద్రం ఖుసుల్తాన్ పల్లి గ్రామ వాస్తవ్యులు కళ్లే శమంత పకీరయ్య కుమార్తె అశ్విని వివాహానికి పుస్తె మెట్టెలు ఎంపీటీసీ యాటకారి సంగీత సిద్దేశ్వర్ ముదిరాజ్ అందజేశారు. అశ్విని వివాహానికి పుస్తె మెట్టెలు అందజేయడంతో వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ యాటకారి సంగీత సిద్దేశ్వర్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు.

## కేఎల్ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడికూడ శివ

**మహేశ్వరం, ఏప్రిల్ 24, (ప్రజా కలం)**

కేఎల్ఆర్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



నడికూడ శివ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేఎల్ఆర్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడికూడ శివ, శ్రీధర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, ఏప్రిల్ 24, (ప్రజా కలం)**

శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆనెగౌని శ్రీకాంత్ గౌడ్ సోదరుడు అరుణ్ గౌడ్ మరియు శివరంజని గార్ల వివాహ బుధవారం నాడు ఇమామ్గూడ సామ సంజీవరెడ్డి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక కు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కే. చంద్రారెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,జడ్పిటిసి నీరటి తన్వి రాజు,శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,చిన్నగోల్కొండ సొసైటీ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు,పెద్దగోల్కొండ మాజీ ఉపసర్పంచ్ ఆనేగోనీ స్వరూప నరసింహ గౌడ్ మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు సహదేవ్ శ్రీధర్ గౌడ్,యాదగిరి,శ్రీనివాస్,శామ్యూల్ రాజ్, భోజిరెడ్డి, దేవేందర్ నరేందర్ గౌడ్, సంతోష్ ఆరిఫ్ తదితరులు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



### ఏకశిలా జూనియర్ కళాశాల

## ర్యాంకుల ప్రభంజనం..




హనుమకొండ ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి : బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ బుధవారం ప్రకటించిన ఫలితాలలో ఏకశిలా జూనియర్ కళాశాలలా విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నిరంతరమైన శ్రమ, పటిష్టమైన ప్రణాళిక ,సమిష్టి కృషి , ఒత్తిడి లేని బోధన విధానం , సహజ నైపుణ్యాన్నీ వెలికితీసే ప్రేరణ తరగతులు , సమాజ హితమైన అంశాలపై ప్రముఖ వ్యక్తులతో అవగాహనా సదస్సులతో పాటు, అత్యుత్తమమైన బోధనతో, క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం, నిరంతర యాజమాన్య పర్యవేక్షనతో ఇంటర్ ఫలితాలలోని అన్ని విభాగాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాదిస్తూ, ఓరుగల్లులో తిరుగులేని విద్యాసంస్థలు ఏకశిలా విద్యాసంస్థలు అని మరోసారి నిరూపితమైంది అన్నారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు జెఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నిట్ ఫలితాలలో కూడా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యం.జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, బోధనా సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్

**మహేశ్వరం, ఏప్రిల్ 24, (ప్రజా కలం )**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ధనుంజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 70 మంది ఉత్తీర్ణత సాధించి 65.42% ఫలితాలు నమోదు చేశారు.



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 145 మంది పరీక్షలకు హాజరవుగా 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 60.70% ఫలితాలు నమోదు చేశారు.ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1000 మార్కులకు బైపీసీ గ్రూపు నుండి డి.పవిత్ర 948 మార్కులు, ఏ.మానస 927 మార్కులు మరియు ఎంపీసీ గ్రూప్ నుండి ఆర్ సంధ్య 915 మార్కులు, పి సిద్ధు 913 మార్కులు, ఎం ఇ సి గ్రూప్ నుండి 913 మార్కులు, సీఈసీ గ్రూప్ నుండి వి. మనీష్ తేజ 816 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల నుండి సీఈసీ గ్రూప్ నుండి ఎం.శ్రీశాంత్ 500 మార్కులకు గాను 478 మార్కులు, పి పావని 441 మార్కులు సాధించారు. ఎంపీసీ గ్రూపు నుండి 470 మార్కులకు కే. జ్యోత్స్న 450 మార్కులు, టీ తేజశ్రీ 445 మార్కులు మరియు కే శ్రీకాంత్ 436 మార్కులు సాధించారు. బైపీసీ గ్రూప్ నుండి 440 మార్కులకు జే.నిశాంత్ 430 మార్కులు, కే ప్రవర్ష 408 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను ప్రిన్సిపాల్ ధనుంజయ్ అభినందించారు.

### ఇంటర్మీడియట్ ఫలితాలలో షైన్ కళాశాల

## ప్రభంజనం




హన్మకొండ ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఎమ్.పి.సి, బై.పి.సి.లో మొదటి ర్యాంకు సాధించి కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు పి. రాజేంద్రకుమార్, మూగుల రమ, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జె. శ్రీనివాస్, ఐఐటి కో-ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్ లు సంయుక్తంగా తెలియజేశారు. బుధవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో షైన్ జూనియర్ కాలేజి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్ అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్, ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్రస్థాయిలో ఎమ్.పి.సి మొదటి సంవత్సరంలో ఆర్, సంజయ్ - 468, ఎమ్. సంజయ్ - 467, జి.వికాస్-467, 7గురు విద్యార్థులకు 466 మార్కులు, 8 మంది విద్యార్థులకు 465 మార్కులు, బై.పి.సి. మొదటి సంవత్సరములో కె. సహస్ర - 436 , డి. ఇందు - 436, వై.చందన - 436 , ఇ.సాహితి - 436 , బి. సాయినివేదిత - 436, ఎస్. సాయి ప్రశాంతి- 436, ముగ్గురు విద్యార్థులకు 435 మార్కులు,ముగ్గురు విద్యార్థులకు 434 మార్కులు, ఇద్దరు విద్యార్థులకు 430 మార్కులు, రెండవ సంవత్సరం ఎమ్.పి.సి.లో వి.సరయు-992, పి.వేద 987,ముగ్గురు విద్యార్థులకు 986 మార్కులు, బై.పి.సి.లో టి. హెరీమ ప్రియ -991 , బి. శ్రీపూజ - 990 సాధించిన విద్యార్థులను అభినందిచారు. వీరితోపాటుగా రెండవ సం.రం ఎమ్.పి.సి.లో 970 మార్కులకు పైగా 25 మంది విద్యార్థులు, బై.పి.సి.లో 960 కి పైగా 20 మంది విద్యార్థులు అలాగే మొదటి సంవత్సరం ఎమ్.పి.సి.లో 460 పైగా మార్కులు 45 మందికి పైగా, 15 మందికి పైగా విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారు.ఈ కార్యక్రమములో షైన్ విద్యా సంస్థల కళాశాలల ప్రిన్సిపాల్స్ శ్రీ మారబోయిన రాజు గౌడ్, కొత్తకొండ శ్రీనివాసన్ గౌడ్, ప్రవళిక, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరికలు

### కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కుంజ కుసుమంజలి సూర్య

ఏప్రిల్ 24,కొత్తగూడ మండలం ప్రజాకలం : మండలంలోని ఓటాయి గ్రామంలోబిఆర్ఎస్ పార్టీకి చెందిన మేకల ప్రభు ఎల్లమ్మ వార్డ్ మెంబర్, నీరటి నర్సయ్య పద్మ బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కుంజ కుసుమాంజలి సూర్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కొత్తగూడ బ్లాక్ మండల అద్యక్షులు సుంకరబోయిన మొగిలి, ఒటాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పెండ్యాల సారంగపాణి దాడి కోటిలింగం మాజీ అధ్యక్షుడు, కోడెం మహేందర్, గొంది రాజు



యూత్ మండల కార్యదర్శి, చంద్రు, గణేష్, భిక్షం, తగిడి వసంత రావు, తదితరులు పాల్గొన్నారు

## జన జాతర సభకి బయలుదేరిన డివిజన్ నాయకులు

### - తనదైన శైలిలో కార్యకర్తలను తరలించిన మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి



ఏప్రిల్ 24 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఏడో డివిజన్ నుండి కార్యకర్తలను భారీ ఎత్తున తరలించిన మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు నేడు మడికొండ లో నిర్వహిస్తున్న ఓరుగల్లు జన జాతర సభకి వర్ధన్నపేట మున్సిపాలిటీ 7వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బయలుదేరారు. ఈ రోజున జరగనున్న పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా కార్యకర్తలను భారీ ఎత్తున తరలించారు. జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి ఆదేశాలను తూచా పాటిస్తూ వివిధ పార్టీల నుండి కాంగ్రెస్లో చేరి వారి అధినేతవాన్ని బలపరిచారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కొరకై అహర్నిశలు కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.

### రామప్ప జూనియర్ కళాశాల

## విద్యార్థుల విజయ కేతనం




హనుమకొండ ఏప్రిల్ 24 ప్రజా కలం ప్రతినిధి : ఇంటర్మీడియట్ ఫలితాలలో బాలసముద్రం లోని రామప్ప జూనియర్ కళాశాల విద్యార్థులు విజయబింబి మోగించారు.ఇంటర్మీడియట్ తో పాటు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణనిస్తూ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం బై పీ సీ ఫలితాలలో గోసి సాత్విక 435/440, మనోజ్ఞ, 429/440, ఆకుల మిన్ను 429/440 మార్కులతో, ఎం పీ సీ లో బైరా అక్షర శ్రీ 463/470, బైరోజు వైష్ణవి 463/470, బొప్పరాతి స్నేహ 460/470, రెండవ సంవత్సరం ఫలితాలలో బొల్లం దీపిక 985/1000, తమ్మాలి శ్రీవల్లి రాష్ట్రస్థాయి మార్కులతో అద్భుతమైన ఫలితాలు సాధించారు. కళాశాల డైరెక్టర్ ఐలి కరుణాకర్ గౌడ్ విద్యార్థులను అభినందించారు. తేజస్వి,రామప్ప అకాడమీ చైర్మన్ చంద్రమోహన్ గౌడ్,కోఆర్డినేటర్ మల్యాల వినోద్ కుమార్, అధ్యాపకులు వెంకటరమణ, విజయ్ మధుబాబు, అశోక్, దలపతి రవికుమార్,చిరంజీవి రాజు, కమల్, సతీష్, రోహిత్, పూర్ణచందర్, పాల్గొని విద్యార్థులను అభినందించారు. కళాశాల సలహాదారు నాగేశ్వరరావు 2023-24 విద్యా సంవత్సరంలో 3 ఐఐటి, 4 ఎన్ఐటి మరియు ఎంబిబిఎస్ లో విజయం సాధించడానికి కారణమైన అధ్యాపక బృందానికి మరియు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో లోతుకుంట మోడల్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



వలిగొండ ఏప్రిల్ 25 ప్రజాకలం: ఇంటర్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని లోతుకుంటలోని తెలంగాణ మోడల్ కళాశాల ప్రథమ, ద్వితీయ,సంవత్సరం విద్యార్థులు రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయిల్లో ర్యాంకులు సాధించి ఉత్తమ ఫలితాల ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.రాము బుధవారం తెలిపారు.సీనియర్ ఇంటర్ బైపీసీలో గడ్డం మేఘన 971/1000,ఎంపీసీలో తోట అక్షిత 932/1000,జూనియర్ ఇంటర్ లో ఎంపీసీలో దొడ్డారపు లింగస్వామి 463/470,బైపీసీలో బండి మాధవి 424/440 ఉత్తమ మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీ ఉడిపి హెూటల్ ను దెబ్బతీయడానికి కుట్ర




- కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందిస్తున్న ఏకైక హెూటల్ ఉడిపి
- నిన్న జరిగిన ఘటనలో ఎలాంటి తప్పిదం జరగలేదు
- దోష ఉప్మా లో ఎలాంటి పురుగులు రాలేదు
- కొందరు కావాలని ఓర్వలేక చేసిన కుట్ర
- గత 40 సంవత్సరాలుగా హైదరాబాదులో 19 హెూటల్స్ నడిపిస్తున్నాం
- శ్రీ ఉడిపి హెూటల్ యజమాని వీరేష్

**మహేశ్వరం, ఏప్రిల్ 24, (ప్రజా కలం)**

తుక్కుగూడ ఇమామ్ గూడ లో ఉన్న శ్రీ ఉడిపి హెూటల్ ను దెబ్బతీయడానికి కుట్ర జరుగుతుందని శ్రీ ఉడిపి హెూటల్ యజమాని వీరేష్ అన్నారు. బుధవారం నాడు ఆయన ప్రజాకలం తో మాట్లాడుతూ నిన్న ప్రజాకలం పత్రికలో వచ్చిన వార్తకు స్పందిస్తూ శ్రీ ఉడిపి హెూటల్లో దోష ఉప్మాలో పురుగులు వచ్చాయని వచ్చిన వార్తలు వాస్తవం లేదని దానిని పూర్తిగా ఖండిస్తున్నామని హెూటల్ యజమాని వీరేష్ తెలిపారు. గత 40 సంవత్సరాలుగా అనుభవంతో హైదరాబాదులో 19 బ్రాంచ్ లతో హెూటల్ నడిపిస్తున్నామని ఎప్పుడు నాణ్యతను పాటిస్తూ క్వాలిటీ లో రాజి లేకుండా కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవడం జరిగిందని మా శ్రీ ఉడిపి హెూటల్ కు చాలా మంది వస్తూ ఉంటారని వారి నమ్మకం కోసం మేము నాణ్యత పాటిస్తూ పరిశుభ్రమైన ఆహారం అందిస్తూన్నాం అని అన్నారు. మా ఉడిపి హెూటల్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక




కావాలని కొందరు కుట్ర చేశారని దోశలో ఉప్మాలో పురుగులు వస్తే మా యజమానియాతో ఎందుకు సంప్రదించలేదని ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి పేపర్లో వేయించి హెూటల్ ను దెబ్బతియ్యడానికి కుట్ర చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కస్టమర్లు మాకు చాలా ముఖ్యమని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాణ్యమైన ఆహారం అందిం చడమే లక్ష్యంగా ఉడిపి హెూటల్ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఎవరు కూడా ఇలాంటివి నమ్మకూడదని నమ్మవద్దని ఆయన పదే పదే చెప్పారు.

# కాంగ్రెస్ వస్తే మధ్యతరగతి ప్రజల సంపదపై ‘పంజా’

**‘యువరాజు’ సలహాదారు చెబుతున్నదదే - ‘వారసత్వ పన్ను’పై మాట్లాడుతున్నారు**

**మీ పిల్లల కోసం సంపాదించుకున్న దాన్ని సంపద పంపిణీ పేరుతో దోచుకుంటారు**

**కర్ణాటకలో ముస్లింలకు.. బీసీల రిజర్వేషన్లు - పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఆగ్రహం**

రాయ్పూర్/భోపాల్, ఏప్రిల్ 24: “కాంగ్రెస్ వస్తే.. బతికున్నా పన్ను.. చచ్చినా పన్ను వసూలు చేస్తుంది. జీవితకాలమంతా కష్టపడి, చెమటోడ్చి తమ పిల్లల కోసం కూడబెట్టుకున్న మధ్యత రగతి ప్రజల ఆస్తులను దోచుకుంటుంది. వార సత్వ పన్నుపై యువరాజుకు (రాహుల్గాంధీని ఉద్దేశించి), రాచకుటుంబానికి సలహాదారు(శామ్ పిట్రోడా) మాట్లాడారు. మధ్యతరగతి ప్రజలపై మరిన్ని పన్నులు విధించాలని కొంతకాలం క్రితం ఆ సలహాదారే చెప్పారు. ఇప్పుడు వారసత్వ పన్ను గురించి మాట్లాడుతున్నారు” అని ప్రధాని నరేంద్రమోదీమండిపడ్డారు. బుధవారం ఆయన ఛత్తీసగఢ్లోని సుర్గుజా జిల్లా కేంద్రం అంబికా పూర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడారు. అమెరికాలో వారసత్వ పన్నులాంటిది ఇక్కడ లేదని ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శామ్ పిట్రోడా చేసిన



వ్యాఖ్యపై దుమారం రేగుతుం డగా.. మోదీ కూడా ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. వ్యక్తులు బతికున్నప్పుడే కాకుండా.. చనిపోయాక కూడా వారి సొమ్మును దోచుకోవడం కాంగ్రెస్ సూత్రంలా కనిపిస్తోందని ధ్వజమెత్తారు. ‘కాంగ్రెస్ పార్టీ.. తమ పూర్వీకుల ఆస్తి అని వారు(గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి) భావిస్తుంటారు. దాన్ని వారి పిల్లలకు అందించారు. కానీ సగటు భారతీయులు మాత్రం తమ ఆస్తులను పిల్లలకు ఇవ్వడానికి మాత్రం వారు ఇష్టపడడం లేదు. పంజా(కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తును ఉద్దేశించి) మీ ఆస్తుల్ని దోచుకుని, ప్రత్యేక కేటగిరీ (ముస్లింలను ఉద్దేశించి)కి సమానంగా పంచుతుందట” అని దుయ్యబట్టారు. మన పూర్వీకులు వారసుల పెళ్లిళ్ల కోసం బంగారు ఆభరణాలను కూడబెట్టారని, కాంగ్రెస్ దాన్ని కూడా దోచుకుంటుందని, దీనికి మీరు అంగీకరిస్తారా? అని రోడ్షోలో మోదీ ప్రశ్నించారు. “కాంగ్రెస్ కళ్లు మీ రిజర్వేషన్లపైనే కాదు..! మీ ఇళ్లపైన.. మీ సంపద పైన.. మీ ఇంట్లోని ప్రతి కప్బోర్డ్పైనా ఉన్నాయి. కానీ, నేను వారి చర్యలను అడ్డుకుంటాను” అని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు ఓబీసీలకు అన్యాయం చేస్తోందని మోదీ ఆరోపించారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com